www.aksharamtelugudaily.com

సుప్రభ

అక్షరం

సామాన్యుడి అస్త్రం తెలుగు దినపత్రిక

సోమవారం 17 ఫిబ్రవరి 2025 ఎడిటర్ : షేక్ యాకూబ్ పాషా

పేజీలు : 12 సంపుటి : 07 సంచిక : 314 వెల : రూ.3/- కొత్తగూడెం తెలంగాణ

CIRCULATED BY : ADILABAB,, ASIFABAD, BHADRADRI KOTHAGUDEM, HYDERABAD, JAGITYAL, JAYASHANKER, JOGULABMA, KAMAREDDY, KHAMMAM, MAHABUBABAD, MAHABOODNAGAR, MANCHIRYAL, MEDCHAL, MALKAJGIRI, NAGARKARNOOL, NALGONDA, NIRMAL, NIJAMABAD, RAJANNA SIRICILLA, RANGAREDDY, SANGA REDDY, SIDDIPET, SURYAPET, VIKARABAD, WANAPARTHY, WARANGAL (RURAL), WARANGAL (URBAN), YADADRI

పెద్ద గట్టు జాతర

హైదరాబాద్: (అక్షరంన్యూస్)
హైదరాబాద్–విజయవాడ మధ్య రాకపోకలు చేసే వాహనదారులు సూర్యాపేట మీదుగా కాకుండా నల్లగొండ మీదుగా రాకపోకలు చేయాల్సి ఉంటుంది. సూర్యాపేట జిల్లా కేంద్రానికి 2లో

సీఎం రేవంత్‌కి బీజేపీ ఎంపీ సవాల్

నిజామాబాద్ –(అక్షరంన్యూస్)
హైదరాబాద్ మహానగరంలోని అక్రమ నిర్మాణాలంటూ కూల్చివేస్తోన్న హైడ్రాను.. ఓల్డ్ సిటీలో అమలు చేయగలరా ? అంటూ రేవంత్ రెడ్డి సర్కార్‌ను నిజామాబాద్ ఎంపీ డి. అర్వింద్ కుమార్ సవాల్ చేశారు. సీఎం రేవంత్ రెడ్డికి దమ్ముంటే ఓల్డ్ సిటీలో అడుగుపెట్టగలరా? అని సూటిగా ఆయన్ని సూటిగా ప్రశ్నించారు. ఆదివారం నిజామాబాద్‌లో ఎంపీ అర్వింద్ కుమార్ మాట్లాడుతూ.. హిందూ, ముస్లింలలో ఎవరి వల్ల అధికంగా ఆదాయం వస్తుందో చెప్పాలంటూ రాష్ట్ర ప్రభుత్వాన్ని ఈ సందర్భంగా డిమాండ్ చేశారు. బిఆర్ఎస్ పార్టీ భూ స్థాపితమైందని చెప్పారు. ఆ పార్టీ అధినేత కేసీఆర్ శకం.. సైతం 2లో

భారీ స్కామ్.. కోట్లు కొట్టేసిన కేటుగాళ్లు..

హైదరాబాద్: (అక్షరంన్యూస్)
నగరంలో మరో భారీ స్కామ్ వెలుగు చూసింది. ఫాల్కన్ ఇన్వాయిస్ డిస్కౌంటింగ్ పేరుతో కేటుగాళ్లు భారీ మోసానికి తెరతీశారు. అమాయకులకు అధిక లాభాలు ఆశ చూపి ఏకంగా రూ.850 కోట్లు కొట్టేశారు. హైదరాబా ద్‌లో క్యాపిటల్ ప్రొటెక్షన్ ఫోర్స్ ప్రైవేట్ లిమిటెడ్ పేరుతో 2021లో కొంతమంది కంపెనీ పెట్టారు. చిన్న తరహా పెట్టు బడుల పేరుతో ఫోంజి స్కీమ్ ను తీసుకు వచ్చారు. ఏజెంట్లను నియమించుకుని అమాయకులకు వల పన్నారు.తక్కువ మ్నెత్తంలో పెట్టుబడి పెడితే ఎక్కువ లాభాలు వస్తాయంటూ నమ్మించారు. ప్రముఖ కంపెనీలతో సంబంధాలు ఉన్నాయంటూ ప్రజలను 2లో

కృష్ణా నదీ జలాలను ఆంధ్రప్రదేశ్ తన్నుకుపోతున్నారు

హైదరాబాద్: (అక్షరంన్యూస్)
కృష్ణా నదీ జలాలను ఆంధ్రప్ర దేశ్ తన్నుకుపోతున్నా తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వం, కృష్ణా బోర్డు నోరు మెదపడం లేదని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఆగ్రహిం చారు. ఏపీ ఇష్టారాజ్యంగా, యథేచ్ఛగా కృష్ణా జలాలను తరలిస్తున్నా రేవంత్ రెడ్డి సర్కార్‌లో చలనం లేదని మండిపడ్డారు. నాగార్జున సాగర్ కుడి కాలువ ద్వారా గత మూడు నెలలుగా రోజుకు 10 వేల క్యూసెక్కుల సామర్థ్యంతో కృష్ణా జలాలను ఏపీ తరలిస్తోందని కేటీఆర్ ఆరోపించారు. ఇప్పటికే 646 టీఎంసీలను ఏపీ 2లో

వస్త్ర ఎగుమతులను 9 లక్షల కోట్లకు పెంచడమే మా లక్ష్యం

న్యూ ఢిల్లీ (అక్షరంన్యూస్)
ప్రపంచంలో టెక్స్‌టైల్ ఎగుమతిదారుల్లో భారత్ ఆరో స్థానానికి చేరడం ఎంతో గొప్ప విషయం అని ప్రధాని నరేంద్ర మోదీ వ్యాఖ్యానించారు. ఆదివారం న్యూ ఢిల్లీలోని భారత్ మండపంలో నిర్వహిం చిన భారత్ టెక్స్– 2025 కు మోదీ హాజరయ్యారు. భారత్ టెక్స్ ఇప్పుడు ఒక మెగా గ్లోబల్ టెక్స్‌టైల్ ఈవెంట్‌గా మారిందన్నారు.ప్రపంచంలో 2లో

రాజీవ్ గాంధీ హిందువే కాదు

ఆయన తండ్రి ఫిరోజ్ జహంగీర్ ఖాన్ పార్శీ
ఫిరోజ్ పూర్వీకులు ముస్లిం సంతతికి చెందిన వారు
రాజీవ్ గాంధీ భార్య సోనియా ఇటలీ దేశ క్రైస్తవురాలు
మరి రాహుల్ గాంధీ హిందువు ఎట్లా అవుతారు
కాంగ్రెస్ నేతలు సమాధానం చెప్పాలి
బీసీలకు అన్యాయం చేసేందుకే కులగణన

కరీంనగర్ (అక్షరంన్యూస్)
రాజీవ్ గాంధీ అసలు హిందువే కాదని కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ మరోసారి సంచలన వ్యాఖ్యలు చేశారు. ఆదివారం కరీంనగర్ జిల్లా కేంద్రంలోని అంబేద్కర్ స్టేడియంలో స్వదేశీ జాగరణ మంచ్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న 'స్వదేశీ మేళా" ముగింపు కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరయ్యారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ.. కాంగ్రెస్ నేతలు మాట్లాడిన మాటలు టీవీల్లో చూసిన తండ్రి కులమే కొడుకుకు వర్తిస్తుందని రాజీవ్ గాంధీ హిందువు అయినందున ఆయన కుమారుడు రాహుల్ గాంధీ కూడా హిందువేనని ఇయాళ కాంగ్రెస్ నేతలు చెప్పడం విడ్డూరంగా ఉందన్నారు.అసలు రాజీవ్ గాంధీ హిందువు ఎట్లా 2లో

శరవేగంగా మెట్రో పనులు

మార్చి నెలాఖరులోగా ప్రభుత్వానికి మూడు మెట్రో లైన్ల డీపీఆర్‌లు

2

కేసీఆర్ పాలనలోనే ఆర్థిక వ్యవస్థ కొల్లగొట్టారు

సిద్దిపేట జిల్లా: (అక్షరంన్యూస్)
ఇప్పుడు తెలంగాణలో జరిగే ఎమ్మెల్సీ ఎన్నికల్లో ప్రజలు మోదీని ఆశీర్వదించే విధంగా కనిపిస్తోందని మల్కాజ్ గిరి బీజేపీ ఎంపీ ఈటెల రాజేందర్ అన్నారు. ఉపాధ్యాయులకు అండగా కొట్లాడిన పార్టీ బీజేపీ అని, టీచర్ల విషయంలో, మధ్యతరగతి వారి విషయంలో బీజేపీ కృషిచేసిందని ఆయన పేర్కొన్నారు.పార్లమెంటు ఎన్నికల్లో మూడో సారి నరేంద్ర మోదీకి ప్రజలు అధికారం కట్టబెట్టారని, ప్రతిపక్షాల తీరు పార్లమెంటు లో విచిత్రంగా ఉందని ప్రజానీకం అంతా ఒకటే భావనతో అన్నారని మల్కాజ్ గిరి బీజేపీ ఎంపీ ఈటెల రాజేందర్ అన్నారు. ఆదివారం సిద్దిపేట జిల్లా, గజ్వేల్ పట్టణంలో 2లో

పెద్ద గట్టు జాతం- హైదరాబాద్ - విజయవాడ రూట్లో ట్రాఫిక్ ఆంక్షలు

మొదటిపేజీ తరువాయి

ఆరు కిలోమీటర్ల దూరంలో దురాజ్‌పల్లిలో జాతర జరుగుతుంది. ఐదు రోజులపాటు జరిగే ఉత్సవాలకు సుమారు 20 నుంచి 25 లక్షల మంది భక్తులు హాజరయ్యే అవకాశం ఉందని అధికారులు అంచనా వేస్తున్నారు.ఈ క్రమంలో ట్రాఫిక్ ఆంక్షలు విధించారు. ట్రాఫిక్ ఆంక్షలుజాతీయ రహదారి-65పై ట్రాఫిక్ ఆంక్షలు విధిస్తున్నట్లు సూర్యాపేట ఎస్‌పీ సన్‌ప్రీత్ సింగ్ తెలిపారు. ట్రాఫిక్ ఆంక్షలు నేటి నుంచే అమల్లోకి వస్తాయన్నారు. హైదరాబాద్ నుండి విజయవాడ వైపు వెళ్లు వాహనాలను నార్కట్ పల్లి వద్ద మళ్లించి నల్గొండ, మిర్యాలగూడ, హుజూర్ నగర్, కోదాడ మీదుగా విజయవాడకు మళ్లించనున్నారు. అలాగే విజయవాడ నుండి హైదరాబాద్ వెళ్లే వాహనాలను కోదాడ వద్ద మళ్లించి హుజూర్ నగర్, నేరేడుచర్ల, మిర్యాలగూడ, నల్గొండ, నార్కట్‌పల్లి మీదుగా హైదరాబాద్ కు మళ్లించనున్నారు.

రాజీవ్ గాంధీ హిందువే కాదు

మొదటిపేజీ తరువాయి

అవుతాడని, రాజీవ్ గాంధీ తండ్రి ఫిరోజ్ జహంగీర్ ఖాన్ పార్శీ మతస్థుడన్నారు. పర్సియాలోని ముస్లిం సంతతికి చెందిన వాళ్ల పూర్వీకులు ఇండియాకు వచ్చి పార్శీలుగా మారారన్నారు. ఫిరోజ్ జహంగీర్ ఖాన్ మతమే రాజీవ్ గాంధీకి వర్తిస్తుందని కాబట్టి రాజీవ్ గాంధీ అసలు హిందూ కానేకాదన్నారు.సోనియా గాంధీ ఇటలీ దేశానికి చెందిన క్రైస్తవురాలు అన్నారు. రాజీవ్ గాంధీ ముస్లిం మూలాలున్న పార్శీ మతస్తుడని, సోనియాగాంధీ క్రైస్తవురాలనారు. టెన్ జన్ పథ్ లోని రాహుల్ గాంధీ కుటుంబానికి కులం, మతం, జాతి, దేశం లేదన్నారు.కానీ మోదీ పక్కా ఇండియన్ అని, మోదీకి విదేశీయులే సాష్టాంగ నమస్కారం చేస్తున్నారన్నారు. విదేశాల్లో ప్రతి భారతీయుడు గర్వంగా ఇండియన్ ఆని కాలర్ ఎగరేసి తలెత్తుకుని తిరిగేలా చేస్తున్నారన్నారు.బీసీ కుల గణన పేరుతో హిందువులకు తీవ్రమైన అన్యాయం జరుగుతోందన్నారు. ఒక వర్గానికి, మతానికి కొమ్ము కాసేందుకు కాంగ్రెస్ నేతలు బీసీల జనాభా తగ్గించే కుట్ర చేస్తున్నారు. 10 శాతమున్న ముస్లింలను బీసీల్లో కలిపారని,42 శాతం బీసీ రిజర్వేషన్లు ఇస్తామని చెప్పి అందులో 10 శాతం ముస్లింలకే చెందుతాయన్నారు. ఈ లెక్కన బీసీలకు 32 శాతం రిజర్వేషన్లు మాత్రమే వర్తిస్తాయని, మరి 42 శాతం బీసీలకు రిజర్వేషన్లు ఎట్లా ఇస్తారో సమాధానం చెప్పాలన్నారు.కాంగ్రెస్ ప్రభుత్వం తీరువల్ల బీసీ న్యాయం కంటే అన్యాయం ఎక్కువ జరుగుతోందని, మహారాష్ట్రలో మాదిరిగా మత మార్పిడులు, లవ్ జిహాదీలపై చట్టం తీసుకురావాలని అక్కడి ప్రభుత్వం నిర్ణయించిందని, అట్లాంటి చట్టమే తెలంగాణలోనూ తీసుకురావాలన్నారు.అంతే తప్ప ముస్లింలను బీసీ జాబితాలో కలిపి కేంద్రానికి పంపితే ఆ జాబితాను కేంద్రం ఆమోదించే ప్రసక్తే లేదన్నారు. ఇందులో ఎలాంటి మొహమాటం లేనేలేదని, హిందూ ధర్మ సమాజం కోసం నిరంతరం పనిచేస్తామన్నారు.మమ్ముల్ని మతతత్వ వాదులుగా ముద్రవేసే భయపడే ప్రసక్తే లేదని, ఇకనైనా బీసీ జాబితాలో నుండి ముస్లింల జనాభాను తీసేసి కేంద్రానికి పంపిస్తే తప్పనిసరిగా ఆ జాబితా ఆమోదం పొందేలా చేస్తామన్నారు.

శరవేగంగా మేడ్చల్, శామీర్ పేట్ మెట్రో కారిడార్ల సర్వే పనులు

హైదరాబాద్: (అక్షరంన్యూస్)

మేడ్చల్, శామీర్ పేట్ మెట్రో కారిడార్లలో సర్వే పనులు శరవేగంగా కొనసాగుతున్నాయి. ఈ నెలాఖరులోగా ఈ మార్గంలో ట్రాఫిక్ సర్వే, గ్రౌండ్ కెపాసిటీ పరీక్షలు పూర్తవుతాయని మెట్రో ఎండీ ఎన్వీఎస్ రెడ్డి తెలిపారు. జేబీఎస్ - మేడ్చల్ (24 కి.మీ), జేబీఎస్ - శామీర్ పేట్ (21 కి.మీ) మెట్రో కారిడార్‌ల డీపీఆర్‌ల తయారీకి అవసరమైన వివిధ రకాల సర్వే పనులు శరవేగంగా కొనసాగుతున్నాయని ఎన్వీఎస్ రెడ్డి తెలిపారు.ప్రజలకు ఎటువంటి అసౌకర్యం లేకుండా సాఫీగా ప్రయాణించే విధంగా ఈ మెట్రో కారిడార్లను నిర్మించడానికి అన్ని జాగ్రత్తలు తీసుకుంటున్నామని ఎన్వీఎస్ రెడ్డి తెలిపారు. ఇదిలా ఉండగా, డిపిఆర్‌ల తయారీకి ప్రత్యేకంగా మూడు రకాల అధ్యయనాలు (ట్రాఫిక్ సర్వే, భూసామర్థ్య పరీక్షలు, ఎన్విరాన్‌మెంటల్ ఇంపాక్ట్ స్టడీ) అవసరమవుతాయన్నారు. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఆదేశాల మేరకు మేడ్చల్, సమీర్‌పేట్ మెట్రో కారిడార్లు, శంషాబాద్ ఎయిర్‌పోర్ట్ - ఫ్యూచర్ సిటీ రూట్‌తో సహా మూడు మెట్రో లైన్ల డీపీఆర్‌లను మార్చి నెలాఖరులోగా రాష్ట్ర ప్రభుత్వ ఆమోదానికి సమర్పించనున్నారు. రాష్ట్ర ప్రభుత్వ అనుమతి రాగానే డీపీఆర్‌లను కేంద్ర ప్రభుత్వానికి అందజేస్తామని వెల్లడించారు.

కేసీఆర్ పాలనలోనే ఆర్థిక వ్యవస్థ కొల్లగొట్టారు

మొదటిపేజీ తరువాయి

ఆయన మీడియా సమావేశంలో మాట్లాడుతూ.. దేశం సుభిక్షంగా ఉండాలన్నా, ఆర్థికంగా, బలంగా ఉండాలన్నా, ప్రపంచంలో దేశం సగౌరవంగా ఉండాలంటే మోదీ ప్రధానిగా ఉండాలనేది ప్రజలకు తెలుసునని అన్నారు. ఇటీవల జరిగిన తెలంగాణ ఎన్నికల్లో కాంగ్రెస్ కు 44 శాతం వస్తే.. బీజేపీకి 30 శాతం ఓట్లు వచ్చాయన్నారు.ఇప్పుడు తెలంగాణలో జరిగే ఎమ్మెల్సీ ఎన్నికల్లో ప్రజలు మోదీని ఆశీర్వదించే విధంగా కనిపిస్తోందని ఈటల రాజేందర్ అన్నారు. ఉపాధ్యాయులకు అండగా కొట్లాడిన పార్టీ బీజేపీ అని, టీచర్ల విషయంలో, మధ్యతరగతి వారి విషయంలో బీజేపీ కృషిచేసిందని పేర్కొన్నారు. నిరుద్యోగ సమస్య దేశంలో నే కాకుండా ప్రపంచ వ్యాప్తంగా తాండవిస్తోందని, ప్రపంచం లో 11 వ ఆర్థిక వ్యవస్థలో ఉన్న భారత్ మోదీ కృషితో 5 వ స్థానానికి వచ్చిందన్నారు. నిరుద్యోగ సమస్యను సంపూర్ణంగా నిర్మూలించే విధంగా బీజేపీ ప్రభుత్వం బడ్జెట్‌లో రూ. 4 లక్షల కోట్లు పెట్టిందన్నారు. కేంద్ర ప్రభుత్వ పరంగా నిరుద్యోగ యువతకు మేలు జరుగుతుందని అభిప్రాయం వ్యక్తం చేశారు. ప్రపం చాన్నే శాసించే అమెరికా అధ్యక్షుడు, అమెరికాలో మోదీని సన్మానించిన విషయం చూసా మన్నారు. కేసీఆర్ పాలనను ప్రజలు అసాహ్యించుకోడానికి 9 సంవత్సరాలు పడితే.. రేవంత్ రెడ్డి ప్రభుత్వాన్ని ప్రజలు అసాహ్యించుకోడానికి 9 నెలలు పట్టిందన్నారు.కేసీఆర్ పాలనలోనే ఆర్థిక వ్యవస్థ కొల్లగొట్టారు.కేసీఆర్ పాలనలోనే ఆర్థిక వ్యవస్థ కొల్లగొట్టారని, కాంగ్రెస్ పార్టీని కానీ కేసీఆర్‌ను కానీ ప్రజలు నమ్మే విధంగా లేరని ఈటల రాజేందర్ అన్నారు. కేంద్ర ప్రభుత్వ నిధులతోనే బీఆర్ఎస్ అభివృద్ధి చేసిందని, రాష్ట్రాన్ని అప్పుల పాలు చేసిందే కేసీఆర్ అని ఆయన తీవ్రస్థాయిలో విమర్శించారు. కాంగ్రెస్ పాలనపై కేసీఆర్ నిలదీయడం ఎంటన్నారు. కాళేశ్వరంపై అధికారులను ప్రశ్నిస్తే కేసీఆర్ చెప్పినట్లే చేసామని చెబుతున్నారు. కేంద్రంలో 70 మందికి పైగా మంత్రులు ఉంటే.. అందులో 30 మందికి పైగా బీసీలే ఉన్నారని ఈటల రాజేందర్ వ్యాఖ్యానించారు.

వస్త్ర ఎగుమతులను రూ.9 లక్షల కోట్లకు పెంచడమే మా లక్ష్యం

మొదటిపేజీ తరువాయి

టెక్స్‌టైల్ ఎగుమతిదారుల్లో భారత్ ఆరో స్థానానికి చేరడం ఎంతో గొప్ప విషయం అని ప్రధాని నరేంద్ర మోదీ వ్యాఖ్యానించారు. ఆదివారం న్యూఢిల్లీలోని భారత్ మండపంలో నిర్వహించిన భారత్ టెక్స్- 2025 కు మోదీ హాజరయ్యారు. భారత్ టెక్స్ ఇప్పుడు ఒక మెగా గ్లోబల్ టెక్స్‌టైల్ ఈవెంట్‌గా మారిందన్నారు. 2030 నాటికి వస్త్ర ఎగుమతలను రూ.9 లక్షల కోట్లకు పెంచడమే తమ ప్రభుత్వ లక్ష్యం అని మోదీ స్పష్టం చేశారు. అన్నీ అనుకున్నట్టు జరిగితే 2030 కంటే ముందు ఆ లక్ష్యాన్ని చేరుకుంటామని ఆశాభావం వ్యక్తం చేశారు భారతదేశం ప్రస్తుతం ప్రపంచంలో ఆరవ అతిపెద్ద వస్త్ర ఎగుమతిదారుగా ఉంది. 2030 నాటికి వస్త్ర ఎగుమతులను ప్రస్తుత రూ.3 లక్షల కోట్ల నుంచి రూ.9 లక్షల కోట్లకు పెంచడమే మా లక్ష్యం. వస్త్ర రంగంలో భారతదేశం తన ఉనికిని చాటుకుంటోంది. భారతదేశం అధిక-గ్రేడ్ కార్బన్ ఫైబర్ తయారీ వైపు పయనిస్తోంది. వస్త్ర రంగానికి అవసరమైన నైపుణ్యం కలిగిన ప్రతిభావంతులను తయారు చేవడానికి ప్రభుత్వం కృషి చేస్తోంది. వస్త్ర రంగం గతేడాది 7 శాతం వృద్ధిని నమోదు చేసిందని మోదీ కొనియాడారు. మా ప్రభుత్వం సాంకేతిక వస్త్ర రంగంపై దృష్టి సారించింది. టెక్స్‌టైల్ రంగానికి బ్యాంకులు సహాయ సహకారాలు అందించాలి. టెక్స్‌టైల్ రంగం మరింత అభివృద్ధి చెంది ఎక్కువ మందికి ఉపాధి కల్పించాలని ప్రధాని మోదీ సూచించారు. ఢిల్లీలో జరుగుతున్న ఈ భారత్ టెక్స్-2025 కార్యక్రమం ఫిబ్రవరి 14 నుంచి 17వ తేదీ వరకు కొనసాగుతుంది.

పరీక్షల సీజన్ వచ్చేసింది.

- మార్చి, ఏప్రిల్ నెలల్లో వివిధ తరగతుల పబ్లిక్ పరీక్షలు
- పదోతరగతి నుంచి డిగ్రీ, పీజీ ప్రవేశ పరీక్షలకు సిద్ధమవుతున్న విద్యార్థులు
- ప్రైవేటు యాజమాన్యాల

జగిత్యాల - (అక్షరంన్యూస్)

విద్యార్థులతో పాటు వారి తల్లిదండ్రులను పరీక్షల ఫీవర్ వెంటాడుతోంది. మంచి మార్కుల సాధనకు విద్యార్థులు.. వారికి కావాల్సిన వసతుల కల్పనలో తల్లిదండ్రులు నిమగ్నమయ్యారు. పదో తరగతి ఇంటర్‌మీడియట్, ఓపెన్‌స్కూల్, డిగ్రీ, వివిధ పీజీ ప్రవేశపరీక్షలు మార్చి నెలలో ప్రారంభం కానున్నాయి. ఈ పరీక్షల కోసం జిల్లాలో దాదాపు 70 వేల మంది పైబడి విద్యార్థులు సన్నద్ధమవుతున్నారు. పరీక్షల్లో అధిక మార్కులు సాధించాలన్న ఒత్తిడిలో విద్యార్థులు ఉండగా... ఇన్నాళ్లు చదివింది ఒకెత్తు ...ఈ పరీక్షలు ఒకెత్తూ...తమ పిల్లలు మంచి మార్కులు సాధించి పోటీ పరీక్షల్లో విజయం సాధించాలన్న ఆకాంక్ష తల్లిదండ్రుల్లో ఉంది. మరోవైపు విద్యార్థుల్లో అధిక మందికి మొబైల్ ఫోన్ వ్యసనంగా మారింది. పరీక్షల సమయంలో సోషల్ మీడియా కబుర్లతో కాలక్షేపం చేస్తే ఆ ప్రభావం పరీక్షలపై పడుతుందన్న సైకాలజిస్టుల హెచ్చరికలు తల్లిదండ్రులను ఆందోళనకు గురి చేస్తున్నాయి. ఇంటికి దూరం ఉంటూ పరీక్షల కోసం సన్నద్ధమవుతున్న విద్యార్థుల విషయంలో మరింత ఎక్కువగా ఆలోచిస్తున్నారు. మరోవైపు పలువురు ప్రైవేటు యాజయాన్యాలు విద్యార్థులపై చదువు ఒత్తిడి పెంచుతున్నాయి. చదువులో ప్రతిభ చూపేవారిని మరింత రుద్దుతున్నారు. తమ కళాశాలకు పేరు రావాలన్న లక్ష్యంతో సామార్థ్యాలకు మించి ఒత్తిడి పెంచుతున్నారు. చదువులో ప్రతిభ చూపేవారిపై మరింత ఒత్తిడి తెస్తున్నారు. ఇది విద్యార్థుల మానసిక ఆరోగ్యాన్ని దెబ్బతీస్తుందన్న వైద్యుల హెచ్చరికలు అటు విద్యార్థులు, ఇటు తల్లిదండ్రులను కలవర పెడుతున్నాయి.

- పరీక్షల సీజన్...మార్చి 5వ తేదీ నుంచి ఇంటర్ పరీక్షలు ప్రారంభం కానున్నాయి. ఉదయం 10 గంటల నుంచి మధ్యాహ్నం 1 గంట వరకు ఇంటర్ పరీక్షలు నిర్వహించనున్నారు. మార్చి 25వ తేదీ వరకు ఇంటర్ పరీక్షలు పూర్తి చేయడానికి అనుగుణంగా ఇంటర్ బోర్డు షెడ్యూల్ విడుదల చేసింది. మార్చి 21వ తేదీ నుంచి పదో తరగతి పరీక్షలు ప్రారంభం కానున్నాయి. ఉదయం 9.30 గంటల నుంచి 12.30 గంటల వరకు పరీక్షలు జరపడానికి అనుగుణంగా ఎస్సెస్సీ బోర్డు షెడ్యూల్ విడుదల చేసింది. పదో తరగతి పరీక్షలు ఏప్రిల్ 4వ తేదీ వరకు జరగనున్నాయి. జిల్లా వ్యాప్తంగా ఇంటర్ పరీక్షలకు సుమారు 40 వేల మంది విద్యార్థులు, పదో తరగతి పరీక్షలకు సుమారు 30 వేల మంది విద్యార్థులు హాజరుకానున్నారు. ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలల్లో చదువుతున్న ఇంటర్, పదోతరగతి విద్యార్థులు పరీక్షలకు సన్నద్ధమవుతున్నారు. వీరితో పాటు డిగ్రీ, పీజీ, ఓపెన్ స్కూల్, పీజీ ప్రవేశ పరీక్షకు హాజరయ్యే విద్యార్థులు సైతం ప్రిపరేషన్‌పై దృష్టి సారించారు.

ఆరోగ్యంపై శ్రద్ధ చూపితే మేలు..- డాక్టర్ సాకేత్‌రెడ్డి, మానసిక వైద్యనిపుణుడు, జగిత్యాల

చదివిన సిలబస్ పరీక్షల్లో రాయగల సామర్థ్యం రావాలంటే మానసిక ప్రశాంతత, ఆరోగ్యంపై శ్రద్ధవహిస్తూ సులభంగా జీర్ణమయ్యే ఆహారం, తగినంత నిద్ర, నీరు తాగడం వల్ల మంచి ఫలితాలు ఉంటాయి. పరీక్షలపై ఉన్న భయాన్ని, మానసిక ఒత్తిడిని తగ్గించడానికి ప్రాణాయామం, మెడిటేషన్ చేయాలి. చదువు మధ్యలో స్వల్ప విరామం తీసుకోవాలి. నీరు, కొబ్బరినీరు, మజ్జిగ తాగడం మంచింది. పరీక్షకు వెళ్లే ముందు, పరీక్ష హాలులో మౌనంగా ఉండాలి. అవసరమైన పౌష్టికాహారం అందించి ఆరోగ్యంగా ఉండేలా చూస్తూ వారితో స్నేహపూర్వకంగా తల్లిదండ్రులు, కుటుంబసభ్యులు మెలగాలి.

చదువుతో పాటు రాయడం ప్రాక్టీస్ చేయాలి- తులసి ఆగమయ్య, ప్రభుత్వ ఉపాధ్యాయుడు, జగిత్యాల జిల్లా

పరీక్షల ప్రాక్టీస్‌లో భాగంగా చదవడంతో పాటు విద్యార్థి రాయడం చేయాలి. పబ్లిక్ పరీక్ష ముందు రోజు వరకు రాస్తున్న సాధారణ పరీక్షలను పబ్లిక్ పరీక్షగా భావిస్తూ ప్రాక్టిస్ చేయాలి. పరీక్షలో జవాబు పత్రాన్ని రాస్తున్నప్పుడు ఎటువంటి గాబరా పడకుండా ప్రశ్నాపత్రాన్ని నిశితంగా చదవాలి. ఆపై బాగా వచ్చే ప్రశ్నలను ముందుగా రాయాలి. మర్చిపోకూడదు. సమయం మిగిలితే ఛాయిస్‌తో కలిపి సమాధానాలను రాయాలి.

కృష్ణా నదీ జలాలను ఆంధ్రప్రదేశ్ తన్నుకుపోతున్నారు

మొదటిపేజీ తరువాయి

వినియోగించిందని మండిపడ్డారు. ఇంత జరుగుతున్నా కాంగ్రెస్ సర్కార్ నిలువరించడం లేదని మాజీ మంత్రి ధ్వజమెత్తారు. కృష్ణా, గోదావరి నదుల్లోని బొట్టుబొట్టునూ కాపాడి బీడు భూములను సైతం మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ సస్యశ్యామలం చేశారని కేటీఆర్ కొనియాడారు. కానీ ఇప్పుడు ఏడాది కాలంలోనే పంటపొలాలను కాంగ్రెస్ ఎండబెట్టిందని మండిపడ్డారు. నీళ్లు, నిధులు, నియామకాల్లో న్యాయం కోసం తెలంగాణ రాష్ట్రం ఏర్పడిందని, అలాంటిది వాటిని ఒక్కొక్కటిగా రేవంత్ రెడ్డి సర్కార్ గంగలో కలుపుతోందని కేటీఆర్ విమర్శల వర్షం కురిపించారు.

రాబోయేది వేసవి కాలమని.. తాగు, సాగునీళ్లకు కష్టకాలమని మాజీ మంత్రి కేటీఆర్ చెప్పుకొచ్చారు. అన్నీ తెలిసినా రేవంత్ రెడ్డి మాత్రం గాలిమోటర్‌లో ఢిల్లీ ట్రిప్పులు కొడుతున్నారని మండిపడ్డారు. అలాంటి వ్యక్తులకు అన్నదాతల గోస ఏం తెలుస్తుందని ధ్వజమెత్తారు. కేఆర్ఎంబీ పరిధిలోని త్రీమెన్ కమిటీ దిక్కులేదని.. సాగర్, శ్రీశైలం ప్రాజెక్టుల్లో నీళ్లు అడుగంటి పొలాలు ఎండుతున్నా నిమ్మకు నీరెత్తినట్లుగా రేవంత్ రెడ్డి వ్యవహరిస్తున్నారని మండిపడ్డారు. జాగో రైతున్న జాగో.. జాగో తెలంగాణ జాగో.. అంటూ కేటీఆర్ ట్వీట్ చేశారు.

భారీ స్కామ్.. కోట్లు కొట్టేసిన కేటుగాళ్లు..

వీళ్ల ప్లాన్ తెలిస్తే షాక్ అవుతారు..

మొదటిపేజీ తరువాయి

బురిడీ కొట్టించారు. మ్నెబైల్ అప్లికేషన్ ప్రారంభించి వసూళ్లకు పాల్పడ్డారు. కేవలం 45 నుంచి 180 రోజుల్లోనే 11 నుంచి 22 శాతం రిటర్న్స్ వస్తాయని చెప్పడంతో పెద్దఎత్తున పెట్టుబడులు పెట్టారు. వారి మాటలు నమ్మిన 6,979 మంది ఏకంగా రూ.1,700 కోట్ల డిపాజిట్లు చేశారు. ఒక్కొక్కరి వద్ద రూ.25 వేల నుంచి రూ.9 లక్షల వరకూ పెట్టుబడుల పేరుతో వసూలు చేశారు కేటుగాళ్లు. అందినకాడికి దోచుకున్న తర్వాత ఈ ఏడాది జనవరి 15 క్యాపిటల్ ప్రొటెక్షన్ ఫోర్స్ ప్రైవేట్ లిమిటెడ్ కంపెనీ బోర్డు తిప్పేసింది. దీంతో బాధితులంతా సైబరాబాద్ పోలీసులను ఆశ్రయించారు. తమ నగదును ఎలాగైనా తిరిగి ఇప్పించాలని వేడుకున్నారు.ఘటనపై కేసు నమోదు చేసిన పోలీసులు దర్యాప్తు చేపట్టారు. సంస్థ వైస్ ప్రెసిడెంట్ పవన్ కుమార్ ఓదెల, డైరెక్టర్ కావ్య నల్లూరిని అరెస్ట్ చేశారు. పట్టుపడిన ఇద్దరూ అమర్ దీప్ కుమార్, అర్యాన్ సింగ్, యుగంధర్ సింగ్ అనే ప్రధాన నిందితులతో కలిసి వసూళ్లకు పాల్పడినట్లు విచారణలో గుర్తించారు. వీరంతా సేకరించిన రూ.1,700 కోట్లలో రూ.850 కోట్లు తిరిగి చెల్లించారని, మిగతా రూ.850 కోట్లకు కుచ్చుటోపీ పెట్టారని వెల్లడించారు. ఆ నగదును 14 షెల్ కంపెనీలకు దారి మళ్లించారని తెలిపారు.

సీఎం రేవంత్‌కి బీజేపీ ఎంపీ సవాల్

మొదటిపేజీ తరువాయి

ముగిసిందన్నారు. భారతదేశాన్ని కాషాయమయం చేయటమే తన లక్ష్యమని ఆయన స్పష్టం చేశారు. మరికొద్ది రోజుల్లో జరగనున్న ఎమ్మెల్సీ ఎన్నికల్లో బీజేపీ అభ్యర్థులకు ఓటేయటం బాధ్యతగా భావించాలని ఈ సందర్భంగా ఓటర్లకు ఆయన విజ్ఞప్తి చేశారు. ఎన్నికల్లో ప్రచారంలో భాగంగా ఇచ్చిన హామీలను నెరవేర్చడంలో ఈ కాంగ్రెస్ ప్రభుత్వం ఘోరంగా విఫలమైందన్నారు.సీఎం హోదాలో రేవంత్ రెడ్డి కులాల గురించి మాట్లాడటం హాస్యాస్పదంగా ఉందని చెప్పారు. మోడీని విమర్శించే స్థాయి సీఎం రేవంత్ రెడ్డికి లేదన్నారు. హామీలు తీర్చలేక రేవంత్ ఏం మాట్లాడుతున్నాడో అర్థం కావటం లేదని ఎద్దేవా చేశారు. ఇటీవల జరిగిన ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికల్లో ఓటర్లు చరిత్రాత్మక తీర్పు ఇచ్చారని ఎంపీ అర్వింద్ గుర్తు చేశారు.ఇక బీజేపీ ఓబీసీ మోర్చ జాతీయ అధ్యక్షుడు, ఎంపీ డాక్టర్ కె. లక్ష్మణ్ సైతం నిజామాబాద్‌లో మాట్లాడుతూ.. మరికొద్ది రోజుల్లో ఎమ్మెల్సీ ఎన్నికలు జరగనున్నాయని.. అయితే ఈ ఎన్నికల్లో అధికార కాంగ్రెస్, ప్రతిపక్ష బీఆర్ఎస్ పార్టీలకు అభ్యర్థులు కరువయ్యారని వ్యంగ్యంగా పేర్కొన్నారు. ఈ ఎన్నికలు... రాష్ట్ర రాజకీయాల్లో మలుపు కాబోతోందని చెప్పారు. తెలంగాణ రాష్ట్రంలో బీఆర్ఎస్ పార్టీ భూస్థాపితమైందన్నారు.దేశమంతా బీజేపీ గాలి వీస్తోందని తెలిపారు. ఉద్యోగాలు సైతం ఇవ్వని కాంగ్రెస్ పార్టీకి నిరుద్యోగులు ఎందుకు ఓట్లెయ్యాలని ప్రశ్నించారు. అంతేకాదు.. టీచర్లకు డీఏలు, పీఆర్సీలు ఇవ్వలేదన్నారు. అలాంటి వారు.. ఓట్లు ఎలా అడుగుతారంటూ ఆయన సందేహం వ్యక్తం చేశారు. రేవంత్ రెడ్డి టైం పాస్ పాలన చేస్తున్నారని మండిపడ్డారు. కులాల మధ్య చిచ్చు పెడుతూ.. కుల రాజకీయలు చేస్తున్నారని మండిపడ్డారు.బలగణనతో బీసీల పొట్టగొడుతున్నా రన్నారు.

ఆస్తి పన్ను వసూలు అంతంతే!

పట్టణ వాసులు చెల్లించే పన్నులే మునిసిపాలిటీకి ప్రధాన వనరు. ఆస్తిపన్ను, భవన నిర్మాణ, లేఅవుట్ అనుమతులు, నల్లా చార్జీలు, ట్రేడ్ లైసెన్స, మునిసిపల్ ఆస్తుల అద్దెలు తదితర రూపాల్లో మునిసిపాలిటీకి ఆదాయం సమకూరుతుంది.

ఆస్తి పన్ను వసూలు అంతంతే!సూర్యాపేటటౌన్, ఫిబ్రవరి 13 (ఆంధ్రజ్యోతి): పట్టణ వాసులు చెల్లించే పన్నులే మునిసిపాలిటీకి ప్రధాన వనరు. ఆస్తిపన్ను, భవన నిర్మాణ, లేఅవుట్ అనుమతులు, నల్లా చార్జీలు, ట్రేడ్ లైసెన్స, మునిసిపల్ ఆస్తుల అద్దెలు తదితర రూపాల్లో మునిసిపాలిటీకి ఆదాయం సమకూరుతుంది. వీటి లో ఆస్తి పన్నుదే ప్రధాన వాటా. నిర్మాణ అనుమతుల పేరుతో ఏడాది పొడవునా ఆదాయం లభిస్తుండగా, ఆస్తి పన్నును మాత్రం ఆర్థిక సంవత్సరం ముగింపు నాటికి వందశాతం వసూలు లక్ష్యంగా మునిసిపల్ యంత్రాంగాలు కృషి చేస్తుంటాయి. అయితే 2024-25 ఆర్థిక సంవత్సరం మరో 40 రోజుల్లో ముగియనుండగా, జిల్లాలోని సూర్యాపేట, కోదాడ, హుజూర్‌నగర్, తిరుమలగిరి, నేరేడుచర్ల మునిసిపాలిటీల్లో ఆస్తిపన్ను వసూలు అంతం త మాత్రంగానే ఉన్నాయి.. జిల్లాలో పన్ను డిమాండ్ రూ.28.77కోట్లు ఉండగా, ఇప్పటి వరకు కేవలం రూ.15.54కోట్లు (54.01 శాతం) మాత్రమే వసూలయ్యాయి. ఆస్తి పన్ను వసూళ్లకు పాత బకాయిలు ప్రధాన అవరోధంగా మారుతున్నట్లు మునిసిపల్ సిబ్బంది పేర్కొంటున్నారు.

గత ఏడాది సూర్యాపేట మున్సిపాలిటీ పరిధిలో నూరుశాతాన్ని దాటి రికార్డ స్థాయిలో పన్నులు వసూలు చేశారు. అయితే మిగతా మున్సిపాలిటీల్లో మాత్రం అంత ఆశాజనకంగా వసూళ్లు కాలేదు. ఈసారి అనుకున్న లక్ష్యాన్ని పూర్తి చేయాలని అధికారులు ముందుకువెళ్తున్నారు. మున్సిపల్ పరిధిలోని ప్రజలు గడువు సమీపిస్తున్న సమయంలో ప్రభుత్వం వడ్డీ మాఫీ ప్రకటిస్తుందని, ఆ సమయంలో పన్నులు చెల్లించేందుకు ఆసక్తి చూపుతున్నారు. అయితే అధికారులు మాత్రం ముందు నుంచే పన్నుల వసూళ్లపై దృష్టి సారించారు. ఇప్పటికే పన్నులు చెల్లించని దుకాణాలను సీజ్ చేశారు. సూర్యాపేట మునిసిపాలిటీలో ఇప్పటి వరకు 54.30శాతం మేర పన్ను వసూలు పూర్తయింది. కోదాడలో 55.70, తిరుమలగిరిలో 51.20 శాతం పన్ను లు వసూలయ్యాయి. జిల్లాలో నేరేడుచర్ల 75.73శాతం పన్ను వసూలులో ముందుండగా, హుజూర్‌నగర్‌లో కేవలం 39.03శాతంతో చివరి స్థానంలో నిలిచింది.

పన్నుల వసూళ్ల కోసం ప్రచారం.. సూర్యాపేట మునిసిపాలిటీ అధికారులు ఇంటి పన్నుల వసూళ్లను ముమ్మరం చేశారు. ఇంటి పన్నులతో పాటు వాణిజ్య సముదాయాలు, సెమీ వాణిజ్య సముదాయాలకు పన్నులు చెల్లించాలని విస్తృత ప్రచారం చేపట్టారు. ముఖ్యంగా ఆస్తి, నాలా పన్ను, ట్రేడ్ లైసెన్స, ఇతర పన్నులు వసూలు చేయాల్సి ఉంటుంది. సూర్యాపేటలో ప్రత్యేకంగా వాహనాన్ని వినియోగిస్తూ అధికారులు ప్రచారం చేస్తున్నారు. జిల్లాలోని ఐదు మునిసిపాలిటీలకు కలిపి 30 బృందాలు ఈ ప్రచారం నిర్వహిస్తున్నారు. అదేవిధంగా అన్ని మునిసిపాలిటీల్లో మునిసిపల్ అధికారులు వాహనాల్లో తిరుగుతూ పన్నులు చెల్లించకుంటే ఆస్తులు జప్తు చేస్తామని హెచ్చరిస్తున్నారు. ఇటీవల ప్రభుత్వం పలు సర్వేలు, పథకాలకు అర్హులను గుర్తించేలా మునిసిపల్ సిబ్బందిని నియమించింది. జ్వర సర్వేతో పాటు ఇతర పనుల సర్వేలను చేపట్టడంతో వసూళ్లలో వేగం పుంజుకోలేదు. గతంలో ఆర్థిక సంవత్సరం చివరి నెలలో మాత్రమే వసూళ్లు చేస్తూ లక్ష్యం మాత్రం పూర్తి చేయలేకపోయేవారు. గతానికి భిన్నంగా ఈ ఏడాది డిసెంబరు, జనవరి నెల నుంచే వసూళ్లు ప్రారంభించారు. 30మందితో కూడిన బృందంలో బిల్ కలెక్టర్లు, ఒక ఆర్ఐ, ముగ్గురు జూనియర్ అసిస్టెంట్‌లు, వీరితో పాటు మున్సిపల్ సిబ్బంది, జవాన్లు పన్ను వసూళ్లు చేస్తున్నారు. ఆదివారం, ఇతర పండుగల సెలవు దినాల్లో కూడా పన్నులు చెల్లించేలా ప్రజల సౌకర్థాం మున్సిపల్ కార్యాలయంలో ప్రత్యేక కౌంటర్‌లు కూడా ఏర్పాటు చేశారు.

ప్రభుత్వ భవనాలు..మునిసిపాలిటీల్లో ప్రభుత్వ కార్యాలయాల బకాయిలు ఏటా పెరుగుతున్నాయి. ఒక్క సూర్యాపేట మునిసిపాలిటీలో రూ.3.98కోట్లు ప్రభుత్వ కార్యాలయాలు చెల్లించాల్సి ఉంది. మొత్తంగా జిల్లాలోని ఐదు మున్సిపాలిటీల్లో ప్రభుత్వ కార్యాలయాల బకాయి రూ.5.37కోట్లుగా ఉంది.

పన్నుల చెల్లింపునకు ప్రజలు సహకరించాలి.. పన్నుల చెల్లింపునకు ప్రజలు సహకరించాలి. సకాలంలో పన్నులు చెల్లించడం వల్ల అపరాధ రుసుం ఉండదు. పన్నులు చెల్లించకుంటే అపరాధ రుసుం అదనంగా చెల్లించాల్సి వస్తుందని ప్రజలు గమనించాలి. సెలవు దినాల్లో కూడా పన్నులు చెల్లించేలా మున్సిపల్ కార్యాలయంలో ప్రత్యేక కౌంటర్ ఏర్పాటు చేశాం.

సంపాదకీయం

నేతలు... నేల విడిచి సాములు!

ప్రజలు అత్యాశకు పోయి కాంగ్రెస్ ప్రభుత్వాన్ని తెచ్చుకొని ఇప్పుడు గోసపడుతున్నారు'... అని తెలంగాణ మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ ఇటీవల వ్యాఖ్యానించారు. రాష్ట్ర ప్రజలందరూ తన పాలనకోసం చూస్తున్నారని కూడా ఆయన చెప్పుకొన్నారు. 'బటన్లు నొక్కడం ద్వారా ప్రజలకు డబ్బు పంచాను. అయినా నన్ను ఎందుకు ఓడించారో అర్థం కావడంలేదు. ఈవీఎంల ద్వారా ఏదో గోల్‌మాల్ చేసి ఉంటారు' అని ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి ఎన్నికల ఫలితాల అనంతరం ఎనిమిది నెలల క్రితం వ్యాఖ్యానించారు. "ప్రజలకు ఏం తక్కువ చేశాను. అయినా మరీ 23 సీట్లు ఇవ్వడం ఏమిటి? ఈవీఎంలను మేనేజ్ చేసి ఉంటారు" అని ఆంధ్రప్రదేశ్ ప్రస్తుత ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు 2019లో ఓటమి అనంతరం వ్యాఖ్యానించారు. ఈ వ్యాఖ్యలను బట్టి అధికారంలో ఉన్నప్పుడు తాము ఏ తప్పూ చేయలేదని, ప్రజలే తమను ఓడించి తప్పు చేశారని ప్రాంతీయ పార్టీలకు నాయకత్వం వహిస్తున్న ఈ ముగ్గురు నాయకులూ అభిప్రాయపడ్డారని అర్థమవుతోంది. ఇది కచ్చితంగా ఆత్మవంచనే అవుతుంది. ప్రభుత్వాలు మారాయంటే అందుకు కారణం ఉండకుండా ఉండదు. అధికారంలోకి వచ్చినవారు, ముఖ్యంగా ప్రాంతీయ పార్టీల అధినేతలు తమ చుట్టూ ఇనుప తెరలను ఏర్పాటు చేసుకొని ప్రజల మనోభావాలను తెలుసుకొనే ప్రయత్నం చేయరు. ఎవరెవరితోనో సర్వేలు చేయించుకొని అంతా బాగుందని తమను తాము మోసం చేసుకుంటుంటారు. ఎన్నికల ఫలితాల తర్వాత ప్రజలే తప్పు చేశారు అన్నట్టుగా వ్యాఖ్యానించడం పరిపాటిగా మారుతోంది. ఎన్నికల్లో ఓటమికి కారణాలేమిటో తెలుసుకొనే ప్రయత్నం ఎందుకు చేయరో తెలియదు. కారణాలు తెలిసినా వాటిని అంగీకరించడానికి సిద్ధపడకపోవడం వింతగానూ ఉంటుంది.

'వ్యూహాత్మక' తప్పిదాలు.. 2019లో చంద్రబాబు ఓడిపోవడానికి కానీ... ఆ తర్వాత కేసీఆర్, జగన్మోహన్‌రెడ్డి ఓటమికిగానీ స్పష్టమైన కారణాలు ఉన్నాయి. ఆ కారణాలు ప్రజలకు తెలుసు. 2019కి ముందు అధికారంలో ఉండిన చంద్రబాబు నేల విడిచి సాము చేశారు. తన ప్రభుత్వానికి వ్యతిరేకంగా జరుగుతున్న ప్రచారాన్ని పట్టించుకోలేదు. రాజకీయాన్ని విస్మరించి ఎన్నికల మేనేజ్‌మెంట్‌లో ఘోరంగా విఫలమయ్యారు. ఈ విషయాలను తెలుగుదేశం నాయకులు అప్పట్లో బాహాటంగానే చెప్పేవారు. అయినా వాటిని అంగీకరించడానికి అప్పట్లో చంద్రబాబు సిద్ధపడలేదు. కేసీఆర్ విషయంలో కూడా ఓటమికి కారణాలు స్పష్టంగా ఉన్నాయి. అధికారం మత్తు తలకెక్కి ఆయన ప్రజలకు దూరమయ్యారు. ప్రజల్లో తీవ్ర వ్యతిరేకతను మూటగట్టుకున్న ఎమ్మెల్యేలను సైతం మార్చకుండా ఎన్నికల్లో వారికే మళ్లీ టికెట్లు ఇచ్చారు. కేసీఆర్ అండ్ కోకు అహం తలకెక్కిందనే అభిప్రాయానికి ప్రజలు వచ్చారు. ఫలితంగా తెలంగాణ ఉద్యమ సమయంలో నెత్తిన పెట్టుకున్న ప్రజలే ఆయనను నేలకేసి కొట్టారు. అంతేగానీ... కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలు నచ్చి, అత్యాశకు పోయి కేసీఆర్‌ను ఓడించలేదు. ఇక జగన్మోహన్‌రెడ్డి విషయం అందరికీ తెలిసిందే. బటన్లు నొక్కి డబ్బులు పంచితే చాలు%-% తాను ఏమి చేసినా ప్రజలు పట్టించుకోరని జగన్‌రెడ్డి భావించారు. ప్రభుత్వంలో అరాచకం ప్రబలి ప్రజలు ఉక్కపోతకు గురయ్యారు. ప్రజల బాగోగులను విస్మరించి కక్ష సాధింపులకు ప్రాధాన్యతను ఇవ్వడంతో ఎన్నికలలో ఆయనను 11 సీట్లకే ప్రజలు పరిమితం చేశారు. చంద్రబాబు మరికొన్ని జాగ్రత్తలు తీసుకొని ఉండివుంటే జగన్‌రెడ్డికి ఐదారు సీట్లకు మించి వచ్చివుండేవి కావు. ప్రజల్లో తమ పట్ల వ్యతిరేకత ఏర్పడిన విషయాన్ని ప్రాంతీయ పార్టీల అధినేతలు ఎందుకు తెలుసుకోరో అర్థం కాదు. ఎన్నికల వ్యూహకర్తలను నియమించుకొని వందల కోట్లు తగలేసే బదులు పార్టీ కార్యకర్తల మనోభావాలు తెలుసుకొనే ప్రయత్నం చేస్తే తాము ఎక్కడ ఉన్నామో తెలిసి పోతుంది. సదరు వ్యూహకర్తలే తమను అధికారంలోకి తీసుకొస్తారని గుడ్డిగా నమ్ముతారు.

2019లో ఐ-ప్యాక్‌ను నమ్ముకున్న జగన్‌రెడ్డి 2024లో కూడా ఐ-ప్యాక్‌నే నమ్ముకొని మునిగిపోయారు. ఐ%-%ప్యాక్ వంటి సంస్థ తమకు దొరకనందున 2019లో ఓడిపోయామని భావించిన చంద్రబాబు 2024లో రాబిన్ శర్మ అనే ఆయనను నమ్ముకున్నారు.రాబిన్ శర్మ సేవలు అందించి ఉండకపోయినా కూటమి గెలిచేది. ఇక కేసీఆర్ ఎవరెవరితోనో సర్వేలు చేయించుకొని సంతృప్తిపడుతుండేవారు. ఆ సర్వే రిపోర్టులు చూపించి అంతా బాగుందని పార్టీ నాయకుల నోళ్లు మూయించేవారు. కర్ణాటకలో బీజేపీ అధికారం కోల్పోయి కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తుందని ఆ రాష్ట్రంతో సంబంధం లేని వాళ్లు కూడా ముందే చెప్పారు. అయినా, సునీల్ కనుగోలు వ్యూహం వల్లే తాము గెలిచామని కాంగ్రెస్ పార్టీ నమ్మింది. అదే నమ్మకంతో తెలంగాణలో కూడా కాంగ్రెస్‌ను విజయతీరాలకు చేర్చే బాధ్యతను ఆ పార్టీ పెద్దలు ఆయనకు అప్పగించారు. గత ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి 50 సీట్ల వరకు రావచ్చునని ఆయన లెక్కలు వేసుకున్నారు కానీ, కాంగ్రెస్ పార్టీకి 70 స్థానాల వరకు లభించే అవకాశం ఉందని గుర్తించలేక పోయారు. అభ్యర్థుల ఎంపికలో తప్పులు చేసి ఉండకపోతే కాంగ్రెస్ పార్టీకి 70 స్థానాలు దాటి ఉండేవి. హరియాణా, మహారాష్ట్రలో ఈ సునీల్ కనుగోలు వ్యూహం ఎందుకు పనిచేయలేదో? ఎన్నికల వ్యూహాలు అవసరమేగానీ, అవి మాత్రమే ఎన్నికల్లో విజయాలను తెచ్చిపెట్టవు. ఎన్నికలు ఏవైనా ప్రజలు తప్పు చేయరు. నాయకులే తాము చేసిన తప్పులకు శిక్ష అనుభవిస్తారు. అయితే ఆ విషయం అంగీకరించే ధైర్యం కొరవడి ప్రజలే తప్పు చేశారని ఆత్మవంచన చేసుకుంటూ ఉంటారు. ప్రస్తుత పాలకుల పరిస్థితి.. కేసీఆర్, జగన్మోహన్‌రెడ్డి ఓటమికి కారణాలు తెలిసినవే కనుక చర్విత చరణం అవసరం లేదు. ఇప్పుడు వారి స్థానంలో అధికారంలోకి వచ్చిన చంద్రబాబు, రేవంత్‌రెడ్డి వ్యవహార శైలి విషయానికి వద్దాం! 2019కి ముందు చంద్రబాబు పాలనలోని వాసనలు ఇప్పుడు కూడా వస్తున్నాయన్నది తెలుగుదేశం పార్టీ కార్యకర్తల అభిప్రాయంగా ఉంది. అప్పట్లో రియల్ టైం గవర్నెన్స్, ఐవీఆర్ఎస్ సర్వే అంటూ ఆయన జపం చేసేవారు. తన పాలన పట్ల 70 శాతానికి పైగా ప్రజలు సంతృప్తితో ఉన్నారని చంద్రబాబు చెప్పుకొనేవారు. ఎన్నికల్లో మాత్రం 60 శాతం ప్రజలు వ్యతిరేకంగా తీర్పు ఇచ్చారు. హ్యాపీ ఆంధ్రప్రదేశ్, స్వచ్ఛ ఆంధ్రప్రదేశ్ అంటూ కబుర్లు చెప్పేవారు. కోటి మంది జనాభా కూడా లేని దేశాలలోని పరిస్థితులను వివరించి ఆంధ్రప్రదేశ్ కూడా అలా ఉండాలని కోరుకునేవారు. దోమల నిర్మూలన అంటూ ఒక పెద్ద కార్యక్రమం నిర్వహించారు. ఇవన్నీ ప్రజలను మెప్పించలేకపోయాయి. తిన్నామా, పడుకున్నామా, లేచామా అని భావించే సమాజంలో ఉండి కూడా 'హ్యాపీ ఇండెక్స్' వంటి వాటి గురించి మాట్లాడితే ప్రజల చెవికెక్కుతుందా? గత అనుభవాలను విస్మరించి ఇప్పుడు మళ్లీ ఆర్టిఫిషియల్ ఇంటిలిజెన్స్ అని కలవరిస్తున్నారు. ఏఐ అంటే ఏమిటో 90 శాతం ప్రజలకు తెలియదు. వాటివల్ల కలిగే ప్రయోజనాలేమిటో అంతకంటే తెలియదు. 90 శాతానికి పైగా ప్రజలకు తెలియని అంశాన్ని పదేపదే వల్లెవేయడం వల్ల ప్రయోజనం ఏమిటో ఆయనకే తెలియాలి. ప్రభుత్వ ఉద్యోగులు పని ఒత్తిడిని అధిగమించి సంతోషంగా ఉండేందుకు ప్రతి ఆదివారం అమలు జరిగేలా ఒక కార్యక్రమం రూపొందిస్తామని చంద్రబాబు తాజాగా ప్రకటించారు. ప్రభుత్వ వ్యవహారాలన్నీ ఇప్పుడు ఆన్‌లైన్‌లోనే జరుగుతున్నాయి. కొంతమంది మినహా మెజారిటీ ప్రభుత్వ ఉద్యోగులపై పని భారం కూడా అధికంగా ఉండటం లేదు.

ఆదివారం సెలవురోజున కుటుంబ సభ్యులతో సంతోషంగా ఎలా గడపాలో ప్రభుత్వ ఉద్యోగులకు తెలియదా? అందుకోసం ఒక కార్యక్రమాన్ని రూపొందించవలసిన అవసరం ముఖ్యమంత్రికి ఏమిటి? చంద్రబాబు పాలనలో సమీక్షల వల్లనే ప్రభుత్వ అధికారులు, ఉద్యోగులు అధిక ఒత్తిడికి గురవుతారన్న విషయం అందరికీ తెలిసిందే. ఆయన ఈ సమీక్షలు తగ్గించుకుంటే ఎవరికీ ఏ ఒత్తిడీ ఉండదు. ఉదాహరణకు, ప్రభుత్వ కార్యదర్శులతో చంద్రబాబు ఇటీవలే ఒక సమీక్ష నిర్వహించారు. ఉదయం 10.30 గంటలకు ప్రారంభమైన ఈ సమీక్ష రాత్రి వరకు సాగింది. దాదాపు పన్నెండు గంటల పాటు సాగిన ఈ సమీక్షలో సాధించింది ఏమిటో తెలియదు. 2019కి ముందు కూడా ఇలాంటి సమీక్షలు జరిగినప్పుడు పలువురు అధికారులు రక్తంలో చక్కెర శాతం తగ్గి ఇబ్బంది పడటం చూశాం. ఇటువంటి సమీక్షలకు సీనియర్ అధికారులు కోటూ బూటూ వేసుకొని వస్తుంటారు. ప్రొటోకాల్ ప్రకారం అలా చేయాలేమో తెలియదు. నిజానికి టై కట్టుకొని, కోటు వేసుకొని గంటలకొద్దీ సమీక్షల్లో పాల్గొనడాన్ని మించిన శిక్ష ఉండదు. అధికారులు సమీక్షలో పాల్గొంటే ఉద్యోగులు కార్యాలయాలను వదిలి వెళ్లలేరు కదా? ప్రభుత్వాలు సరైన ప్రాధాన్యాలను నిర్దేశించుకొని సత్వర నిర్ణయాలు తీసుకుంటే ఉద్యోగులపై ఒత్తిడి ఉండదు. అటు ప్రజలు కూడా సంతోషంగా ఉంటారు. పలు దేశాలలో ఉద్యోగులు పని వేళల తర్వాత ఫోన్లో కూడా అందుబాటులో ఉండరు. ఇందుకు ఆయా ప్రభుత్వాలు అనుమతిస్తాయి. జగన్‌రెడ్డి ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు సాయంత్రం 5 గంటల తర్వాత ప్రభుత్వ కార్యాలయాల్లో లైట్లు కూడా వెలిగేవి కావు. ఉద్యోగులు ఇళ్లకు వెళ్లిపోయి కుటుంబ సభ్యులతో గడిపేవారు. అయినా ప్రభుత్వ అధికారులు జగన్‌రెడ్డి ప్రభుత్వానికి వ్యతిరేకంగా ఓటు వేయడానికి కారణాలు వేరే ఉన్నాయి. ఉద్యోగులకు రావాల్సిన ఆర్థిక ప్రయోజనాలను సకాలంలో చెల్లించకపోవడం వంటి కారణాల వల్ల వారిలో వ్యతిరేకత ఏర్పడింది. ఉద్యోగుల కోసం హ్యాపీ సండే ప్రోగ్రాంను రూపొందిస్తామని చంద్రబాబు ప్రకటించగానే సామాన్యుడి పేరిట ఒక ప్రభుత్వ ఉద్యోగి సోషల్ మీడియాలో పెట్టిన పోస్టు ఆలోచింపజేసేలా ఉంది. "సెలవు దినాల్లో డ్యూటీ చేయనవసరం లేదని మీరు అంటున్నారు. కలెక్టర్లు, ఆపై స్థాయి అధికారులు ఆదివారాల్లో కూడా పనిచేయకపోతే మెమోలు ఇస్తామంటున్నారు. ఎప్పుడో సంగతి ఎందుకు? పంచాయతీరాజ్ శాఖ యాప్ అప్‌డేట్ చేయకపోతే మామూలుగా ఉండదని ఈ మధ్య పంచాయతీరాజ్ ఉద్యోగులకు మెసేజ్ పెట్టారు. అయ్యా చంద్రబాబు నాయుడుగారూ!

ఇందిరమ్మ కాలనీలో ఘనంగా జరిగిన పోచమ్మ బొడ్రాయి ఉత్సవంలో పాల్గొన్న ఎమ్మెల్యే దంపతులు

జ్యోతి నగర్ ఎన్టిపిసి ఫిబ్రవరి 16 పెద్ద పల్లి జిల్లా అక్షరం న్యూస్

రామగుండం శాసనసభ్యులు మక్కాన్ సింగ్ రాజ్ ఠాకూర్ దంపతులు శనివారం రాత్రి రెండో డివిజన్ ఇందిరమ్మ కాలనీలో నిర్వహించిన పోచమ్మ బొడ్రాయి ఉత్సవానికి ప్రత్యేక అతిథులుగా హాజరయ్యారు. గ్రామ దేవతలకు సంబంధించిన పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పెద్ద సంఖ్యలో భక్తులు, స్థానిక ప్రజలు పాల్గొన్నారు. మహిళలు బోనాలు ఎత్తుకొని ప్రదర్శన నిర్వహించారు. ఈ ప్రదర్శనలో ఎమ్మెల్యే దంపతులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా శాసనసభ్యులు మాట్లాడుతూ, "జానపద దేవతల పూజలు మన సంప్రదాయాలకు మూలస్థంభాలు. ఇలాంటి ఉత్సవాలు భక్తి భావాన్ని పెంపొందించి, మన సంస్కృతిని తరతరాలకు అందించేందుకు దోహదపడతాయి. ప్రజల ఐక్యతను చాటిచెప్పే ఈ వేడుకలు, అనేక సాంస్కృతిక విలువలతో నిండి ఉంటాయి," అని వ్యాఖ్యానించారు. అలాగే, ప్రజల సంక్షేమం కోసం ప్రభుత్వం చేపడుతున్న పథకాల గురించి ప్రస్తావిస్తూ, అందరికీ ఆర్థిక, సామాజిక అభివృద్ధి కల్పించేందుకు నిరంతరం కృషి చేస్తామని హామీ ఇచ్చారు. ప్రతి ఒక్కరి అభ్యున్నతికి ప్రభుత్వం ఎల్లప్పుడూ అండగా ఉంటుందని చెప్పారు. ఈ వేడుకకు వచ్చి, పూజలో పాల్గొన్న భక్తులు దేవతకు తాము పునీతులయ్యామని పేర్కొంటూ ఆనందం వ్యక్తం చేశారు. నానాటికీ పోచమ్మ బొడ్రాయి ఉత్సవం మరింత ఆకర్షణీయంగా మారుతూ, అందరికీ ఒక ప్రత్యేక అనుభవాన్ని అందిస్తుందని పేర్కొన్నారు.కార్యక్రమంలో స్థానిక ప్రజా ప్రతినిధులు, వివిధ సంఘాల నాయకులు, భారీ ఎత్తున గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో రెండవ డివిజన్ పార్టీ కాంగ్రెస్ అధ్యక్షుడు మడిపల్లి మల్లేష్ తదితరులు పాల్గొన్నారు.

ప్రజాపాలన సేవా కేంద్రం ఏర్పాటు

రామగిరి (పెద్దపెల్లి జిల్లా) ఫిబ్రవరి 16 అక్షరం న్యూస్:
రెండో విడత సర్వేలో భాగంగా రామగిరి మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో ఆదివారం ప్రజా పాలన సేవ కేంద్రం ఏర్పాటు చేయడం జరిగిందని ఎంపీడీవో శైలజ రాని తెలిపారు.సామాజిక, ఆర్థిక, విద్య, ఉపాధి, రాజకీయ మరియు కుల గణన లో భాగంగా గత సర్వే లో వివరములు సమర్పించని వారికి ప్రభుత్వం మరొకసారి అవకాశం కనిపించిందన్నారు.అందులో భాగముగా రామగిరి మండలం ప్రజా పరిషత్ కార్యాలయం నందు ప్రజా పాలనా సేవా కేంద్రం ఏర్పాటు చేయడం జరిగింది. 16 ఫిబ్రవరి 2025 నుండి 28 ఫిబ్రవరి 2025 వరకు గతంలో వివరములు సమర్పించని వారు కార్యలయం నందు సమర్పించినచో సంభందిత ఆపరేటర్ వెంటనే వారి వివరములు ఆన్లైన్లో చేయడం జరుగుతుందని ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆమె కోరారు.

జాతీయ కార్మిక నాయకుని ముందస్తు పుట్టిన రోజు వేడుకలు

రామగిరి (పెద్దపల్లి జిల్లా) ఫిబ్రవరి 16 అక్షరం న్యూస్ :
అర్జీ -3 లోని సెట్ కార్యాలయం లో ఐ ఎన్ టి సి సెక్రెటరీ జనరల్ ప్రసాద్ ఆదేశాల మేరకు ఐఎన్టీయూసీ జాతీయ అధ్యక్షులు డాక్టర్ సంజీవరెడ్డి 95వ జన్మదిన ముందస్తు వేడుకలను ఘనంగా జరిపారు. ఈ సందర్భంగా పాల్గొన్న ఐఎన్టీయూసీ కేంద్ర కార్యదర్శి గడ్డం తిరుపతి యాదవ్ మాట్లాడుతూ 95 ఏండ్ల వృద్యాపంలో కూడా కార్మికుల హక్కుల కోసం, వారి సంక్షేమం కోసం పోరాడుతున్న ఏకైక ప్రపంచ కార్మిక నాయకుడు డాక్టర్ సంజీవరెడ్డి మన తెలంగాణ వ్యక్తి కావడం మన అదృష్టమని అన్నారు. కేకు కట్ చేసి ముందస్తు శుభాకాంక్షలు తెలుపారు. ఈ కార్యక్రమంలో గని పిట్ కార్యదర్శి గునిగంటి వెంకటస్వామి గౌడ్, షిఫ్ట్ బాధ్యులు ఆరిఫ్, దిలీప్, తిరుమలేష్, సంజీవ్, శంకర్, యూనస్, ఆంటోని, రాజబాబు, ఆనంద్,ప్రవీణ్ రెడ్డి, సమ్మయ్య, తదితర నాయకులు పాల్గొన్నారు.

నిర్దేశించిన లక్ష్యాలను భద్రత తో సాధించాలి -డైరెక్టర్ ఆపరేషన్స్

రామగిరి (పెద్దపెల్లి జిల్లా) ఫిబ్రవరి 16 అక్షరం న్యూస్:
నిర్దేశించిన లక్ష్యాలను భద్రత తో సాధించాలని డైరెక్టర్ ఆపరేషన్స్ ఎల్.వి.సూర్యనారాయణ అన్నారు.ఆదివారం అడ్రియాల లాంగ్ వాల్ గనిని సందర్శించారు. నూతనంగా డైరెక్టర్ ఆపరేషన్స్ గా పదవి భాద్యతలను స్వీకరించి ఎ.ఎల్.పి గనిని సందర్శించిన సందర్భంగా అడ్రియాల ప్రాజెక్ట్ ఏరియా ఇన్చార్జ్ జనరల్ మేనేజర్ కొలిపాక నాగేశ్వరరావు పుష్పగుచ్చం అందజేసి, శాలువాతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం డైరెక్టర్ ఆపరేషన్స్ సంబధిత అధికారులతో సమీక్ష నిర్వహించి బోల్టర్ మైనింగ్, లాంగ్ వాల్ పనుల పై చర్చించారు. వారు మట్లాడుతూ లాంగ్ వాల్ సాల్వెజింగ్ పనులు త్వరగా పూర్తిచేసి, లాంగ్ వాల్ నుండి భద్రతతో కూడిన ఉత్పతి లక్ష్యాలను సాధించాలని అందుకు తగిన చర్యలు చేపట్టాలని పలు సలహాలు, సూచనలు ఇచ్చారు. కార్యక్రమంలో ఎస్వోటుజియం బండి సత్యనారాయణ, ఏరియా ఇంజనీర్ కె.యాదయ్య, ప్రాజెక్ట్ ఇంజనీర్ టి.రఘురాం, డిజియం కె.జనార్దన్, ఇతర అధికారులు పాల్గొన్నారు.

30 ఏళ్ల తర్వాత ఐటిఐ విద్యార్థుల అపూర్వకలయిక

రామగిరి (పెద్దపెల్లి జిల్లా) ఫిబ్రవరి 16 అక్షరం న్యూస్:
30 ఏళ్ల తర్వాత ఐటిఐ విద్యార్థుల అపూర్వకలయిక బసంత్ నగర్ బుగ్గ గుట్టలో ఆదివారం జరిగింది. పెద్దపల్లి పట్టణంలో సింధూర ఐటిఐ కి చెందిన 1995-97 వ సంవత్సరం బ్యాచ్ కు చెందిన విద్యార్థులు గెట్టు గేదర్ కార్యక్రమం నిర్వహించారు. తమ అనుభూతులను పంచుకున్నారు. ఈ అపూర్వ కలయికలో తమ కష్టసుఖల ను పంచుకున్నారు. గోదావరి ఖని విద్యుత్ ఏ.ఈ గా పదోన్నతి పొందిన జమీల్ ను అప్పటి ఇన్స్ట్రక్టర్స్ మిత్రులు కలిసి ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఇన్స్ట్రక్టర్స్ సిరిసిల్ల రమేష్,మిట్టపల్లి. మల్లన్న, పీవీరావు, బత్తుల శ్రీనివాస్, జోషఫ్,సల్వాజి శ్యామ్ రావు, పూసల శంకర్, గుండ.వరప్రసాద్, చిలుక.ఎల్లన్న, మిత్రులు పాల్గొన్నారు.

గాయత్రి విద్యానికేతన్ విద్యార్థులకు గోల్డ్ మెడల్

4వ ఇంటర్ స్టేట్ కరాటే చాంపియన్ షిప్ లో సిల్వర్ మెడల్ సాధించిన విద్యార్థులు

పెద్దపల్లి టౌన్ ఫిబ్రవరి 16 అక్షరం న్యూస్
పెద్దపల్లి పట్టణంలోని సిరి ఫంక్షన్ హాల్ లో నిర్వహించిన దుద్దిళ్ళ శ్రీపాద రావు మెమోరియల్ 4 వ ఇంటర్ స్టేట్ కరాటే చాంపియన్ షిప్ లో గాయత్రి విద్యానికేతన్ పెద్దపల్లి కి చెందిన పి.సహస్ర గోల్డ్ మెడల్ సాన్వి జశ్వి సిల్వర్ మెడల్ మరియు సాధ్వి, వశిష్ఠ లు బ్రాంజ్ మెడల్స్ సాధించినట్లు టోర్నమెంట్ చీఫ్ ఆర్గనైజర్ మల్యాల రామస్వామి తెలిపారు ఈ సందర్భంగా పతకాలు సాధించిన విద్యార్థులకు గాయత్రి విద్యా సంస్థల ఛైర్మన్ అల్లెంకి శ్రీనివాస్ ఇండియా చీఫ్ రవీందర్ కుమార్ టోర్నమెంట్ కమిటీ చైర్మన్ వెంకటేష్ వరల్డ్ కరాటే ఫెడరేషన్ రిఫరీ విజయ్ కుమార్ సీనియర్ మాస్టర్ మొండయ్య సంపత్ కుమార్ చేతుల మీదుగా పతకాలు ప్రదానం చేశారు ఈ సందర్భంగా గాయత్రి విద్యా సంస్థల ఛైర్మన్ అల్లెంకి శ్రీనివాస్ మాట్లాడుతూ నేర ప్రవృత్తి పెరిగి పోతున్న నేటి సమాజంలో అందరికీ ముఖ్యంగా మహిళలకి ఆత్మ రక్షణ కోసం కరాటే నేర్చుకోవాల్సిన అవశ్యకతను వివరించి మహిళలు భయం లేకుండా ఆత్మ విశ్వాసం తో దృఢంగా నిలబడేలా ఈ ఆత్మ రక్షణ విద్య సహాయపడుతుందని అన్నారు.

రామగుండంలో చలివేంద్రం ప్రారంభం

జ్యోతి నగర్ ఎన్టిపిసి ఫిబ్రవరి 16 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్

రామగుండం పట్టణం సండే మార్కెట్లో ఓదెల రాజమౌళి సేవా సమితి ఆధ్వర్యంలో చలివేంద్ర కేంద్రాన్ని ఆదివారం రిబ్బన్ కట్ చేసి ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్ ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ చలివేంద్రం కేంద్రం అనేది ప్రజల దహాని తీరుస్తూది కుండలో నీరు తాగడం వల్ల ఆరోగ్యానికి మంచిదని, వివిధ పనుల మీద ప్రజలు వెళ్తూ ఉంటారు చలివేంద్రం కేంద్రం ద్వారా చాలామంది ప్రజల దాహాన్ని తీర్చే వాళ్ళం అవుతాం అని అన్నారు. సండే మార్కెట్లో తిరుగుతూ చిరు వ్యాపారస్తులను కలుస్తూ మరియు వాడ వాడ తిరుగుతూ ప్రజల సమస్యలను అడిగి తెలుసుకున్నారు ఈ కార్యక్రమంలో అయోధ్య సింగ్ కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

బాబా గాడ్గే జయంతిని అధికారికంగా నిర్వహించాలి

– కేంద్ర హోం సహాయ శాఖ మంత్రి బండి సంజయ్ కి వినతిపత్రం అందజేత

రామగిరి (పెద్దపెల్లి జిల్లా) ఫిబ్రవరి 16 అక్షరం న్యూస్:

రజక బిడ్డ సంత బాబా గాడ్సే జయంతిని అధికారికంగా నిర్వహించాలని ఆదివారం కరీంనగర్ లో కేంద్ర హోం సహాయ శాఖ మంత్రి బండి సంజయ్ ని కలిసి వినతిపత్రం సమర్పించిన ఉమ్మడి రాష్ట్రాల రజక సంఘం నాయకుల బృందం.మహారాష్ట్ర గడ్డపై జన్మించిన రజక బిడ్డ సంత బాబా గాడ్గే 100 సంవత్సరాల క్రితమే స్వచ్ఛభారత్ చేసి చూపించి భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కి సన్నిహితుడుగా ఉన్నటువంటి రజకబిడ్డ సంత్ బాబా ఘాట్కే జయంతిని అధికారికంగా నిర్వహించాలని వారు కోరారు.ఈ కార్యక్రమం లో ఆంధ్రప్రదేశ్ రజక కార్పొరేషన్ చైర్పర్సన్ సావిత్రి, తెలంగాణ రాష్ట్ర రజక సంఘం నాయకులు దుబ్బాక రమేష్, పెండ్యాల మహేష్, నాగవెల్లి సాంబయ్య, బండి రంజిత్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

ఎన్టిపిసి రామగుండంలో మొబైల్ హిందీ పుస్తక గ్రంథాలయం ప్రారంభం

జ్యోతి నగర్ ఎన్టిపిసి ఫిబ్రవరి 16 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్

అధికార రాజ్ భాషా హిందీ ప్రచార కార్యక్రమంలో భాగంగా ఎన్టిపిసి రామగుండం యాజమాన్యం జ్యోతి నగర్ టౌన్షిప్ లో నేషనల్ బుక్ ట్రస్ట్ తో కలిపి సంచార గ్రంథాలయాన్ని ప్రారంభించింది. ఆదివారం ఈ కార్యక్రమాన్ని హెచ్ఆర్ఏజియం విజయ్ కుమార్ సిగ్ధర్ ప్రారంభించారు. హిందీ, తెలుగు మరియు ఆంగ్ల భాషలలో నాణ్యమైన పుస్తకాలను సరసమైన ధరలకు అందుబాటులో ఉంచడం లక్ష్యంగా పెట్టుకుంది. ఈ కార్యక్రమంలో దాదాపు 100 మంది పాల్గొన్నారు. రాజ్ భాష హిందీ ప్రచార కార్యక్రమంలో రామగుండం ఎన్ టి పి స ప్రతి సంవత్సరం సరికొత్త ప్రణాళికలు రూపొందించి అమలు చేస్తుంది. ఈ గ్రంథాలయం ద్వారా వివిధ పాఠశాల లకు కూడా పుస్తకాలు సరఫరా చేస్తారు.

ఈనెల 20 నుంచి నరహరి ప్రీమియర్ లీగ్ క్రికెట్ పోటీలు

జ్యోతి నగర్ ఎన్టిపిసి ఫిబ్రవరి 16 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్

ఈనెల 20 నుంచి మార్చి 5 వరకు గోదావరిఖని జవహర్లాల్ స్టేడియంలో నరహరి ప్రీమియర్ లీగ్ క్రికెట్ పోటీలు నిర్వహిస్తున్నామని ఆలయ ఫౌండేషన్ అధ్యక్షులు అయిత శివకుమార్ తెలిపారు. విన్నర్స్ కు 50,000 రన్నర్స్ కు 25 వేల రూపాయలు బహుమతి ఉంటుందని ఆయన పేర్కొన్నారు. ఉమ్మడి కరీంనగర్ అదిలాబాద్ జిల్లాలకు సంబంధించిన క్రికెట్ జట్లు తమ పేర్లను నమోదు చేసుకోవాలని ఆయన సూచించారు. అయ్యే అధికారి నరహరి 50వ జన్మదినోత్సవం సందర్భంగా ఈ పోటీలు నిర్వహిస్తున్నామని ఆయన తెలిపారు. వివరాలకు 9849948592 నెంబర్ కు ఫోన్ చేయాలని రాగుల కిరణ్ సంతోష్ పేర్కొన్నారు.

సేవాలాల్ మహారాజ్ మార్గం నేటి సమాజానికిఆదర్శనీయం...

సేవాలాల్ మహారాజ్ జయంతి వేడుకలలో డిసిసిబి డైరెక్టర్ మాజీ జెడ్పిటిసి మేకల మల్లిబాబు యాదవ్.



ఖమ్మం/స్టాఫ్ రిపోర్టర్ ఫిబ్రవరి 16 (అక్షరంన్యూస్)

ఆదివారం కామేపల్లి మండలం పండితాపురం గ్రామంలో లంబాడా హక్కుల పోరాట సమితి మండల అధ్యక్షుడు భూక్య నాగేంద్రబాబు నాయక్,యువజన నాయకుడు బాదవత్ నాగరాజు నాయక్ అధ్యక్షతన సేవాలాల్ మహారాజ్ 286వ జయంతి ఉత్సవాలను నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో పాల్గొన్న మేకల మల్లి బాబు యాదవ్ పాల్గొని సేవాలాల్ మహారాజ్ చిత్రపటానికి పూలమాల వేసిఘన నివాళు లర్పించారు. ఈ సందర్భంగా మల్లిబాబు యాదవ్ మాట్లాడుతూ లంబాడగిరిజనుల ఆరాధ్య దైవం సేవాలాల్ మహారాజ్ జీవితం నేటి సమాజానికి ఆదర్శమని, ఆయన అనుసరించిన విధానాలు మానవ జీవితానికి ఆరోగ్యానికి ఎంతో ప్రధానమని, మూడ విశ్వాసాలను నమ్మకూడదని, అహింసే పరమధర్మమని, తన ధర్మం ద్వారా, తన నిష్ఠతో భక్తితో, దేవతను మెప్పించగలిగాడని, అలాంటి మహా వ్యక్తి యొక్క జీవితం మనందరికీ గొప్ప ఆదర్శమని పేర్కొన్నారు. ముఖ్యంగా బంజారాలకు చేసినటువంటి ఎన్నో కార్యక్రమాలు వారు చూపించినటువంటి ధర్మ మార్గం బంజారా ప్రజలు సేవలాల్ మహారాజ్ అనుసరించినటువంటి నీతి నియమాలు కట్టుబడి ఉండేవారని చెప్పడం జరిగింది బంజారా ప్రజలు పాటించవలసినటువంటి ఆహార నియమ నిబంధనలు మద్యం మాంసం కు దూరంగా ఉండాలని చెప్పడం జరిగింది గోర్ బంజారా జాతి ఏక్ వాత్ ఏక్ జాత్ అనే మాటను వజ్రాయుధంగా భావించి గోర్ బంజారా ప్రజలందరూ పాటించాలని సేవాలాల్ మహారాజ్ ఎల్లప్పుడూ తాపత్రయపడేవారు పండ్లను పాలను ఆహారంగా భుజించేటటువంటి సేవాలాల్ మహారాజ్ ప్రజలకు తాను మార్గదర్శిగా ఉన్న ఎన్నో సంఘటనలను మేకల మల్లిబాబు యాదవ్ చెప్పడం జరిగింది ఇట్టి కార్యక్రమంలో మండల కాంగ్రెస్ నాయకులు బానోత్ నరసింహనాయక్ తండా నాయకులు ధరావత్ లాకు, బానోతు బాసు భీముడు నాయక్ బాదవత్ హాట్య నాయక్ గుగులోత్ రుబ్జ నాయక్ ఉపాధ్యాయులు బోడా నాగు ,ముత్తయ్య సీతారాములు శాంతి ఉపేందర్ జగపతిబాబు , గూగులోత్ భవసింగ్, బాణోత్ మున్న, శ్రీను,నాగరాజు, భూక్యా చాంప్ల, బానోత్ రామా లక్ష్మి భూక్యా వీరన్న, నందా, శివాజి, రాము రమేష్ రవి,సురేష్,రఘు ,అంజలి,విజయ,అరుణ, లక్ష్మీ, నీల తదితర ప్రజలు పాల్గొన్నారు.

1984 కానిస్టేబుల్ బ్యాచ్ ఆత్మీయ సమ్మేళనం..

ఖమ్మం/ స్టాఫ్ రిపోర్టర్ ఫిబ్రవరి 16 (అక్షరంన్యూస్)

ఖమ్మం జిల్లాలో 1984 కానిస్టేబుల్ బ్యాచ్ చెందిన కానిస్టేబుల్ శిక్షణ పొంది వివిధ హోదాలో ప్రమోషన్లు అయ్యి రిటైర్మెంట్ అయినా వారు ఈరోజు ఖమ్మంలో ఆత్మీయ సమ్మేళనం నిర్వహించడం జరిగింది . దాదాపు 40 సంవత్సరాల తర్వాత కలుసుకోవడం చాలా సంతోషంగా ఉందని ఈ సందర్భంగా వారు తెలియజేసినారు. ఇలా ఫ్రెండ్స్ ని కలిసి అందరితో సంతోషంగా గడపటం చాలా ఆనందంగా అనిపించిందని ఈ సందర్భంగా వారు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో అజ్మతుల్లా శ్రీనివాసరావు లక్ష్మయ్య హైమతుల్లా శ్రీ ఆంజనేయులు రామారావు ముజహిల్ హుస్సేన్ అజీజ్ శ్రీహరి రావు షరీఫ్ శ్రీహరి దయాకర్ తదితర ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

సాంబయ్య కు మాజీ సర్పంచ్ పరికపల్లి శ్రీను పరామర్శ..

ఖమ్మం/స్టాఫ్ రిపోర్టర్ ఫిబ్రవరి/ వైరా 16 (అక్షరంన్యూస్)

పెద్ద మునగాల అనారోగ్యం తో బాధ పడుతున్న తుప్పతి సాంబయ్య పరామర్శించిన మాజీ సర్పంచ్ జిల్లా కాంగ్రెస్ నాయకులు పరికపల్లి శ్రీను ఈ సంధర్భంగా ఆయన మాట్లాడుతు పదవి వున్న లేకున్నా ప్రజలకి కష్టం వస్తే అండగా ఉంటానని ఆధైర్య పదవద్దు అని హామీ ఇచ్చి కొంత ఆర్ధిక సహాయం అందించారు. ఈ కార్యక్రమంలో సోల శ్రీను దాసరి వీరాబాబు మరికంటీ ఎల్లయ్య కంచు భీరయ్య బైరం బాలరాజు తలారి చందు అర్జున్ నరేష్ తదితరులు పాల్గొన్నారు.

చిన్ననాటి స్నేహితురాలి కుటుంబాన్ని పరామర్శించిన బీపీ నాయక్..

ఖమ్మం/ స్టాఫ్ రిపోర్టర్ ఫిబ్రవరి/ వైరా 16 (అక్షరంన్యూస్)

బోనకల్: చిన్ననాటి స్నేహితురాలి కుటుంబాన్ని కాంగ్రెస్ యువనేత బీపీ నాయక్. పరామర్శించారు. ఇటీవల అనారోగ్య గంగుల నర్సమ్మ మృతి చెందారు. ఆదివారం ఆమె దశదినకర్మ కార్యక్రమ నిర్వహించారు. ఆ కార్యక్రమంలో పాల్గొని నర్సమ్మ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా బీపీ నాయక్ తన చిన్ననాటి స్నేహితురాలు గంగుల రాధా, వారి మాతృమూర్తి మరియు కుటుంబ సభ్యులతో ఉన్న అనుబంధాన్ని నెరవేస్తున్నారు. ఇలాంటి సమయంలో మనోధైర్యంతో ఉండాలని, వారి కుటుంబానికి ఎల్లప్పుడూ అండగా ఉంటానని భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో పలు నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

సంజీవరెడ్డి 95వ జన్మదినోత్సవంలో సత్కరించిన ఎన్టిపిసి మజ్దూర్ యూనియన్

జ్యోతి నగర్ ఎన్టిపిసి ఫిబ్రవరి 16 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్

హైదరాబాద్ ఆర్టీసీ ఎక్స్ రోడ్లోని ఈ వివిస్టీ ఫంక్షన్ హాల్ లో ఆదివారం ఐఎన్టీయూసీ జాతీయ అధ్యక్షులు జి సంజీవరెడ్డి 95 జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకలకు ఐఎన్టియుసి జాతీయ చీఫ్ ఉపాధ్యక్షులు బాబర్ సలీం పాషా నేతృత్వంలో ఎన్టిపిసి మజ్దూర్ యూనియన్ కార్యదర్శి ఆరేపల్లి రాజేశ్వర్ వర్కింగ్ ప్రెసిడెంట్ సందినేని గోపాలరావు హాజరై శాలుతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్ వి హనుమంతరావు మినిమం వేజ్ బోర్డ్ చైర్మన్ జనప్రసాద్ తదితరులు హాజరయ్యారు. కాగా ఆంధ్రప్రదేశ్ తెలంగాణ రాష్ట్రాల ఐ ఎన్ టి సి కార్యదర్శి పూసల తిరుపతి తదితరులు సంజీవరెడ్డికి సత్కరించారు.

పాల్వంచలో ఆదివారం జరిగిన పలు శు భకార్యాల్లో పాల్గొన్న..

రాష్ట్ర మార్కెఫెడ్ డైరెక్టర్, డిసిఎంఎస్ చైర్మన్ కొత్వాల

ఖమ్మం/స్టాఫ్ రిపోర్టర్ ఫిబ్రవరి 16 (అక్షరంన్యూస్)

పాల్వంచ పట్టణ మండలాల్లో ఆదివారం జరిగిన పలు శుభ కార్యక్రమాల్లో రాష్ట్ర మార్కెఫెడ్ డైరెక్టర్, డిసిఎంఎస్ చైర్మన్ కొత్వాల శ్రీనివాసరావు పాల్గొని, ఆశీర్వదించారు. పాల్వంచ నవభారత్ లోని కాంట్రాక్టర్ చెరుకూరి శేఖర్ బాబు కుమారుని వివాహ రిసెప్షన్ సందర్భంగా కొత్వాల పాల్గొని, వదూవరులను ఆశీర్వదించారు. పాల్వంచ గొల్లగూడెం (కొమ్ముగూడెం) లో కాపా కృష్ణమోహన్ ఆధ్వర్యంలో శ్రీ లక్ష్మీనివాస్ డెవలపర్స్ ప్రారంభోత్సవ కార్యక్రమంలో లికొత్వాలలి పాల్గొని, నిర్వాహకులను అభినందించారు. పాత పాల్వంచ అక్కల రాంబాబు మనుమడి పుట్టినరోజు ఫంక్షన్ లో కొత్వాల పాల్గొని, చిరంజీవిని ఆశీర్వదించారు. పాల్వంచ నవభారత్ నివాసి దోర్నాల వెంకటేశ్వరరావు మనుమడు, మనుమరాలుల ఫంక్షన్ లో కొత్వాల పాల్గొని, చిరంజీవులను ఆశీర్వదించారు.పాత పాల్వంచలో మొగిలిశెట్టి రామకృష్ణ స్వగృహంలో ఉప్పలమ్మ పూజల్లో కొత్వాల పాల్గొని, పూజలు చేశారు. పాండురంగాపురంలోని స్వరాజ్య లక్ష్మి గృహంలో జరిగిన పూజల్లో కొత్వాల పాల్గొన్నారు. పాల్వంచలోని ప్రముఖ న్యాయవాది అనుబ్రోలు రాంప్రసాద్ కుమార్తె వివాహం సందర్భంగా కొత్వాల పాల్గొని, వదూవరులను ఆశీర్వదించారు. పాత పాల్వంచలోని జంపాల వెంకటనర్సయ్య (బాబు) దశదిన కర్మల్లో పాల్గొని, సంతాపం తెలిపిన కొత్వాల. ఈ కార్యక్రమాల్లో కొత్వాల తోపాటు మండల కాంగ్రెస్ అధ్యక్షులు కోండం వెంకన్న, తదితరులు పాల్గొన్నారు.

ఫిబ్రవరి 18 ఖమ్మంలో మిర్చి రైతుల మహా ధర్నా..

కింటాకు రూ 25000 ధర నిర్ణయించి ప్రభుత్వం కొనుగోలు చేయాలి .. ఖమ్మం లో మిర్చి బోర్డు ఏర్పాటు చేయాలి.. తెలంగాణ రైతు సంఘం జిల్లా కార్యదర్శి బొంతు రాంబాబు, వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర కమిటీ సభ్యులు తాళ్ళపల్లి కృష్ణ

ఖమ్మం/ స్టాఫ్ రిపోర్టర్ ఫిబ్రవరి/ వైరా 16 (అక్షరంన్యూస్)
కొణిజర్ల– మిర్చి క్వింటాళ్ల కు ఇరవై ఐదు వేల రూపాయలు ధర నిర్ణయించి ప్రభుత్వం కొనుగోలు చేయాలి అని డిమాండ్ చేస్తూ ఫిబ్రవరి 18 మంగళవారం ఖమ్మం వ్యవసాయ మార్కెట్ వద్ద రైతుల మహా ధర్నా జయప్రదం చేయాలని కోరుతూ రైతు సంఘం ఆధ్వర్యంలో ఆదివారం కొణిజర్ల మండలం పలు గ్రామాల్లో మిర్చి కలాలు, మిర్చి తోటలో రైతులను కలుసుకొని విస్తృత ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా తెలంగాణ రైతు సంఘం జిల్లా కార్యదర్శి బొంతు రాంబాబు, వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర కమిటీ సభ్యులు తాళ్ళపల్లి కృష్ణ మాట్లాడుతూ దేశంలో అత్యధిక విస్తీర్ణంలో ఖమ్మం పరిసర ప్రాంతాల్లో మిర్చి సాగు అవుతున్న నేపథ్యంలో ఖమ్మం లో మిర్చి బోర్డు ఏర్పాటు చేయాలి అని తెలంగాణ రైతు సంఘం జిల్లా కార్యదర్శి బొంతు రాంబాబు , తాళ్ళపల్లి కృష్ణ డిమాండ్ చేశారు.ఫిబ్రవరి 18 ఖమ్మం వ్యవసాయ మార్కెట్ వద్ద మిర్చి రైతులు ధర్నా జయప్రదం చేయాలని కోరుతూ ప్రచారం నిర్వహించారు.తొలిత ఫిబ్రవరి 17 ధర్నా నేపథ్యంలో ఖమ్మం వ్యవసాయ మార్కెట్ సోమవారం సెలవు దినాలు ప్రకటించిన కారణంగా ఫిబ్రవరి 18 మంగళవారం మహా ధర్నా ఉదయం 9 గంటలకు జరుగుతుంది అని అన్నారు. మిర్చి కింటాకు రూ 25000 ధర నిర్ణయించి ప్రభుత్వం నా ఫెడ్, మార్క్ ఫెడ్ సంస్థలు ద్వారా కొనుగోలు చేయాలని డిమాండ్ చేశారు. గత సీజన్ ప్రారంభం లో మిర్చి కింటాకు ఇరవై మూడు వేల రూపాయలు ధర ఉంటే నేడు 12 వేల రూపాయలు ధర కూడా మార్కెట్లో రైతులకు లభించడం లేదని అన్నారు. దేశం లో ఉభయ తెలుగు రాష్ట్రాల్లో మిర్చి సాగు ఎక్కువ ఉందని అన్నారు , వైరస్, తెగుళ్లు, నల్లి బారిన పడి దిగుబడి తగ్గింది అని మరోవైపు సగం కి ధర పడిపోయి మిర్చి రైతులు ఆత్మహత్యలు కొనసాగుతున్న కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు స్పందించడం లేదని అన్నారు, కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు సంయుక్తంగా నా ఫెడ్ మార్క్ ఫెడ్ ద్వారా మిర్చి క్వింటాళ్ల కు ఇరవై ఐదు వేల రూపాయలు ధర నిర్ణయించి కొనుగోలు చేయాలి అని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ రైతు సంఘం నాయకులు చెరుకు మల్లి కుటుంబరావు, చింత నిప్పు నరసింహారావు, యాసా వెంకటేశ్వరరావు, వీరభద్రం, సాంబయ్య, చెరుకు మల్లి పురుషోత్తం, శివ, భద్రయ్య, బాబు రైతులు పాల్గొన్నారు.

మార్కెట్ నాఫెడ్ ద్వారా క్వింటా మిర్చి 25 వేలకు కొనుగోలు చేసి రైతులను ఆదుకోవాలి ..

ప్రభుత్వం మిర్చి బోర్డును ఏర్పాటు చేయాలని కోరుతూ.. ఈనెల 18 మిరప రైతుల ధర్నాను జయప్రదం చేయండి ..

ఖమ్మం/ స్టాఫ్ రిపోర్టర్ ఫిబ్రవరి/ తల్లాడ 16 (అక్షరంన్యూస్)
తల్లాడ స్థానిక సిపిఎం ఆఫీస్ లో సిపిఎం మండల కమిటీ సమావేశం రాజబోయిన సైదులు అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశంలో పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు మాదినేని రమేష్ మాట్లాడుతూ మిరప రైతులు అనేక చీడ పీడలకు వ్యయప్రయాసులకు ప్రకృతి వైపరీత్యాలకు ఎదుర్కొని పండించిన పంటకు గిట్టుబాటు ధర లేక రైతులు ఆత్మహత్యలు చేసుకుంటున్నారని ఖమ్మం జిల్లాలో ఇప్పటికే ముక్కలు రైతులు ఆత్మహత్యలు చేసుకున్నారని అనేక మంది అప్పుల బాధతో తట్టుకోలేక మానసిక ఒత్తిడికి గురై గుండెపోటుతో మరణిస్తున్నారని అన్నారు. మరణించిన కుటుంబాలకు ప్రభుత్వం ఎక్స్గ్రేషియా ప్రకటించాలని డిమాండ్ చేశారు. ఒక్కో ఎకరానికి రెండు లక్షల యాభై

వేలకు పైగా ఖర్చు అవుతుందని సంవత్సరం దిగుబడి తగ్గింది మార్కెట్లో ధర కంటాకు 13000 మాత్రమే ఉందని ఒక్క ఎకరానికి లక్ష రూపాయలుకు పైగా నష్టం వస్తుందని అన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం వెంటనే స్పందించి మార్కెట్ నాఫెడ్ ద్వారా క్వింటా మిర్చి 25 వేలకు కొనుగోలు చేసి రైతులను ఆదుకోవాలని ప్రభుత్వం మిర్చి బోర్డును ఏర్పాటు చేయాలని కోరుతూ ఈనెల 18 తేదీన ఉదయం 9 గంటలకు ఖమ్మం గ్రైండ్ మార్కెట్ వద్ద జరిగే ధర్నాకు అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని కోరారు.

ఈ ధర్నాకు పార్టీ శ్రేణులు అందరూ కృషి చేయాలని మిరప రైతులకు మద్దతుగా ఉండాలని పిలుపునిచ్చారు ఈ కార్యక్రమంలో సత్తుపల్లి డివిజన్ కార్యదర్శి సేలం సత్యనారాయణ రెడ్డి మండల కార్యదర్శి అయినాల రామలింగేశ్వరరావు పులి కృష్ణయ్య కళ్యాణ కృష్ణయ్య సేలం పకీరమ్మ షేక్ మస్తాన్ చల్లా నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

సహజ వనరులను కాపాడుకుందాం-రిటైర్డ్ డిఎస్పి నర్సయ్య

జనగామ జిల్లా/రఘునాథపల్లి/(అక్షరం న్యూస్) ఫిబ్రవరి 16:
ప్రకృతి ప్రసాదించిన సహజ వనరులను కాపాడుకుంటూ భవిష్యత్తు తరాలను రక్షించుకోవాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని రిటైర్డ్ డీఎస్పీ దామెర నర్సయ్య అన్నారు. ఇందన పరిరక్షణపై సాక్ష్యం 2025లో భాగంగా హిందుస్తాన్ పెట్రోలియం కార్పొరేషన్ లిమిటెడ్ ఆధ్వర్యంలో రఘునాథపల్లి మండల కేంద్రంలోని హైవే సర్వీస్ రోడ్డుపై ఆదివారం భారీ ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా రిటైర్డ్ డీఎస్పీ దామెర నర్సయ్య మాట్లాడుతూ డీజిల్ తో పాటు పె ట్రోల్, గ్యాస్ పరిమితిని మించి వినియోగిస్తే భావితరాల భవిష్యతు ప్రశ్నార్థకంగా మారే అవకాశముందని అన్నారు. వాహనాల వాడకం వద్దు. నడకనే ముద్దు అనే నినాదంతో పెట్రోల్ బంకుల యాజమానులు భారీ ర్యాలీ నిర్వహించారు. కార్య క్రమంలో వై.కుమార్ గౌడ్, గాదె మహేందర్ రెడ్డి, పరుశరాములు, హరీష్, రంగు రాజు, నర్సింహులు తదితరులు పాల్గొన్నారు

డివైడర్ లు తొలిగిస్తే సమస్య పరిష్కారం కాదు... గత ప్రభుత్వం చేసిన తప్పిదాలు చేయకండి .. సిపిఎం పార్టీ డివిజన్ కార్యదర్శి వై విక్రమ్

ఖమ్మం/ స్టాఫ్ రిపోర్టర్ ఫిబ్రవరి 16 (అక్షరంన్యూస్)
సరైన శాస్త్రీయత లేకుండా కాంట్రాక్టర్ ల కోసం అనాటి ప్రభుత్వం బస్సు డిపో రోడ్ లో డివైడర్ లు కట్టి డిపో రోడ్ ను అస్తవ్యస్తంగా చేశారని, ఇప్పుడు కాంగ్రెస్ ప్రభుత్వం అయినా ప్రజల ప్రయోజనాలను దృష్టిలో ఉంచుకొని బస్సు డిపో రోడ్ ను 100 అడుగుల రోడ్ గా విస్తరణ చేయాలని సిపిఎం పార్టీ ఖమ్మం డివిజన్ కార్యదర్శి వై విక్రమ్ డిమాండ్ చేశారు. ఆదివారం పార్టీ ఖమ్మం టూ టౌన్ కమిటీ ఆధ్వర్యంలో డిపో రోడ్ ను పరిశీలన చేశారు. ఈ సందర్భంగా డిపో రోడ్ లో డివైడర్ లను తొలిగించిన రోడ్ ను పరిశీలన చేశారు. ఈ సందర్భంగా వై విక్రమ్ మాట్లాడుతూ గత కొన్ని సంవత్సరాలుగా తమ పార్టీ ఆధ్వర్యంలో ట్రాఫిక్ ను దృష్టిలో ఉంచుకుని డిపో రోడ్ ను వెడల్పు చేయాలని ఆందోళనలు చేసామని తెలిపారు. నూతన బస్టాండ్ బైపాస్ రోడ్ వైపు రావడం ఫలితంగా డిపో రోడ్ లో ట్రాఫిక్ బాగా పెరిగి వాహనదారులు తీవ్రంగా ఇబ్బంది పడుతున్నారు అని, డిపో రోడ్ లో చిన్న వెహికల్ ఆగినా ట్రాఫిక్ విపరీతంగా జామ్ అవుతుంది అని ఆందోళన వ్యక్తం చేశారు. గత ప్రభుత్వం నిధులు కేటాయించి రోడ్ వెడల్పు చేయకుండా కాంట్రాక్టర్ ల లాభాలు కోసం కేవలం

బస్సు డిపో రోడ్ వెడల్పు చేయాలి...

ఎటువంటి శాస్త్రీయత లేకుండా కేవలం డివైడర్ లు మాత్రమే కట్టి ట్రాఫిక్ సమస్యను మరింత తీవ్రతరం చేశారని విమర్శించారు. ఇప్పుడు జిల్లా మంత్రి జోక్యం చేసుకుని భవిష్యత్తు ట్రాఫిక్ దృష్టిలో ఉంచుకుని 100 అడుగుల రోడ్ గా వెడల్పు చేయాలని డిమాండ్ చేశారు. ఇప్పుడు కేవలం అధికారులు డివైడర్ లు మాత్రమే తొలిగిస్తే సమస్య పరిష్కారం కాదు అని స్పష్టం చేశారు. రోడ్ వెడల్పు చేసి ట్రాఫిక్ కు ఇబ్బంది లేకుండా చర్యలు తీసుకోవాలి అని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో పార్టీ టూ టౌన్ కార్యదర్శి బోడపట్ల సుదర్శన్, పార్టీ జిల్లా కమిటీ సభ్యులు టి.విష్ణు వర్ధన్, నాయకులు భుక్యా ఉపేంద్ర, జె వెంకన్న బాబు, ఎస్ కె హుస్సేన్, నాగేశ్వరరావు, ఏటా రాజేష్, మల్లికార్జున్ రెడ్డి, గుమ్మడి బిక్షం, వినోద్ , ఎస్ కె షఫీ, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

వినోద్ రావుని మర్యాదపూర్వకంగా కలిసిన జనసేన నాయకులు..

ఖమ్మం/ స్టాఫ్ రిపోర్టర్ తల్లాడ/ ఫిబ్రవరి 16 (అక్షరంన్యూస్)
రాష్ట్ర బిజెపి నాయకులు ఖమ్మం జిల్లా పార్లమెంట్ బిజెపి అభ్యర్థి తాండ్ర వినోద్ రావును సత్తుపల్లి సంగీతం సాయిచంద్ ఆధ్వర్యంలో జనసేన నాయకులు ఆదివారం మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా రానున్న టీచర్ ఎమ్మెల్సీ ఎలక్షన్స్ కు సంబంధించి ఓటింగ్ విధానం ఎలక్షన్ నీ ఎలా విజయవంతం చేయాలి తదుపరి అంశాలపై చర్చించారు. భారతీయ జనతా పార్టీ తరఫున పోటీ చేస్తున్న పులి సర్వోత్తమ రెడ్డి గెలుపుకి జనసేన పార్టీ తమ వంతు సహాయ సహకారాలు అందించవలసిందిగా తాండ్ర వినోద్ రావు కోరారు. బిజెపి పార్టీ అభ్యర్థి గెలుపుకు తమ వంతు సహాయ సహకారాలు అందిస్తామని జనసేన పార్టీ నాయకులు హామీ ఇచ్చారు. రానున్న ఏ ఎన్నికలలో అయినా బిజెపికి తమ తరఫున తమ పార్టీ తరఫున పూర్తి సహాయ సహకారాలు అందించి అభ్యర్థి గెలుపుకు కృషి చేస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో సత్తుపల్లి నియోజకవర్గ నాయకులు సంగీతం సాయిచంద్, జనసేన పార్టీ ఇంచార్జ్ బండి నరేష్, అధ్యక్షులు శివాజీ మిరియాల, జనరల్ సెక్రెటరీ కొమ్మ గిరి శరత్, మండల అధ్యక్షులు అప్పారావు, సత్తుపల్లి మండల సెక్రెటరీ నాగబాబు జనసేన కార్యకర్తల తదితరులు పాల్గొన్నారు.

పులిపాటి నగర్ - 1 నుండి సాయి నగర్ వరకు ఉన్న డ్రైనేజ్ సమస్యలపై డాక్టర్ తుమ్మల యుగంధర్ కి వినతి.

ఖమ్మం/ స్టాఫ్ రిపోర్టర్ ఫిబ్రవరి 16 (అక్షరంన్యూస్)
ఖమ్మం నగరం మమత హాస్పిటల్ రోడ్డు పులిపాటి నగర్ – 1 నుండి సాయి నగర్ వరకు ఈ మధ్యకాలంలో 25 లక్షలు పెట్టి సీసీ రోడ్డు వేసినందుకు మంత్రి తుమ్మలకు కి 200 కుటుంబాల ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు . అలాగే ఈ ప్రాంతంలో డ్రైనేజ్ సమస్య ఉందని దాని నుండి వచ్చే దుర్వాసన వస్తుందని ఆ ప్రాంతంలో నివసించే 200 కుటుంబాల భరించలేకపోతున్నాయని , పక్కనే ఉన్న హాస్టల్ పిల్లలు కూడా ఇబ్బందులు పడుతున్న విషం పై మంత్రి తుమ్మల కి విన్నవించగా వెంటనే స్పందించి సుమారుగా 15 లక్షలు విలువతో కూడిన మోడ్రన్ డ్రైనేజ్ నిర్మించడానికి శంకుస్థాపన చేస్తానని మాట ఇచ్చి వివరణ కోసం వారి కుమారుడు అయినా డాక్టర్ తుమ్మల యుగంధర్ పంపించినందుకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు . ఈ సందర్భంగా వారిని పూల బొకేతో ఆహ్వానించి సన్మానించి ఆ ప్రాంతములో నెలకున్న సమస్యలను వివరించి చూపించి
వినతి పత్రాన్ని అందించారు .

పాలేరు, ఖమ్మం నియోజకవర్గాల్లో మంత్రి పొంగులేటి పర్యటన..

ఖమ్మం/ స్టాఫ్ రిపోర్టర్ ఫిబ్రవరి 16(అక్షరంన్యూస్)
పాలేరు/ఖమ్మం :తెలంగాణ రెవెన్యూ, గృహ నిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి పాలేరు, ఖమ్మం నియోజకవర్గాల్లో ఆదివారం పర్యటించారు. పర్యటనలో భాగంగా కూసుమంచి మండలం నాయకన్ గూడెంలో జరిగిన కందుల లక్ష్మయ్య కుమారుని వివాహానికి, కూసుమంచిలోని ఎస్ఆర్ బ్రదర్స్ ఫంక్షన్ హాల్లో పార్తబోయిన లక్ష్మయ్య కుమారుని వివాహానికి హాజరయ్యారు. నూతన వధూవరులను ఆశీర్వదించి పట్టు వస్త్రాలను కానుకగా సమర్పించారు. నేలకొండపల్లి మండలం అనాసాగరంలో జరిగిన తాటికొండ శ్రీనివాసరావు కుమారుని అన్నప్రాసన వేడుకకు, ఖమ్మం రూరల్ మండలంలోని గుర్రాలపాడులో జరిగిన బుర్ర ఉపేందర్ కుమారుని అన్నప్రాసన వేడుకకు హాజరయ్యారు. చిన్నారులను ఆశీర్వదించారు. రెడ్డిపల్లిలో టెంకటి శ్రీనివాసరావు కుమారుని వివాహానికి, రఘునాథపాలెం మండలం పుటాని తండా గ్రామంలో జరిగిన మూడ్ బాలాజీ కుమార్తె వివాహ రిసెప్షన్ వేడుకకు హాజరయ్యారు. నూతన వధూవరులను ఆశీర్వదించి పట్టు వస్త్రాలను కానుకగా సమర్పించారు. నిండు నూరేళ్ళు చల్లగా ఉండాలని ఆకాంక్షించారు.

ఎమ్మెల్సీ కవిత ను మర్యాదపూర్వకంగా కలిసిన మాజీ ఎమ్మెల్యే చంద్రావతి..

ఖమ్మం/స్టాఫ్ రిపోర్టర్ ఫిబ్రవరి/ వైరా 16 (అక్షరంన్యూస్)
వైరా మాజీ ఎమ్మెల్యే, తెలంగాణ పబ్లిక్ సర్వీస్ కమిషన్ మాజీ సభ్యురాలు డాక్టర్ బాణోత్ చంద్రావతి ఆదివారం ఎమ్మెల్సీ, తెలంగాణ జాగృతి ఫౌండర్ కల్వకుంట్ల కవితను మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ కవిత మాట్లాడుతూ... ఖమ్మం జిల్లాలో బిఆర్ఎస్ పార్టీ అభివృద్ధి కోసం ప్రతి ఒక్కరూ శక్తి వంచన లేకుండా కృషి చేయాలని తెలిపారు. కాంగ్రెస్ పార్టీ ఏడాది ప్రజా వ్యతిరేక పాలనపై ప్రజల్లో అవగాహన కల్పించి, సంక్షేమ పథకాల కొనసాగింపులో కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేస్తున్న తప్పుడు విధానాలు, రైతు రుణమాఫీ, రైతుబంధు లాంటి కీలక పథకాలను అమలు చేయడంలో చేస్తున్న నిర్లక్ష్యం గురించి ప్రజలకు అవగాహన కల్పించాలని తెలిపారు. తాజాగా కులగణన పేరుతో రాష్ట్ర ప్రజలను, ముఖ్యంగా బీసీలను మరో మోసం చేయడం కాంగ్రెస్ పార్టీ పనితీరుకు అద్దం పడుతుందని కవిత అన్నారు. ఈ సందర్భంగా డా బాణోత్ చంద్రావతి ఎమ్మెల్సీ కవితకు అభినందనలు తెలిపారు.

రెచ్చిపోయిన మట్టి మాఫియా విలేకరిపై దాడి

రామగిరి, (పెద్దపల్లి జిల్లా) ఫిబ్రవరి 16 అక్షరం న్యూస్:
మట్టి మాఫియా రెచ్చిపోయింది. అక్రమ మట్టి రవాణాను వెలుగులోకి తెచ్చిన విలేకరి పై దాడికి తెగబడింది. నానా దూర్బాషాలాడుతూ విలేకరిపై దాడికి దిగిన ఘటన ఆదివారం బేగంపేట గ్రామంలో జరిగింది. వివరాల్లోకి వెళ్తే అక్రమంగా చెరువు మట్టి తరలిస్తున్నారన్న సమాచారం అందుకున్న ది క్రైం న్యూస్ దినపత్రిక విలేఖరి పోలు.మధుకర్ బేగంపేట గ్రామంలోని పెద్దమ్మ తల్లి ది వద్దకు చేరుకొని, మట్టిని తరలిస్తున్న వాహనాల సంబంధించిన సమాచారాన్ని సేకరించి, అధికారుల దృష్టికి తీసుకెళ్ళే ప్రయత్నం చేయగా, విషయం తెలుసుకున్న మట్టి మాఫియా కు చెందిన బేతి.కనకయ్య, దాడికి దిగబడినట్లు తెలిసింది. ప్రభుత్వ సెలవు దినమైన ఆదివారం రోజునీ, మట్టి మాఫియా తనకు అనుకూల రోజుగా మలుచుకుని, యదేచ్ఛగా అక్రమ మట్టి తరలింపు జరుపుతున్నారనే నమ్మదగిన సమాచారంతో, వాస్తవలను అధికారుల దృష్టికి తీసుకెళ్లి అక్రమ రవాణా అరికట్టాలని విధులు నిర్వహించిన విలేఖరి పై జరిగిన దాడితో, మట్టి మాఫియా ఏ స్థాయిలో తన పోకడను కొనసాగిస్తుందో అవగతం అవుతున్న, సంబంధిత అధికార యంత్రాంగం తన స్థాయిలో పని చేయకపోవడం వల్లే అక్రమ మట్టి రవాణా మాఫియా దాడులకు దిగే స్థాయిలో పాతుకపోయిందని పలువురు తమ అభిప్రాయాన్ని వ్యక్తం చేస్తున్నారు. ఏది ఏమైనా విలేకరిపై దాడి చేసిన వ్యక్తిని చట్టపరంగా కఠినంగా శిక్షించాలని పలు ప్రజా సంఘాలు, వివిధ రాజకీయ పార్టీ నేతలు, ప్రతినిధులు, విద్యావంతులు విజ్ఞప్తి చేస్తున్నారు.

బాల్య మిత్రునికి ఆర్థిక చేయుత

కల్పించిన జడ్పిహెచ్ఎస్ మాన్ దొడ్డి పదవ తరగతి (2007-2008) మిత్ర బృందం

లక్ష్మణ్ ఇంటికీ వెళ్లి ఆర్థిక సాయం అందించారు

గద్వాల్ జిల్లా/అయిజ మండలం/ఫిబ్రవరి16/అక్షరం న్యూస్:
-మండల పరిధిలోరాజోలి మండలము మాన్ దొడ్డి గ్రామానికి చెందిన లక్ష్మణ్ వయస్సు 32 సంవత్సరాలు గత నెల రోజుల నుండి పక్షవాతంతో బాధపడుతున్నాడు.లక్ష్మణ్ కు ఒక కొడుకు ఒక కూతురు సంతానం కలదు.ఆదివారం నా వాళ్ళ కుటుంబ సభ్యులను కలిసి ఆరోగ్య యోగక్షేమాలు తెలుసుకొని 10%స్త% బ్యాచ్ తరపున 21,500/ రూపాయలు తన యొక్క కుటుంబం అవసరాలకు మరియు మందులకు అందజేయడం జరిగింది.చాలా నిరుపేద కుటుంబం కూలీ పని చేసుకుని జీవనం సాగించేవాడు పక్షవాతం దరిచేరి నందున కుటుంబ పోషణ భారమైనది. అని వారు అన్నారు..

సుభాబుల్ జమాయిల్ ధరను స్థిరకరించండి

అఖిలపక్షం డిమాండ్..

ఖమ్మం/ స్టాఫ్ రిపోర్టర్ ఫిబ్రవరి 16 (అక్షరంన్యూస్)
ఖమ్మం: సుభాబుల్ జమాయిల్ ధరల ను స్థిరకరించాలని అఖిలపక్ష రైతు సంఘా ల నాయకులు డిమాండ్ చేశారు. అఖిలపక్ష రైతు సంఘాల సమావేశం ఆదివారం ఖమ్మం సిపిఐ కార్యాలయం లో జరిగింది. సమావేశంలో పాల్గొన్న రైతు సంఘాల నాయకులు మాట్లాడుతూ రైతుల వద్దనుంచి సుభాబుల్ జమాయిల్ కొనుగోలు విషయం లో సిండికేట్ గా మారి రైతులను తీవ్రంగా నష్టపరస్తున్నారని ఆరోపించారు. అటవీ. ప్రభుత్వం వద్దనుంచి టన్ను 17000 లకు కొనుగోలు చేస్తున్నారని ఇతర దేశాలనుంచి రు 18000 లకు దిగుమతి చేసుకుంటున్నారని రైతుల వద్దనుంచి కేవలం రు 10500లకు మాత్రమే కొనుగోలు చేస్తున్నరని తెలిపారు. ఇప్పుడు ఇంకో 300 తగ్గించారని ఆవేదన వ్యక్తం చేశారు. కంపినిలూ సిండికేట్ గా మారి దోపిడీకి పాల్పడుతున్నారని ఆరోపించారు ప్రభుత్వం సుభాబుల్ జమాయిల్ ధరల తగ్గింపు పై తగు చర్యలు తీసుకోవాలని రైతు సంఘాల నాయకులు కోరారు. ఇదే పరిస్థితి కొనసాగితే ఆందోళన తప్పదని హెచ్చరించారు. ఈ సమావేశం లో రైతు సంఘాల నాయకులు భాగం హేమంత రావు దొండపాటి రమేష్ కొండపర్తి గోవిందరావు అడపా రామకోటయ్య సామినేని హరిప్రసాద్ మలీదు నాగేశ్వరావు చావా కిరణ్ వేముల పల్లి సుధీర్ వట్టికొండ శ్రీను తదితరులు పాల్గొన్నారు. ఈ నెల 19వ తేదీన సమావేశమై కార్యాచరణ ప్రకటించాలని నిర్ణయించారు.

అమెరికా ఉత్పత్తులపై భారత్ ఎంత సుంకం విధిస్తుందో మేమూ అంతే వేస్తాం

ప్రెసిడెంట్ ట్రంప్ ఎప్పుడూ మాగా (మేక్ అమెరికా గ్రేట్ ఎగైన్) గురించి మాట్లాడుతుంటారు. మేం మా దేశంలో 'వికసిత్ భారత్' లక్ష్యంతో పనిచేస్తున్నాం. దాన్ని.. 'మేక్ ఇండియా గ్రేట్ ఎగైన్' అనొచ్చు. రెండూ (మాగాంమిగా) కలిస్తే.. అది సౌభాగ్యానికి మెగా భాగస్వామ్యం అవుతుంది.'మీ ఇద్దరిలో బాగా బేరసారాలు చేయగలిగేది ఎవరు?' అని విలేకరులు అడిగిన ప్రశ్నకు.. ఆ విషయంలో మోదీనే తనకంటే చాలా మెరుగని, ఆయనకు అసలు పోటీయే లేదని ట్రంప్ చెప్పారు.భారత ప్రధాని నరేంద్రమోదీని గొప్ప మిత్రుడిగా అభివర్ణించినా.. ఆత్మీయ ఆలింగనాలు, సుదీర్ఘ కరచాలనాలతో ఆహ్వానించినా.. సుంకాల విషయంలో మాత్రం తగ్గేదే లేదని అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ తేల్చిచెప్పేశారు! 'కంటికి కన్ను.. పంటికి పన్ను' అన్న సామెత చందంగా.. తమ దేశ ఉత్పత్తులపై అధిక సుంకాలు విధించే దేశాలపై తామూ అధిక పన్నులు విధిస్తామని స్పష్టం చేశారు. "అది ఇండియా కానివ్వండి, మరే దేశమైనా కానివ్వండి.. మా ఉత్పత్తులపై తక్కువ సుంకాలు విధిస్తే మేమూ అలాగే విధిస్తాం. భారత్ ఎలా వసూలు చేస్తే.. మేమూ అలాగే వసూలు చేస్తాం" అని సాక్షాత్తూ ప్రధాని నరేంద్ర మోదీ సాక్షిగా.. ఆయన పక్కనే నిలబడి.. సంయుక్త పత్రికా సమావేశంలో ఎలాంటి శషభిషలూ లేకుండా నిర్మొహమాటంగా ప్రకటించారు. తనకన్నా మోదీనే మెరుగైన బేరగాడని వ్యాఖ్యానించారు. త్వరలోనే భారీ వాణిజ్య ఒప్పందాన్ని కుదుర్చుకునేందుకు రెండు దేశాలూ ఎదురుచూస్తున్నాయన్న ట్రంప్.. అమెరికాకు చెందిన కొన్ని ఉత్పత్తులపై భారత్ విధిస్తున్న సుంకాలు అన్యాయంగా ఉన్నాయని వ్యాఖ్యానించారు.కాకపోతే.. భారతదేశంతో పోలిస్తే చైనా, యూరోపియన్ యూనియన్‌తో వాణిజ్యసంబంధాలు చాలా క్లిష్టంగా ఉంటాయని ఆయన పేర్కొన్నారు. భారత్‌తో తన తొలి హయాంలో జరిపిన చర్చల వల్ల సుంకాలు తగ్గలేదని.. అందుకే ఈసారి పరస్పర సుంకాల విధానాన్ని అనుసరించాలని నిర్ణయించినట్టు తెలిపారు. మోదీతో భేటీ కావడానికి కొన్ని గంటల ముందు ఆయన ఈ పరస్పర సుంకాలకు సంబంధించిన ఉత్తర్వుపై సంతకం చేశారు. ఆ సమయానికే.. స్పేస్‌ఎక్స్ చీఫ్ మస్క్ ప్రధాని మోదీతో భేటీ అయిన నేపథ్యంలో విలేకరులు ట్రంప్‌ను మస్క్-మోదీ భేటీ గురించి అడిగారు. అప్పుడు కూడా ట్రంప్ భారత్ అధిక సుంకాల గురించి ప్రస్తావించడం గమనార్హం. ఆ తర్వాత కొన్నిగంటలకు (భారత కాలమానం ప్రకారం శుక్రవారం తెల్లవారుజామున 3 గంటల సమయంలో) ప్రధాని మోదీ శ్వేతసౌధానికి చేరుకుని ట్రంప్‌ను కలిశారు. తన చిరకాల మిత్రుడైన మోదీకి ట్రంప్ ఆత్మీయ స్వాగతం పలికారు. సుదీర్ఘ కరచాలనం.. గాఢ ఆలింగనంతో ఓవల్ ఆఫీసులోకి తీసుకెళ్లారు. మోదీని గొప్ప స్నేహితుడిగా, అద్భుతమైన వ్యక్తిగా అభివర్ణిస్తూ.. తన సిబ్బందికి పరిచయం చేశారు. మళ్లీ మోదీవైపు తిరిగి.. "మేం మిమ్మల్ని మిస్ అయ్యాం.. చాలా మిస్ అయ్యాం" అన్నారు. మోదీ కూడా.. ట్రంప్‌ను మళ్లీ కలిసినందుకు సంతోషం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా మోదీకి ట్రంప్ 'అవర్ జర్నీ టుగెదర్' పేరిట.. తమ ఇద్దరి ఫొటోలతో కూడిన పుస్తకాన్ని బహుమతిగా ఇచ్చారు. దానిపై "మిస్టర్ ప్రైమ్ మినిస్టర్, యు ఆర్ గ్రేట్ (మీరు చాలా గొప్ప)' అని రాసి సంతకం పెట్టారు. ట్రంప్ మొదటిసారి అమెరికా అధ్యక్షుడిగా ఉన్న సమయంలో మోదీ అక్కడ పర్యటించినప్పటి ఫొటోలు, ట్రంప్ భారత్‌కు వచ్చినప్పుడు ఇక్కడ మోదీతో కలిసి పలు కార్యక్రమాల్లో పాల్గొన్న ఫొటోలూ అందులో ఉన్నాయి.కుశలప్రశ్నలు, పరస్పర పొగడ్తల అనంతరం.. ఇరువురు నేతలూ వాణిజ్యం, దౌత్యం, రక్షణ, ఇంధన భద్రత, హెచ్1బీ వీసాలు, వలస విధానం, కృత్రిమ మేధ, నవకల్పనలు, తదుపరి తరం టెక్నాలజీలు సహా పలు రంగాలకు సంబంధించిన కీలక అంశాలపై విస్తృతంగా చర్చలు జరిపారు. ఇరు దేశాల ప్రయోజనాలతో ముడిపడి ఉన్న పలు అంతర్జాతీయ అంశాలు కూడా వారి భేటీలో ప్రస్తావనకు వచ్చాయి. అనంతరం వైట్‌హౌసలోని ఈస్ట్ రూమ్‌లో నిర్వహించిన 44 నిమిషాల సంయుక్త పత్రికా సమావేశంలో ఇద్దరు నేతలూ మాట్లాడారు. భేటీలో తాము తీసుకున్న పలు నిర్ణయాల గురించి వెల్లడిస్తూ సంయుక్త ప్రకటన చేశారు. 2030 నాటికి ఇరు దేశాల మధ్య 500 బిలియన్ డాలర్ల వాణిజ్యమే లక్ష్యంగా 'మిషన్ 500' ప్రకటించారు. 'యూఎస-ఇండియా 123 పౌర అణు ఒప్పందం' అమలుకు కట్టుబడి ఉన్నామని ఇరువురు నేతలూ వెల్లడించారు. అమెరికా, ఇండియాల మధ్య

అంతరిక్ష రంగంలో సహకారానికి సంబంధించి 2025 మార్గదర్శిగా నిలవబోతో ందని.. అంతర్జాతీయ అంతరిక్ష కేంద్రానికి తొలి భారతీయ వ్యోమగామిని పంపడానికి నాసా-ఇస్రో కలిసి పనిచేస్తాయని వెల్లడిం చారు. అంతరిక్ష పరిశోధనల్లో ఇరు దేశాలూ సహకారాన్ని మరింత పెంపొందించుకోవాలని నిర్ణయించు కున్నట్టు తెలిపారు. డిఫెన్స్, ఏఐ, క్వాంటమ్, బయోటెక్నాలజీ, స్పేస్ తదితర రంగాలకు సంబంధించి కీలకమైన, అత్యంత అధునాతన పరిజ్ఞానాలపై కలిసి పని చేసేలా.. 'ట్రాన్స్‌ఫార్మింగ్ ద రిలేషన్‌షిప యుటిలైజింగ్ స్ట్రాటజిక్ టెక్నాలజీ (ట్రస్ట్)' అనే కార్యక్రమాన్ని ప్రకటించారు. ఇండో-పసిఫిక్ ప్రాంతంలో భద్రత సహకారాన్ని పెంపొందించుకోవాలనే నిర్ణయానికి వచ్చారు.భారత్ అధిక సుంకాలు విధిస్తే తామూ విధిస్తామంటూ సంయుక్త పత్రికా సమావేశంలో ట్రంప్ కుండబద్దలు కొడితే.. అదే వేదికపై, ట్రంప్ సాక్షిగా.. అమెరికాలో అక్రమంగా ఉంటున్న భారతీయులను తిరిగి తీసుకోవడానికి భారత్ సిద్ధంగా ఉన్నదని మోదీ ప్రకటించారు. అమెరికాతో భారత్‌కు 50 బిలియన్ డాలర్ల వాణిజ్య లోటు ఉందని.. దాన్ని పూడ్చడానికి భారత్ అమెరికా నుంచి మరింతగా చమురు, గ్యాస్, మిలటరీ హార్డ్‌వేర్‌ను కొనుగోలు చేస్తుందని ట్రంప్ తెలిపారు. ఈమేరకు ప్రధాని మోదీ, తాను ఒక ఒప్పందానికి వచ్చామని.. దీనివల్ల భారత్‌కు అమెరికా నంబర్ వన్ ఆయిల్, గ్యాస్ సరఫరాదారుగా నిలుస్తుందని సంతోషం వ్యక్తం చేశారు. అమెరికాకు చెందిన కొన్ని ఉత్పత్తులపై సుంకాలను తగ్గించడంతోపాటు, అమెరికా వ్యవసాయ ఉత్పత్తులను అనుమతిస్తూ న్యూఢిల్లీ ఇటీవల తీసుకున్న చర్యలను కొనియాడారు. ఇరు దేశాలూ రక్షణ భాగస్వామ్యాన్ని కూడా మరింత విస్తరించుకోవాలని నిర్ణయించినట్టు తెలిపారు.

అందులో భాగంగా ఈ ఏడాది నుంచి భారతదేశానికి రక్షణ ఉత్పత్తుల విక్రయాలను వందల కోట్ల డాలర్ల మేర పెంచ ుతామని.. అంతిమంగా ఎఫ్-35 స్టెల్త్ ఫైటర్లను కూడా విక్రయి ంచేందుకు మార్గం సుగమం చేస్తున్నామని ఆయన పేర్కొన్నారు. అలాగే, మునుపెన్నడూ లేని విధంగా.. ప్రపంచవ్యాప్తంగా రాడికల్ ఇస్లామిక్ తీవ్రవాదాన్ని ఎదుర్కొనేందుకు భారత్, అమెరికా కలిసి పనిచేస్తాయని ట్రంప్ ప్రకటించారు. ప్రపంచంలోని అత్యంత దుష్టులలో ఒకడు.. 2008 నవంబరు 26న ముంబైపై జరిగిన దాడి సూత్రధారుల్లో కీలక వ్యక్తి అయిన తహవ్వుర్ రాణాను భారత్‌కు తక్షణమే అప్పగించనున న్నట్టు ట్రంప్ వెల్లడించారు."అతడు చట్టం ముందు నిలబడడానికి ఇండియాకు వెళ్తున్నాడు" అని పేర్కొన్నారు. అంతేనా.. భారత్ నుంచి వచ్చిన అభ్యర్థనల మేరకు త్వరలో మరికొంతమందిని కూడా అప్పగిస్తామని ట్రంప్ హామీ ఇచ్చారు. ఇక.. పౌర-అణు ఇంధన రంగంలో కూడా ఇరు దేశాల మధ్య సానుకూల కదలిక వచ్చిందని.. అమెరికా అణు పరిజ్ఞానాన్ని భారత మార్కెట్లలోకి ఆహ్వానించేందుకు ఇండియా తన చట్టాలను సంస్కరిస్తోందని ప్రెసిడెంట్ ట్రంప్ పేర్కొన్నారు. భారత్-చైనా సంబంధాలపై విలేకరులు అడిగిన ఒక ప్రశ్నకు.. ఇరు దేశాల మధ్య సరిహద్దు సంఘర్షణలను తాను గమనిస్తున్నట్టు చెప్పారు. అయితే, ఆ ఘర్షణను ఆపడానికి తాను ఏమైనా సాయం చేయగలిగితే ఆనందంగా చేస్తానన్నారు. చైనా, భారత్, అమెరికా, రష్యా కలిసికట్టుగా ముందుకెళ్లాలన్నది తన కోరిక అని మరో ప్రశ్నకు సమాధానంగా చెప్పారు. భారత్-మధ్యప్రాచ్యం-యూరప ఆర్థిక కారిడార్ గురించి ప్రశ్నించగా.. చరిత్రలోనే అత్యంత గొప్ప వాణిజ్య మార్గాల్లో ఒకదాన్ని నిర్మించడానికి కలిసి పనిచేయాలని నిర్ణయించినట్టు తెలిపారు.ట్రంప్‌ను మరోసారి అమెరికా అధ్యక్షుడిగా శ్వేతసౌధంలో చూడడం ఆనందంగా ఉందని ప్రధాని నరేంద్ర మోదీ హర్షం వ్యక్తం చేశారు. ఆయనకు జాతీయ (అమెరికా) ప్రయోజనాలే ముఖ్యమని, ఆయన్నుంచి తాను నేర్చుకున్నది అదేనని కొనియాడారు. ట్రంప్‌లాగానే తాను కూడా భారత దేశ ప్రయోజనాలనే అన్నింటికన్నా ముఖ్యంగా భావిస్తానని పేర్కొన్నారు. రక్షణ రంగానికి సంబంధించి రెండు దేశాలూ వచ్చే దశాబ్దకాలంపాటు పరస్పర సహకారంతో పనిచేస్తాయని.. ఇరు దేశాల మధ్య సహకార సంబంధాలు మరింత మెరుగైన ప్రపంచాన్ని నిర్మిస్తాయని ఆయన వ్యాఖ్యానించారు. ట్రంప్ తొలివిడత పాలన సమయంతో పోలిస్తే ఇప్పుడు రెట్టింపు వేగంతో కలిసి పనిచేస్తామని పేర్కొన్నారు. 2030 నాటికి ఇరు దేశాల మధ్య ద్వైపాక్షిక వాణిజ్యాన్ని రెట్టింపు చేయాలని.. అంటే 500 బిలియన్ డాలర్లకు చేర్చాలన్న ఉమ్మడి లక్ష్యాన్ని పెట్టుకున్నట్టు వెల్లడించారు. ఈమేరకు ఇరుదేశాలకూ ప్రయోజనకరంగా ఉండే ఒప్పందాన్ని రూపొందించేందుకు ఇరు దేశాల యంత్రాంగాలూ కృషి చేస్తాయని తెలిపారు. అమెరికాలో అక్రమంగా ఉంటున్న భారతీయులను వెనక్కి తీసుకోవడానికి అంగీకరిస్తున్నట్టు చెప్పారు. అయితే.. అలా అక్రమంగా ఉంటున్నవారంతా సాధారణ కుటుంబాలకు చెందినవారేనని, వారందరికీ ఎన్నో కలలు ఉంటాయని.. కొందరి మాటలు విని తప్పుదోవన అమెరికాకు వచ్చి ఉంటారని మోదీ వివరించారు.అలా మానవ అక్రమ రవాణాకు పాల్పడే వ్యవస్థను పూర్తిగా నిర్మూలించాలని.. అందుకు ఇరు దేశాలూ కలిసి పనిచేయాలని అభిప్రాయపడ్డారు (అమెరికా ఇప్పటికే అలా 104 మంది అక్రమ వలసదారులను భారత్‌కు పంపిన సంగతి తెలిసిందే. అలా పంపిస్తున్నవారికి సంకెళ్లు వేసి పంపించడంపై తీవ్ర ఆగ్రహం వ్యక్తమవుతోంది. త్వరలో మరికొందరు భారతీయులను రెండు విమానాల్లో పంపేందుకు అమెరికా సిద్ధమైంది. ఈ నేపథ్యంలో.. వారికి సంకెళ్లు వేసి పంపే విషయమై ట్రంప్-మోదీ మధ్య ఎలాంటి చర్చా జరిగినట్టు సమాచారం లేదు. సంయుక్త పత్రికా సమావేశంలో కూడా దీనిపై ఎవరూ ప్రశ్నించకపోవడం గమనార్హం). ఒక దేశంలో అక్రమంగా ప్రవేశించే వ్యక్తికి అక్కడ నివసించే హక్కు ఉండదని.. ఇది ప్రపంచంలో ఎవరికైనా వరిస్తుందని మోదీ స్పష్టం చేశారు.

అలాగే.. తహవ్వుర్ రాణాను భారత్‌కు అప్పగించాలనే నిర్ణయం తీసుకున్నందుకు ట్రంప్‌కు కృతజ్ఞతలు తెలిపారు. భారత కోర్టులు అతడికి తగిన శిక్ష విధిస్తాయని పేర్కొన్నారు. రష్యా-ఉక్రెయిన్ యుద్ధాన్ని ఆపే పరిష్కారమార్గాల దిశగా ట్రంప్ చేస్తున్న కృషికి తన మద్దతు ఉందని మోదీ పేర్కొన్నారు. "ఎందుకో.. ఈ యుద్ధం విషయంలో భారత్ తటస్థ వైఖరి అవలంబిస్తోందని ప్రపంచం అనుకుంటోంది. కానీ, వాస్తవానికి భారతదేశం ఈ యుద్ధం విషయంలో 'శాంతి' వైపు ఉంది" అని ఆయన వ్యాఖ్యానించారు. దీనిపై తాను ఇరు దేశాల నేతలనూ కలిసి మాట్లాడినట్టు చెప్పారు. గతంలో తాను పుతిన్‌ను కలిసినప్పుడు..

వారెవ్వా ఆడాళ్లా మజాకా..? మందు తాగే మహిళలు ఈ రాష్ట్రంలోనే ఎక్కువట.. ఆసక్తికరమైన సర్వే

ఆడ మగా తేడా లేకుండా ఎక్కువగా మద్యం సేవిస్తున్నారనే విషయం గురించి మీరు ఎప్పుడైనా చర్చించి ఉండకపోవచ్చు..కానీ, ఇలాంటి ప్రశ్నలకు సమాధానాలు ఒక సర్వే ద్వారా వెలువడ్డాయి. కేంద్ర ఆరోగ్య మరియు కుటుంబ సంక్షేమ మంత్రిత్వ శాఖ ఇటీవల నిర్వహించిన సర్వే ద్వారా ఈ ప్రశ్నకు సమాధానం వెల్లడించింది. ఆ సర్వే రిపోర్ట్ ఇప్పుడు అందరిని ఆశ్చర్యానికి గురిచేస్తుంది. ఆ సర్వే పూర్తి వివరాల్లోకి వెళితే.. దేశంలో ఏ రాష్ట్రం అత్యధికంగా మద్యం వినియోగిస్తుందో మీరు ఎప్పుడైనా ఆలోచించారా? ఏ రాష్ట్రంలో ఆడ మగా తేడా లేకుండా ఎక్కువగా మద్యం సేవిస్తున్నారనే విషయం గురించి మీరు ఎప్పుడైనా చర్చించి ఉండకపోవచ్చు..కానీ, ఇలాంటి ప్రశ్నలకు సమాధానాలు ఒక సర్వే ద్వారా వెలువడ్డాయి. కేంద్ర ఆరోగ్య మరియు కుటుంబ సంక్షేమ మంత్రిత్వ శాఖ ఇటీవల నిర్వహించిన సర్వే ద్వారా ఈ ప్రశ్నకు సమాధానం వెల్లడించింది. ఆ సర్వే రిపోర్ట్ ఇప్పుడు అందరిని ఆశ్చర్యానికి గురిచేస్తుంది. ఆ సర్వే పూర్తి వివరాల్లోకి వెళితే..

కేంద్ర ఆరోగ్య, కుటుంబ సంక్షేమ మంత్రిత్వ శాఖ ఇటీవల నిర్వహించిన సర్వేలో భారతదేశంలోని ఈశాన్య ప్రావిన్స్ రాష్ట్రాలు ఈ జాబితాలో అగ్రస్థానంలో ఉన్నాయని వెల్లడైంది. సర్వే ప్రకారం, ఇక్కడి మహిళలు ఎక్కువగా మద్యం సేవిస్తున్నారు.

పరస్పర పన్నుతో నష్టమే!

ద్వైపాక్షిక వాణిజ్యాన్ని 2030 నాటికి 50,000 కోట్ల డాలర్లకు పెంచాలని అమెరికా, భారత్ నిర్ణయించిన నేపథ్యంలో ఆ భారీ నిర్ణయం భారత్‌పై ఎటువంటి ప్రభావం చూపనుంది అన్నది ఇప్పుడు మిలియన్ డాలర్ల ప్రశ్నగా మారింది. ఈ నిర్ణయం అనుకూలమా? ప్రతికూలమా? అనే అంశంపై పలు విశ్లేషణలు వెలువడుతున్నాయి. అయితే, అసలు రెండు దేశాల మధ్య వాణిజ్యం ఏ స్థాయిలో ఉందో ముందు తెలుసుకోవటం అవసరం. 2023లో సరుకులు, సేవలకు సంబంధించి అమెరికా-భారత్ ద్వైపాక్షిక వాణిజ్యం 19,008 కోట్ల డాలర్లుగా నమోదైంది. దీంట్లో సరుకుల వాటా 12,389 కోట్ల డాలర్లు కాగా, సేవల వాటా 6,619 కోట్ల డాలర్లు. ఆ ఏడాది అమెరికాకు భారత్ నుంచి ఎగుమతి అయిన సరుకుల విలువ 8,377 కోట్ల డాలర్లు, దిగుమతుల విలువ 4,012 కోట్ల డాలర్లు. సేవల విషయానికొస్తే.. ఎగుమతుల విలువ 3,633 కోట్ల డాలర్లు. దిగుమతులు 2,986 కోట్ల డాలర్లు. సరుకులైనా, సేవలైనా భారత్ నుంచి అమెరికాకు ఎగుమతులే ఎక్కువగా ఉన్నాయి. దిగుమతులు తక్కువ. ఇది భారత్‌కు అనుకూలమైన పరిస్థితి. గత ఏడాది కూడా ఇదే పరిస్థితి పునరావృతమైంది. ఇరుదేశాల వాణిజ్యం 13,000 కోట్ల డాలర్లకు పెరగగా.. 4500 కోట్ల డాలర్ల మేర భారత్‌కే అనుకూలంగా వాణిజ్యలోటు (ట్రేడ్‌గ్యాప్) ఉంది. అయితే, ప్రస్తుతం ఈ పరిస్థితి మారే సూచనలు కనిపిస్తున్నాయి. కారణం, ట్రంప్ ప్రకటించిన పరస్పర పన్నులే (రెసిప్రోకల్ ట్యాక్స్). ప్రస్తుతం అమెరికా ఉత్పత్తులపై (దిగుమతుల మీద) భారత్ సగటున 9.5 శాతం పన్ను విధిస్తుంటే.. భారత్ ఉత్పత్తుల మీద అమెరికా సగటున 3 శాతమే విధిస్తోంది. అంటే, దాదాపు ఆరున్నర శాతం పన్ను భారత్ అధికంగా విధిస్తోంది. పరస్పర పన్ను విధానం అమలులోకి వస్తే.. ఇకపై ఈ రెండూ సమానం అవుతాయి. ఇది రెండు రకాలు.. భారత ఉత్పత్తుల మీద అమెరికా పన్ను భారం పెరగవచ్చు లేదా అమెరికా ఉత్పత్తుల మీద భారత్ సుంకాలు తగ్గవచ్చు. దీని ప్రభావం భారత్‌కు చెందిన ఆటోమొబైల్, టెక్స్‌టైల్ పరిశ్రమల మీద తీవ్రంగా ఉంటుందని మార్కెట్ నిపుణులు అంచనా వేస్తున్నారు. ఉదాహరణకు, అమెరికా ఆటోమొబైల్స్ మీద వాటి ఇంజిన్ సామర్థ్యం, విడిభాగాలా లేక పూర్తి వాహనమా అన్న ప్రాతిపదికల ఆధారంగా భారత్ 205 శాతం నుంచి 50 శాతం వరకూ పన్ను విధిస్తోంది. అమెరికాలో తయారయ్యే హార్లీ డేవిడ్‌సన్ బైకుల మీద భారత్ భారీస్థాయిలో పన్ను వేస్తోన్న అంశాన్ని ట్రంప్ గతంలో కూడా ఓసారి లేవనెత్తారు. కేంద్ర ఆర్థికమంత్రి నిర్మలా సీతారామన్ ఇటీవల ప్రవేశపెట్టిన బడ్జెట్‌లో విదేశాల నుంచి దిగుమతి అయ్యే ప్రీమియం బైకుల మీద సుంకాలను కొంత తగ్గించారు.

రోబోటిక్స్ గాటు వేయదు.. లేటు చేయదు..

ఒకప్పుడు ఆపరేషన్ అంటే కత్తులు, కటార్లతో పెద్ద కోతలు పెట్టి మరీ చేయాల్సి వచ్చేది. సర్జరీ అవసరమైన చోట ఆ శరీర భాగంపై కోతపెట్టి లోపలి అవయవాలను సరిచేసే వాళ్లు. కానీ, అధునాతన వైద్యరంగం సంక్లిష్టత లేని సర్జరీలను ఆవిష్కరిస్తున్నది. ఈ క్రమంలో వచ్చిందే లాపరోస్కోపిక్ సర్జరీ. ఇప్పుడు దీనికన్నా ఆధునికమైన రోబోటిక్ సర్జరీలు వచ్చేశాయి. కిడ్నీలకు (మూత్రపిండాలు) సంబంధించిన సమస్యల్లో కూడా రోబోలు చకచకా సర్జరీలు చేసేస్తున్నాయి. అంతే కాదు ఆపరేషన్ చేసేది రోబోనే అయినప్పటికీ అంతా డాక్టర్ నియంత్ర ణలోనే జరిగిపోతుంది. పైగా రోబోటిక్ సర్జరీలు చాలా కచ్చితత్వంతో, అతి తక్కువ రక్తస్రావంతో అయిపోతాయి. ఈ నేపథ్యంలో కిడ్నీ సమస్యల్లో సర్జరీల పనితీరు గురించి తెలుసుకుందాం.

లాపరోస్కోపిక్ సర్జరీ..

లాపరోస్కోపీ అందుబాటులోకి వచ్చిన తర్వాత శరీరానికి కోతల బాధ తప్పింది. కత్తుల గాట్లు లేకుండా చిన్న చిన్న రంధ్రాలతో లోపలికి కెమెరా, లాపరోస్కోపిక్ పరికరాన్ని పంపి సర్జరీ చేయవచ్చు. లోపలి అవయవాలను తెర మీద స్పష్టంగా చూస్తూ సర్జరీ చేయవచ్చు. లాపరోస్కోపిక్ పరికరం 2డి విజన్‌ను కలిగి ఉంటుంది. అందువల్ల లోపలి అవయవాలను 2 డైమెన్షనల్‌గా చూపిస్తుంది. కోత ఉండదు. కేవలం ఒక్క సెంటీమీటర్ రంధ్రం పెడితే చాలు. ఇలాంటి రంధ్రాలు మూడు నాలుగు చేస్తారు. పెద్ద గాట్లు ఏమీ ఉండవు కాబట్టి ఆపరేషన్ సమయంలో జరిగే రక్తం నష్టం చాలా తక్కువగా ఉంటుంది. లాపరోస్కోపీ ద్వారా ఆపరేషన్ చేయించుకుంటే హాస్పిటల్లో మూడు నాలుగు రోజులుంటే చాలు.ఆ తర్వాత తొందరగా కోలుకుంటారు. అయితే, కొన్ని ప్రొసీజర్లను లాపరోస్కోపీలో చేయడం చాలా కష్టం. ఉదాహరణకు రీకన్‌స్ట్రక్టివ్ ప్రొసీజర్లను లాపరోస్కోపీ ద్వారా చేయడం కష్టం. మూత్రనాళం బ్లాక్ అయినప్పుడు దాన్ని కత్తిరించి అడ్డు తీసేసి మళ్లీ కలపాల్సి ఉంటుంది. అయితే, లాపరోస్కోపీలో కుట్లు వేయడం కష్టం అవుతుంది. ఇలాంటప్పుడు ఓపెన్ చేసి సర్జరీ చేయాల్సి వచ్చేది. అదేవిధంగా కిడ్నీలో ట్యూమర్ ఉంటే కణితి వరకే తీసేసి మిగిలింది కుట్లు వేయాలి. ఇది లాపరోస్కోపీతో కష్టం. దీనికి ఎంతో నైపుణ్యం అవసరం. ఎంతో అనుభవం కావాలి. స్థూలకాయం ఉన్నవాళ్లలో కూడా ఆపరేషన్ లాపరోస్కోపీతో కష్టమవుతుంది.

రోబోటిక్ సర్జరీ..

రోబోతో చేసే సర్జరీకి డాక్టర్ చేతులు అవసరం లేదు. రోబో చేతులతోనే సర్జరీ చేయిస్తారు. తెరమీద లోపలి అవయవాలను చూస్తూ రోబో పరికరాన్ని ఎటువైపు ఎలా తిప్పాలనేది డాక్టర్ కంట్రోల్ చేస్తుంటారు. అందుకు అనుగుణంగా రోబో చేతులు చకచకా ఆపరేషన్ చేసేస్తుంటాయి. రోబోటిక్ సర్జరీకి కూడా పెద్ద కోత పెట్టాల్సిన అవసరం లేదు. దీనికి కూడా లాపరోస్కోపీ లాగానే ఒక్క సెంటీమీటర్ రంధ్రాలు మూడు నాలుగు వేయాలి. రోబోటిక్ సర్జరీ చేయడానికి పెద్దగా స్కిల్స్ అవసరం లేదు. టెక్నాలజీ తెలిసి, కొద్దిగా అనుభవం ఉంటే చాలు. లాపరోస్కోపీ ద్వారా చేయలేని సర్జరీలను రోబోతో చేయొచ్చు.రోబో యంత్రానికి 3డి విజన్ ఉంటుంది. అందుకే లోపలి అవయవాలను 3 డైమెన్షనల్‌గా చూడవచ్చు. ఓపెన్ సర్జరీలో డాక్టర్ తన చేతులతో చేసినట్టు ఇక్కడ రోబో చేతులతో చేయించవచ్చు. మన చేతులను గుండ్రంగా తిప్పగలిగినట్టుగానే రోబో చేయిని కూడా 360 డిగ్రీలలో తిప్పవచ్చు. ఒకరకంగా చెప్పాలంటే మనుషుల చేయి కన్నా కూడా బెటర్. అప్పుడప్పుడు చేయి వణికి అటు ఇటు కదిలిపోవచ్చు. కానీ, రోబో చేయి వణకదు. లాపరోస్కోపీలో అయితే ఒకరు కెమెరా పట్టుకుని ఉండాలి. ఇందులో రోబో యంత్రానికే కెమెరా అమర్చి ఉంటుంది. లోతుగా ఉండే భాగాలకు చేసినప్పుడు కూడా సర్జరీ సులువు అవుతుంది. స్థూలకాయులకు కూడా చాలా సులువుగా కిడ్నీ సర్జరీలను చేయొచ్చు.

బ్లాడర్ క్యాన్సర్..

మూత్రాశయంలో (బ్లాడర్) క్యాన్సర్ ఉన్నప్పుడు దాన్ని సర్జరీ ద్వారా తీసేయాల్సి వస్తుంది. ఇలా బ్లాడర్‌ను తొలగించినప్పుడు రకరకాల పద్ధతుల ద్వారా బ్లాడర్ లాంటి నిర్మాణాన్ని తయారుచేస్తారు. ఈ సర్జరీకి రోబోటిక్స్ బాగా ఉపయోగపడుతుంది. బ్లాడర్‌ను తీసేసిన తర్వాత మూత్రనాళాన్ని పేగుకు కలుపుతారు. కొన్నిసార్లు పేగులోపలే ఒక సంచిలాంటి నిర్మాణాన్ని అమరుస్తారు. ఇది బ్లాడర్ లాగా పనిచేస్తుంది. అయితే, ఇలాంటప్పుడు మూడు నాలుగు గంటలకోసారి పైపు ద్వారా మూత్రాన్ని బయటికి తీయాలి. కొందరికి మూత్రనాళాన్ని పేగుకు కలిపిన తర్వాత శరీరం బయట స్టోమా లాగా సంచిని ఏర్పాటుచేస్తారు. మరో పద్ధతి పేగుతోనే కొత్త బ్లాడర్‌ను తయారుచేయడం



ఓపెన్‌తో చిక్కులు..

ఓపెన్ సర్జరీ విధానంలో కిడ్నీలు, ఇతర మూత్రవ్యవస్థ అవయవాలను చూడాలంటే కూడా పెద్ద కోత తప్పనిసరి. ఇందుకోసం 15 నుంచి 20 సెం.మీ. కోత పెట్టాల్సి వచ్చేది. అందువల్ల నొప్పి తీవ్రం గా ఉండేది. నొప్పి తగ్గడానికి పెయిన్ కిల్లర్లు ఇచ్చేవాళ్లు. ఈ మాత్రల వల్ల దుష్ఫలితాలు ఎదురయ్యే ప్రమాదం ఉండేది. పైగా కోత పెట్టి ఓపెన్ చేస్తారు కాబట్టి శస్త్రచికిత్స సమయంలో రక్తం ఎక్కువగా పోతు ంది. దీంతో రోగి కోలుకోవడానికి ఎక్కువ కాలం పట్టేది. హాస్పిటల్‌లోనే 10 రోజులు ఉండాల్సి వచ్చేది. కోలుకోవడానికి 15 నుంచి 20 రోజుల సమయం పట్టేది. ఆపరేషన్ సమయంలో పెట్టిన గాటు గాయంగా మారే ప్రమాదమూ ఉండేది. ఇది తొందరగా మానకపోతే ఇన్ఫెక్షన్లు వచ్చేవి. అంతేకాదు హెర్నియా లాంటి సమస్యలు కూడా ఎదురయ్యేవి. అప్పుడు సమస్య మరింత జటిలంగా మారేది.?

గైనిక్ సర్జరీల తర్వాత..

కొన్నిసార్లు స్త్రీ సంబంధ సమస్యలు ఉన్నప్పుడు చేసిన గైనిక్ సర్జరీల వల్ల ఫిస్టులా ఏర్పడి దాన్ని తొలగించాల్సి వస్తుంది. ఇలాంటప్పుడు రోబోటిక్ సర్జరీ మంచి ఫలితాన్ని ఇస్తుంది. ఉదాహరణకు హిస్టరెక్టమీ, ఫైబ్రాయిడ్స్ లాంటి సర్జరీల తర్వాత బ్లాడర్ డ్యామేజి అయ్యేందుకు అవకాశం ఉంటుంది. బ్లాడర్‌కు, వ్జైనాకు మధ్యలో ఫిస్టులా ఏర్పడవచ్చు. దీన్ని వెసైకో వ్జైనల్ ఫిస్టులా అంటారు. ఈ సమస్య ఉన్నప్పుడు మూత్రం ఎప్పుడూ లీక్ అవుతూనే ఉంటుంది. ప్యాడ్స్ పెట్టుకోవాల్సి వస్తుంది. ఇది చాలా ఇబ్బందికరమైన సమస్య. రోబో ద్వారా ఫిస్టులాను కత్తిరించి, మిగిలిన భాగాన్ని జాయింట్ చేస్తారు. దాంతో మూత్రం లీక్ సమస్య పోతుంది. యురెటిరో వ్జైనల్ ఫిస్టులా ఉన్నప్పుడు కూడా ఫిస్టులా కత్తిరించేసి, మూత్రనాళాన్ని మూత్రాశయానికి అటాచ్ చేస్తారు. గైనకాలజికల్ క్యాన్సర్లు ఉన్నప్పుడు, రెక్టల్ క్యాన్సర్ ఉన్నప్పుడు కూడా రోబోటిక్ సర్జరీ మంచి ఫలితాన్ని ఇస్తుంది.



వైద్యరంగంలో ఎన్ని మార్పులు వచ్చినా రోగి భద్రతే అంతిమ లక్ష్యంగా ఉంటుంది. మెరుగైన వైద్యాన్ని, సౌకర్యవంతంగా, సురక్షితంగా అందించే దిశగా నిరంతరం పరిశోధనలు జరుగుతూనే ఉన్నాయి. వాటి ఫలితమే రోబోటిక్ సర్జరీ. మొదట్లో సర్జరీ అంటేనే పెద్ద కోత పెట్టి చేసే ఓపెన్ సర్జరీయే. గుండె, ఊపిరితిత్తులకు సంబంధించినవైతే ఛాతీ తెరిచి ఆపరేషన్ చేయాల్సి వచ్చేది. పొట్టలో అవయవాల సమస్యలకైతే పొట్టపై గాటు పెట్టాల్సిందే! కానీ, లాపరోస్కోపిక్ సర్జరీ అందుబాటులోకి వచ్చిన తర్వాత పెద్ద కోత అవసరం లేకుండా, మూడు నాలుగు రంధ్రాలు మాత్రమే పెట్టి చేసే 'కీహోల్ సర్జరీ' రోగులకు వరమైంది. కిడ్నీకి సంబంధించిన ఆపరేషన్లకు కూడా లాపరోస్కోపీ చేసేవాళ్లు. అయితే లాపరోస్కోపిక్ సర్జరీల్లో ఉండే లోపాలు కూడా లేని సాంకేతికత రోబోటిక్ సర్జరీ.

లాభాలూ.. నష్టాలూ..

రోబో ఒక యంత్రం కాబట్టి దానికి మృదువైన కణజాలమేదో, గట్టిగా ఉన్నదేదో తెలియదు. కానీ, ఇందువల్ల పెద్దగా నష్టాలేమీ ఉండవు. ఇకపోతే ప్రస్తుతం కేవలం ఒకే కంపెనీ రోబో యంత్రాన్ని తయారుచేస్తున్నది. కాబట్టి ఖర్చు ఎక్కువ. ఇలాంటి వాటితో పోలిస్తే రోబోటిక్ సర్జరీతో కలిగే ప్రయోజనాలే ఎక్కువ.

కోత ఉండదు కాబట్టి ఇది మినిమల్లీ ఇన్వేసివ్ సర్జరీ– అధిక రక్తస్రావం ఉండదు.

సర్జరీ తొందరగా అయిపోతుంది.

10 వంతులు ఎక్కువ మాగ్నిఫికేషన్ ఉంటుంది. అంటే చిన్నవి కూడా పదొంతులు ఎక్కువ పెద్దగా కనిపిస్తాయి.

చిన్న చిన్న నాడులు కూడా స్పష్టంగా కనిపిస్తాయి కాబట్టి పొరపాటున వాటిని కట్ చేయకుండా ఉంటారు.

ఇది పూర్తిగా రోగి భద్రతకు హామీ ఉన్న సర్జరీ. ఎలాంటి దుష్ప్రభావాలూ ఉండవు.



ఏ సమస్యలకు...

ఓపెన్, లాపరోస్కోపీతో పోలిస్తే మూత్రపిం డాలకు సంబంధించిన సమస్యలకు రోబోటిక్ సర్జరీ ఉత్తమమైన పరిష్కారం. అవిప్రొస్టేట్ క్యాన్సర్ ప్రొస్టేట్ గ్రంథిలో సమస్యలు ఉన్నప్పుడు, ముఖ్యంగా క్యాన్సర్ ఉన్నప్పుడు దాన్ని తొలగించాల్సి వస్తుంది. దీన్ని రాడికల్ ప్రొస్టెక్టమీ అంటారు. లాపరోస్కోపీ ద్వారా ప్రొస్టేట్‌ను తీసేసినప్పుడు దాని చుట్టుపక్కలున్న చిన్న నాడులు సరిగా కనిపించవు. దీంతో అవి పొరపాటున తెగిపోయేందుకు అవకాశం ఉంది. అందువల్ల వంధ్యత్వం వస్తుంది. ప్రొస్టేట్ క్యాన్సర్ తొలగిపోయి, ప్రాణాపాయం లేకపోయినప్పటికీ వాళ్లు ఇంపొటెంట్ కావడం చాలా బాధాకరంగా ఉంటుంది. ఈ సమస్య రాకుండా సర్జరీ చేయడం రోబోటిక్స్ ద్వారా సాధ్యమవుతుంది.

రీకన్‌స్ట్రక్టివ్ సర్జరీ..

పుట్టుకతో మూత్రవిసర్జన వ్యవస్థలో ఏ లోపం ఉన్నా దాన్ని రీకన్‌స్ట్రక్టివ్ సర్జరీ ద్వారా సరిచే స్తారు. ఈ సమస్యలు పుట్టుకతోనే బయటప డవచ్చు. కొందరిలో పుట్టిన కొన్నాళ్ల తర్వాత బయటపడవచ్చు. మూత్రనాళంలో ఎక్కడ బ్లాక్ ఉన్నా ఈ సర్జరీ ద్వారా సరిచేస్తారు. అలాంటి రోబోటిక్ రీకన్‌స్ట్రక్టివ్ సర్జరీ మంచి పరిష్కారం చూపిస్తుంది.

అబ్‌స్ట్రక్టివ్ మెగాయురెటర్..

సర్జరీల్లో పైలోప్లాస్టీ ఒకటి. కొందరిలో పుట్టుకతోనే కిడ్నీ, మూత్రనాళం (యురెటర్) కలిసేచోట బ్లాక్ ఉంటుంది. దీన్ని పెల్విక్ యురేటర్ జంక్షన్ అబ్‌స్ట్రక్షన్ అంటారు. ఈ సమస్య కొందరిలో పుట్టుకతోనే బయటపడితే, మరికొందరిలో కొన్నాళ్ల తర్వాత బయటపడుతుంది. ఈ బ్లాక్ తీసేయడానికి, బ్లాక్ భాగాన్ని కట్ చేసి, తిరిగి కుట్లు వేస్తారు. దీన్ని పైలోప్లాస్టీ సర్జరీ అంటారు. రోబోటిక్స్ ద్వారా ఈ సర్జరీ సులువు అవుతుంది.

మూత్రనాళం కిడ్నీ నుంచి బయల్దేరి, బ్లాడర్ (మూత్రాశయం)లోకి వెళ్తుంది. ఇలా మూత్ర నాళం బ్లాడర్‌లో ప్రవేశించే చోట బ్లాక్ ఏర్పడితే కిడ్నీ డ్యామేజి అవుతుంది. ఇలాంటప్పుడు కూడా బ్లాక్ ఉన్న మూత్రనాళ భాగాన్ని కత్తిరించివేసి, మిగిలిన భాగాలను తిరిగి కుట్లువేసి అతికిస్తారు. రిఫ్లక్స్..మూత్రం కిడ్నీలో తయారై మూత్రనాళం ద్వారా బ్లాడర్‌లో ప్రవేశిస్తుంది. అక్కడినుంచి బయటికి వెళ్లిపోవడం సహజమైన ప్రక్రియ. కానీ, కొందరిలో పుట్టుకతో లోపం వల్ల మూత్రం బ్లాడర్ నుంచి బయటికి వెళ్లకుండా తిరిగి వెనక్కి కిడ్నీవైపు వెళ్లిపోతుంది. దీన్ని రిఫ్లక్స్ డిసీజ్ అంటారు. ఇలాంటప్పుడు మూత్రం కిడ్నీలోకి చేరి, ఇన్ఫెక్షన్ అవుతుంది. క్రమంగా కిడ్నీ దెబ్బతినవచ్చు. ఈ సమస్యకు కూడా

కిడ్నీ ట్యూమర్లు..

పెద్ద పెద్ద ట్యూమర్లు ఉంటే కొన్ని సందర్భాల్లో కిడ్నీ మొత్తాన్నీ తీసేయాల్సి వస్తుంది. దీన్ని రాడికల్ నెఫ్రెక్టమీ అంటారు. కానీ, చిన్న సైజు ట్యూమర్లు ఉన్నప్పుడు కణితి వరకు మాత్రమే తీసేసి, మిగిలిన కిడ్నీని కాపాడవచ్చు. దీన్ని పార్షియల్ నెఫ్రెక్టమీ అంటారు. ఓపెన్, లాపరోస్కోపీ, రోబోటిక్ సర్జరీలన్నిటి ద్వారా కూడా పార్షియల్ నెఫ్రెక్టమీ చేయొచ్చు. కానీ రోబోటిక్స్ ద్వారా సమర్థంగా చేయవచ్చు. ట్యూమర్ తీసేసేటప్పుడు కిడ్నీని కట్ చేయాల్సి వస్తుంది. ఇలాంటప్పుడు రక్తం ఎక్కువగా పోతుంది. ఇది అరగంట కన్నా ఎక్కువ సేపు అయితే కిడ్నీ దెబ్బతింటుంది. లాపరోస్కోపీలో ఇది కష్టం అవుతుంది. అదే రోబో ద్వారా కిడ్నీ కత్తిరించడం, కుట్లు వేయడం తొందరగా అయిపోతాయి. కాబట్టి అధిక రక్తస్రావం ఉండదు. కిడ్నీ దెబ్బతినేందుకు ఆస్కారం ఉండదు.

రోగ నిరోధక వ్యవస్థ.. అపోహలు-నిజాలు

అపోహ: విటమిన్ సి తీసుకుంటే జలుబు తగ్గుతుంది.
వాస్తవం: విటమిన్ సి రోగ నిరోధక వ్యవస్థ (ఇమ్యూనిటీ) పనితీరుకు అండగా నిలుస్తుంది. కానీ, ఆరోగ్యవంతులైన పెద్దల్లో సాధారణ జలుబును నివారించలేదని అధ్యయనాలు తెలుపుతున్నాయి. విటమిన్ సి లోపం రోగ నిరోధక వ్యవస్థను బలహీనపర్చవచ్చు కానీ, సప్లిమెంట్లు తీసుకున్నంత మాత్రాన వైరల్ ఇన్ఫెక్షన్లను అడ్డుకోలేదు. అయినప్పటికీ, కొన్ని పరిశోధనల ప్రకారం జలుబుగా ఉన్నప్పుడు రోజుకు 2 గ్రాముల విటమిన్ సి తీసుకుంటే దాని తీవ్రత 20 శాతం వరకు తగ్గించగలదు. కాబట్టి, నివారణ చర్యగా ముందుగా తీసుకునే కంటే జబ్బుగా ఉన్నప్పుడు విటమిన్ సి తీసుకుంటే మరింత ప్రభావం చూపుతుంది.
అపోహ: పరిశుభ్రత (హైజీన్) రోగ నిరోధక వ్యవస్థను బలహీన పరుస్తుంది. వాస్తవం: మన శరీరం లోపల, శరీరంపై ఉండే సూక్ష్మజీవుల సమూహంలో మార్పులకు అలర్జీతో వచ్చే వ్యాధులు పెరగడానికి లంకె ఉంటుంది. మంచి బ్యాక్టీరియాను పోషించుకోవడం అత్యవసరం. అయితే, అతిసారం, న్యుమోనియా వంటి హానికరమైన ఇన్ఫెక్షన్ల నుంచి కాపాడుకోవడానికి చేతులు కడుక్కోవడం, నాణ్యమైన ఆహారం తినడం లాంటి పరిశుభ్రతకు సంబంధించిన అలవాట్లు పాటించాల్సిందే. అలాగని అతికి పోకుండా కనీస శుభ్రత పాటించడం మాత్రం మర్చిపోకండి.అపోహ: టీకాల కంటే సహజ రోగ నిరోధకతే మంచిది. వాస్తవం: ఇన్ఫెక్షన్ సోకిన తర్వాతనే శరీరంలో సహజ నిరోధకత అభివృద్ధి చెందుతుంది. అయితే సహజ నిరోధకత కొన్ని ఇబ్బందులతో వస్తుంది. పైగా ఒక వ్యక్తి నుంచి మరో వ్యక్తికి వేర్వేరుగా ఉంటుంది. అధ్యయనాల ప్రకారం టీకాలు వ్యాధుల ప్రమాదం లేకుండా బలమైన, లక్షిత రోగ నిరోధకతను అందిస్తాయి. కాబట్టి, ఇన్ఫెక్షన్ మీద ఆధారపడటం కంటే టీకాలతో సురక్షితమైన, నమ్మకమైన ఇమ్యూనిటీని సమకూర్చుకోవచ్చు. అపోహ: వయసు పెరుగుతుంటే రోగ నిరోధకత తగ్గుతుంది.వాస్తవం: రోగ నిరోధకత అన్నిసార్లూ వయసుతోపాటు తగ్గిపోదు. వయసుతోపాటు ఇమ్యూనిటీ వైఫల్యానికి కారణమయ్యే ఇమ్యునోసెనెసెన్స్ కారణంగా కొత్త ఇన్ఫెక్షన్లకు వ్యతిరేకంగా ప్రతిస్పందించే సామర్థ్యం తగ్గొచ్చు. కానీ, పెద్దలు పాత ఇన్ఫెక్షన్లు, టీకాల కారణంగా అభివృద్ధి చెందిన జ్ఞప్తి కణాలను (మెమరీ సెల్స్) నిలిపి ఉంచుకోగలరు. అలా ఇవి గతంలో పోరాడిన రోగ కారక క్రిములకు వ్యతిరేకంగా రక్షణ కల్పిస్తాయి.

కోడిగుడ్లను తింటే మంచిది..?

మనం ఆరోగ్యంగా ఉండాలంటే అందుకు ఆరోగ్యకరమైన ఆహారాలను తినాల్సి ఉంటుందన్న విషయం అందరికీ తెలిసిందే. కానీ నేటి ఉరుకుల పరుగుల బిజీ యుగంలో చాలా మంది జంక్ ఫుడ్‌కు అలవాటు పడ్డారు. ఉదయం బ్రేక్‌ఫాస్ట్ మొదలుకొని రాత్రి తినే డిన్నర్ వరకు జంక్ ఫుడ్‌నే ఎక్కువగా తింటున్నారు. అలాగే వేళ తప్పించి భోజనం చేస్తున్నారు. రాత్రి పూట కూడా ఆలస్యంగా ఆహారం తీసుకుంటున్నారు. ఇదంతా అస్తవ్యస్తమైన జీవనశైలి కిందకు వస్తుంది. దీంతో ఆరోగ్య సమస్యలను చేజేతులా కొని తెచ్చుకుంటున్నారు. అందుకనే ఆరోగ్యవంతమైన ఆహారాలను తినాలని పోషకాహార నిపుణులతోపాటు ఆరోగ్య నిపుణులు కూడా మనకు సూచిస్తుంటారు. ఇక ఆరోగ్యవంతమైన ఆహారాల విషయానికి వస్తే కోడిగుడ్లు ముఖ్య పాత్ర పోషిస్తాయని చెప్పవచ్చు. ప్రోటీన్లు అధికం..రోజుకు కనీసం ఒక కోడిగుడ్డును ఉడకబెట్టి తింటే అనేక ఆరోగ్య ప్రయోజనాలను పొందవచ్చని నిపుణులు చెబుతున్నారు. కోడిగుడ్లలో ప్రోటీన్లు అధిక మొత్తంలో ఉంటాయి. ఒక కోడిగుడ్డును తింటే మనకు సుమారుగా 6 గ్రాముల మేర ప్రోటీన్లు లభిస్తాయి. ఇవి కండరాలకు శక్తిని, పోషణను అందిస్తాయి. దీంతో మనం చురుగ్గా ఉంటాం. ఉత్సాహంగా పనిచేస్తాం. ఉదయం బ్రేక్‌ఫాస్ట్ రూపంలో కోడిగుడ్డును తింటే రోజంతా యాక్టివ్‌గా ఉండవచ్చు. ఎంత పనిచేసినా అలసిపోకుండా ఉంటారు. అలాగే కోడిగుడ్లలో కోలిన్ అనే పోషక పదార్థం సమృద్ధిగా ఉంటుంది. ఇది కణాల పనితీరుకు సహకరిస్తుంది. లివర్ పనితీరును మెరుగు పరుస్తుంది. శరీరంలోని కొలెస్ట్రాల్‌ను నియంత్రిస్తుంది. కోలిన్ వల్ల శరీరంలో అసిటైల్ కోలిన్ ఉత్పత్తి అవుతుంది. ఇది మన మెదడు పనితీరుకు, జ్ఞాపకశక్తికి, ఏకాగ్రతకు, కండరాల పనితీరుకు ఎంతగానో సహాయ పడుతుంది. కనుక కోడిగుడ్లను తింటే మెదడును యాక్టివ్ గా ఉంచుకోవచ్చు.
ముఖ్యంగా లుటీన్, జియాజాంతిన్ అనే యాంటీ ఆక్సిడెంట్లు గుడ్లలో సమృద్ధిగా ఉంటాయి. ఇవి కళ్లను సూర్యుని నుంచి వచ్చే అతినీలలోహిత కిరణాల బారి నుంచి రక్షిస్తాయి. దీంతో కళ్లలో శుక్లాలు రాకుండా చూసుకోవచ్చు. వయస్సు మీద పడడం వల్ల కంటి చూపు తగ్గడం అనే సమస్య వస్తుంది. దీన్ని కూడా రాకుండా నివారించవచ్చు. కోడిగుడ్లలో సెలీనియం అధిక మొత్తంలో ఉంటుంది. ఇది శరీర రోగ నిరోధక శక్తిని పెంచుతుంది. దీంతో సీజనల్ వ్యాధుల నుంచి ఉపశమనం లభిస్తుంది. ఇలా కోడిగుడ్లను రోజువారి ఆహారంలో భాగం చేసుకుంటే అనేక ఆరోగ్య ప్రయోజనాలను పొందవచ్చు.

ఎన్ని గుడ్లను తినాలి..?ఇక కోడిగుడ్లను రోజుకు ఎన్ని తినాలి..

అని చాలా మంది సందేహం వ్యక్తం చేస్తుంటారు. ఇందుకు నిపుణులు ఏమని సమాధానం చెబుతున్నారంటే.. ఆరోగ్యవంతమైన వ్యక్తులు రోజుకు 1 నుంచి 2 కోడిగుడ్లను ఉడకబెట్టి తినవచ్చు. గుండె జబ్బులు ఉన్నవారు, కొలెస్ట్రాల్ సమస్య ఉన్నవారు డాక్టర్ సలహా మేరకు గుడ్లను తినాలి. వీరు కోడిగుడ్డు తెల్లసొన మాత్రమే తినాలి. అలాగే శారీరక శ్రమ లేదా వ్యాయామం ఎక్కువగా చేసేవారు రోజుకు 2 నుంచి 4 కోడిగుడ్లను తినవచ్చు. ఇలా కోడిగుడ్లను తింటే అన్ని విధాలుగా ఆరోగ్యంగా ఉండవచ్చు.

రోజూ పాలను అసలు ఏ సమయంలో తాగాలి..?

పాలలో మన శరీరానికి ఉపయోగపడే దాదాపు అన్ని పోషకాలు ఉంటాయి. ఒక్క విటమిన్ సి తప్ప పాలలో అన్ని పోషకాలు ఉంటాయి. అందుకనే పాలను సంపూర్ణ పౌష్టికాహారంగా పిలుస్తారు. ఈ క్రమంలోనే రోజూ ఒక గ్లాస్ పాలను తాగితే శరీరానికి కావల్సిన పోషకాలు అన్నింటినీ పొందవచ్చని పోషకాహార నిపుణులు చెబుతున్నారు. పాలను రోజూ తాగడం వల్ల అనేక ఆరోగ్య ప్రయోజనాలు కలుగుతాయి. పాలను తాగితే అందులో ఉండ క్యాల్షియం మన ఎముకలు, దంతాలను దృఢంగా, ఆరోగ్యంగా ఉంచుతుంది. పాల ద్వారా మనకు సహజసిద్ధంగా క్యాల్షియం లభిస్తుంది. ఇక ప్రస్తుతం చాలా మంది విటమిన్ డి లోపం బారిన పడుతున్నారు. అలాంటి వారు రోజూ పాలను తాగితే ఈ విటమిన్ సమృద్ధిగా లభిస్తుంది. దీంతో ఎముకలు ఆరోగ్యంగా ఉండడమే కాదు, శరీర రోగ నిరోధక శక్తి సైతం పెరుగుతుంది.
ఎముకల దృఢత్వానికి.. పాలలో ఉండే ఫాస్ఫరస్ ఎముకలు బలంగా మారేందుకు ఎంతగానో సహాయ పడుతుంది. కొవ్వు తీసిన పాలను సేవించడం వల్ల గుండె పోటు, టైప్ 2 డయాబెటిస్ వచ్చే అవకాశాలు చాలా తక్కువగా ఉంటాయని సైంటిస్టుల పరిశోధనల్లో వెల్లడైంది. అలాగే పాలను తాగితే హైబీపీ కంట్రోల్ అవుతుంది. రక్త సరఫరా మెరుగు పడుతుంది. కండరాల పెరుగుదలకు అవసరం అయ్యే అనేక పోషకాలు పాలలో ఉంటాయి. పాలలో ఉండే ప్రోటీన్లు కండరాలను నిర్మించేందుకు, కండరాల మరమ్మత్తులకు సహాయ పడతాయి. వ్యాయామం చేసిన తరువాత పాలను తాగితే కోల్పోయిన శక్తిని తిరిగి పొందవచ్చు. అలాగే కండరాలు నిర్మాణమవుతాయి.
గుండె ఆరోగ్యానికి.. పాలలో ఉండే పొటాషియం శరీరంలో రక్త సరఫరాను మెరుగు పరుస్తుంది. దీంతో హైబీపీ తగ్గుతుంది. అలాగే కండరాల కదలికలు సరిగ్గా ఉండేలా చేస్తుంది. దీంతో రాత్రి పూట పిక్కలు పట్టుకుపోవడం వంటి సమస్యలు ఉండవు. అలాగే నాడీ మండల వ్యవస్థ కూడా చురుగ్గా పనిచేస్తుంది. పాలలో విటమిన్ ఎ సమృద్ధిగా ఉంటుంది. ఇది కండరాలను నిర్మాణం చేయడంతోపాటు కండరాల దృఢత్వానికి పనిచేస్తుంది. అలాగే రోగ నిరోధక శక్తిని పెంచుతుంది. సీజనల్ వ్యాధుల నుంచి రక్షణను అందిస్తుంది. కంటి చూపును మెరుగు పరుస్తుంది. పాలలో ఉండే రైబోఫ్లేవిన్ చర్మాన్ని ఆరోగ్యంగా ఉంచుతుంది. చర్మం పగలకుండా చూస్తుంది. ఇలా పాలను తాగడం వల్ల అనేక అద్భుతమైన ప్రయోజనాలను పొందవచ్చు. అయితే పాలను ఏ సమయంలో తాగాలి అని చాలా మంది సందేహిస్తుంటారు. అందుకు నిపుణులు ఏమని సమాధానం చెబుతున్నారో ఇప్పుడు తెలుసుకుందాం.
ఏ సమయంలో తాగాలి..పాలను ఉదయం బ్రేక్‌ఫాస్ట్ అనంతరం తాగవచ్చు. లేదా రాత్రి నిద్రకు ముందు తాగవచ్చు. నిద్రలేమి సమస్య ఉన్నవారు రాత్రి నిద్రకు ముందు పాలను తాగాలి. ఇక మిగిలిన ఎవరైనా సరే ఉదయం తాగితే మంచిది. దీంతో శరీరానికి కావల్సిన పోషకాలు ఉదయమే లభిస్తాయి. ఉదయం వ్యాయామం చేసిన అనంతరం పాలను తాగవచ్చు. లేదా బ్రేక్‌ఫాస్ట్ చేసిన అనంతరం పాలను తాగవచ్చు. ఇలా పాలను తాగితే అనేక ఆరోగ్య ప్రయోజనాలను పొందవచ్చు. ముఖ్యంగా పాలలో ఉండే పోషకాలన్నింటినీ పొందవచ్చు. దీంతో శరీరం ఆరోగ్యంగా ఉంటుంది. రోగాల నుంచి రక్షణ లభిస్తుంది. ఇమ్యూనిటీ పెరిగి అన్ని విధాలుగా ఆరోగ్యంగా ఉంటారు. కాబట్టి రోజూ పాలను తాగితే ఆరోగ్యంగా ఉండవచ్చని పోషకాహార నిపుణులు చెబుతున్నారు.

ఏ పాలు మంచివి?

పాలు.. అద్భుతమైన పౌష్టికాహారం. చిన్నప్పటి నుంచీ తాగుతూనే ఉంటాం. ఎక్కువగా ఆవు, గేదె, మేక పాలను తీసుకుంటాం. అయితే, వీటిలో ఏ పాలు మంచివి? అనేవిషయంలో ఇప్పటికీ అయోమయమే! ఈ విషయంపై ఆయుర్వేద నిపుణులు స్పష్టత ఇస్తున్నారు. ఏ పాలలో ఎలాంటి పోషకాలు ఉంటాయో.. ఆరోగ్యానికి ఎలాంటి మేలు చేస్తాయో వివరిస్తున్నారు.
శిశువుకు తల్లి పాలే ఉత్తమం. ఆ తర్వాతి స్థానం ఆవు పాలదేనని చెబుతున్నారు ఆయుర్వేద వైద్యులు. కొవ్వు తక్కువగా ఉండే ఆవుపాలు.. జీర్ణక్రియకు మంచివి. నవజాత శిశువులకూ ఇట్టే జీర్ణమవుతాయి. గేదె పాలలో కొవ్వు ఎక్కువగా ఉంటుంది. దాంతో అవి జీర్ణం కావడానికి ఎక్కువ సమయం పడుతుంది. అందుకే, చిన్నారులకు ఆవుపాలు తాగించడమే మంచిది. ఆవు పాల తర్వాత ఎక్కువ ఆరోగ్య ప్రయోజనాలు అందించేవి.. మేక పాలు. ఇందులో యాంటి ఇన్‌ఫ్లమేటరీ లక్షణాలు పుష్కలంగా ఉంటాయి.శరీరంలోని వాపును తగ్గించడంలో సహాయపడుతాయి. మేక పాలు తాగడం వల్ల టీబీ, డెంగ్యూ, కొన్నిరకాల పేగు వ్యాధుల నుంచీ ఉపశమనం లభిస్తుంది. మేక పాలు శరీరంలో సంతోషకరమైన హార్మోన్లను విడుదల చేస్తాయి. కీళ్లనొప్పులతోపాటు ఆర్థరైటిస్ నొప్పుల నుంచీ బయటపడేస్తాయి. ఇక కొవ్వు అధికంగా ఉండే గేదె పాలు.. శరీర ఎదుగుదలకు, శరీరంలో మాంసం, కొవ్వు అభివృద్ధికి మేలు చేస్తాయి. శరీర బలాన్ని పెంచుతాయి.

రాత్రి పూట ఈ ఆహారాలను తినండి..

పడుకున్న వెంటనే గాఢంగా నిద్ర పట్టేస్తుంది..



ప్రస్తుత తరుణంలో చాలా మంది నిద్రలేమి సమస్యతో బాధపడుతున్నారు. ఇందుకు అనేక కారణాలు ఉంటున్నాయి. నిత్యం అనేక సందర్భాల్లో ఒత్తిడిని ఎదుర్కోవడంతోపాటు ఆలస్యంగా భోజనం చేయడం, మెడిసిన్లను వాడడం వంటి కారణాల వల్ల చాలా మందికి సరిగ్గా నిద్ర పట్టడం లేదు. దీంతో రాత్రి పూట ఆలస్యంగా నిద్రపోతున్నారు. ఉదయం కూడా ఆలస్యంగా నిద్ర లేస్తున్నారు. అయితే కొన్ని రకాల ఆహారాలను రోజూ రాత్రి భోజనం అనంతరం తీసుకున్నట్లయితే దాంతో మైండ్ రిలాక్స్ అవడమే కాకుండా పడుకున్న వెంటనే గాఢ నిద్రలోకి జారుకుంటారని, నిద్ర కూడా చక్కగా పడుతుందని పోషకాహార నిపుణులు చెబుతున్నారు. నిద్ర బాగా పట్టాలంటే అందుకు ట్యాబ్లెట్లను వాడాల్సిన పనిలేదు, మద్యం సేవించాల్సిన అవసరం అసలే లేదు. పలు ఆహారాలను రోజూ రాత్రి పూట తీసుకుంటే చాలని అంటున్నారు. ఇక ఆ ఆహారాలు ఏమిటో ఇప్పుడు తెలుసుకుందాం.కివి పండ్లు..రోజూ రాత్రి భోజనం చేసిన అనంతరం కివి పండ్లను తింటే మైండ్ రిలాక్స్ అవుతుంది. గాఢ నిద్ర పడుతుంది. పడుకున్న వెంటనే నిద్రలోకి జారుకుంటారు. కివి పండును తినడం వల్ల మన శరీరంలో సెరొటోనిన్ ఉత్పత్తి పెరుగుతుంది. ఇది హ్యాపీ హార్మోన్. కనుక మన మూడ్ మారుతుంది. మైండ్ రిలాక్స్ అవుతుంది. దీంతో నిద్ర గాఢంగా వచ్చేస్తుంది. ఒక అధ్యయనం ప్రకారం రాత్రి పూట భోజనం చేసిన తరువాత కివిని నాలుగు వారాల పాటు తిన్న పేషెంట్లలో నిద్ర బాగా పట్టిందట. కివి పండ్లను తినని వారిలో నిద్ర సరిగ్గా పట్టలేదట. అలాగే కివి పండ్లను తిన్నవారు రాత్రి పూట నిద్ర లేచే సంఖ్య కూడా తగ్గిందని సైంటిస్టులు చెబుతున్నారు. కివి పండ్లలో ఉండే యాంటీ ఆక్సిడెంట్లు నిద్ర బాగా వచ్చేలా చేస్తాయని అంటున్నారు. కనుక రోజూ రాత్రి భోజనం అనంతరం ఒక కివి పండును తింటుంటే గాఢ నిద్రలోకి జారుకోవచ్చు.

గుమ్మడికాయ విత్తనాలు..

గుమ్మడికాయ విత్తనాలను తింటున్నా కూడా ఈ సమస్య నుంచి బయట పడవచ్చు. గుమ్మడికాయ విత్తనాల్లో మెగ్నిషియం అధికంగా ఉంటుంది. అందువల్ల ఈ విత్తనాలను తింటే శరీరంలో మెగ్నిషియం శాతం పెరుగుతుంది. ఇది నిద్రను ప్రోత్సహిస్తుంది. దీంతో పడుకున్న వెంటనే గాఢంగా నిద్ర పడుతుంది. గుమ్మడికాయ విత్తనాలను తినడం వల్ల శరీరానికి మెగ్నిషియం సమృద్ధిగా లభిస్తుంది. ఇది గాబా అనే ఒక న్యూరో ట్రాన్స్‌మిటర్‌ను యాక్టివేట్ చేస్తుంది. దీంతో నాడీ మండల వ్యవస్థ ప్రశాంతంగా మారుతుంది. దీని వల్ల నిద్ర వస్తుంది. పడుకున్న వెంటనే నిద్రలోకి జారుకుంటారు. కనుక రోజూ రాత్రి గుమ్మడికాయ విత్తనాలను తింటే మంచిది. ఉదయం వీటిని నానబెట్టి అదే రోజు రాత్రి వీటిని తింటే మేలు జరుగుతుంది.

పెసలను ఉడకబెట్టి తింటే ఇన్ని లాభాలా..



మనకు తినేందుకు ఎన్నో రకాల ఆరోగ్యకరమైన ఆహారాలు అందుబాటులో ఉన్నాయి. కానీ చాలా మంది మాత్రం జంక్ ఫుడ్‌నే తింటున్నారు. సాయంత్రం అయిందంటే చాలు బేకరీలలో ఐటమ్స్ లేదా బజ్జీలు, పునుగులు వంటి చిరు తిండ్లను తింటున్నారు. వీటి వల్ల తాత్కాలికంగా మనకు జిహ్వా చాపల్యం అయితే తీరుతుంది. కానీ ఇవి మన ఆరోగ్యానికి ఏమాత్రం మేలు చేయవు సరికదా.. అనారోగ్య సమస్యలనే కలిగిస్తాయి. దురదృష్టవశాత్తూ చాలా మంది అనారోగ్య కరమైన ఆహారాలనే రోజూ తింటున్నారు. అయితే సాయంత్రం సమయంలో అలాంటి జంక్ ఫుడ్స్‌కు బదులుగా ఆరోగ్యకరమైన స్నాక్స్ తింటే దీంతో ఆరోగ్యానికి ఆరోగ్యం, పోషకాలకు పోషకాలు రెండూ లభిస్తాయి. ఇక ఈ రెండింటినీ అందించే ఆహారాల్లో పెసలు చాలా ముఖ్యమైనవని చెప్పవచ్చు. పెసలను రోజూ మొలకెత్తించి తినవచ్చు. లేదా ఉడకబెట్టి తినవచ్చు. ఎలా తిన్నా సరే పెసల వల్ల మనకు అనేక అద్భుతమైన ఆరోగ్య ప్రయోజనాలు కలుగుతాయని పోషకాహార నిపుణులు చెబుతున్నారు.
అధిక బరువు తగ్గేందుకు..పెసలను రోజూ తినడం వల్ల బరువు తగ్గవచ్చు. వీటిల్లో క్యాలరీలు తక్కువగా ఉంటాయి. ప్రోటీన్లు, ఫైబర్, మినరల్స్ అధికంగా ఉంటాయి. ఇవి శరీరంలోని కొవ్వును కరిగిస్తాయి. దీంతో అధిక బరువు తగ్గుతారు. పెసలను రోజువారి ఆహారంలో భాగం చేసుకోవడం వల్ల షుగర్ లెవల్స్‌ను తగ్గించుకోవచ్చు. పెసలలో ఉండే ఫైబర్ షుగర్ లెవల్స్‌ను తగ్గించేందుకు దోహదపడుతుంది. పెసలను తినడం వల్ల శరీరంలోని కొలెస్ట్రాల్ లెవల్స్ తగ్గిపోతాయి. కొలెస్ట్రాల్ అధికంగా ఉన్నవారు రోజూ పెసలను ఉడకబెట్టి తింటే ఎంతో ఫలితం ఉంటుంది. రక్త నాళాల్లో ఉండే కొవ్వు కడిగేసినట్లు క్లీన్ అవుతుంది. దీంతో గుండె పనితీరు మెరుగు పడి ఆరోగ్యంగా ఉంటుంది. హార్ట్ ఎటాక్ రాకుండా చూసుకోవచ్చు.
జీర్ణ సమస్యలకు..పెసలను రోజూ తినడం వల్ల జీర్ణ సమస్యల నుంచి బయట పడవచ్చు. ముఖ్యంగా తిన్న ఆహారం సులభంగా జీర్ణమవుతుంది. అజీర్తి సమస్య ఉండదు. అలాగే మలబద్ధకం నుంచి ఉపశమనం లభిస్తుంది. గ్యాస్, అసిడిటీ సమస్యలు తగ్గుతాయి. పెసలలో ఉండే ఫైబర్ జీర్ణ సమస్యలను తగ్గిస్తుంది. దీంతో జీర్ణ వ్యవస్థ పనితీరు మెరుగు పడుతుంది. పెసలను తింటే శరీరానికి పొటాషియం సమృద్ధిగా లభిస్తుంది. ఇది బీపీని తగ్గిస్తుంది. దీంతో హైబీపీ సమస్య నుంచి బయట పడవచ్చు. గుండె కూడా ఆరోగ్యంగా ఉంటుంది.
క్యాన్సర్, గుండె పోటు రాకుండా..పెసలలో యాంటీ ఇన్‌ఫ్లామేటరీ గుణాలు ఉంటాయి. అందువల్ల వీటిని తింటుంటే యాంటీ ఆక్సిడెంట్లు సమృద్ధిగా లభిస్తాయి. ఇవి ఫ్రీ ర్యాడికల్స్ బారి నుంచి కణాలను రక్షిస్తాయి. దీంతో క్యాన్సర్, గుండె పోటు వంటి ప్రాణాంతక వ్యాధులు రాకుండా చూసుకోవచ్చు.

పెసలను రోజూ తినడం వల్ల షుగర్ లెవల్స్ తగ్గడంతోపాటు డయాబెటిస్ లేని వారికి అది వచ్చే రిస్క్ తగ్గుతుందని సైంటిస్టులు చేపట్టిన అధ్యయనాలు వెల్లడిస్తున్నాయి. వీటిని తింటే గర్భంతో ఉన్న మహిళలకు ఎంతో మేలు జరుగుతుంది. బిడ్డకు కావల్సిన పోషకాలు లభిస్తాయి. ఇవి శిశువు ఎదుగుదలకు దోహదం చేస్తాయి. పెసలను తినడం వల్ల లివర్ ఆరోగ్యంగా ఉంటుంది. లివర్‌లోని వ్యర్థాలు బయటకు పోతాయి. ముఖ్యంగా ఫ్యాటీ లివర్ సమస్య నుంచి బయట పడవచ్చు. ఇలా పెసలను రోజూ తినడం వల్ల అనేక లాభాలను పొందవచ్చు.

రాష్ట్ర ప్రభుత్వం 20 శాతం విద్యకు బడ్జెట్‌లో నిధులు కేటాయించాలి

- నాణ్యమైన విద్య మరియు యువత సాధికారత కోసం ఎస్.ఐ.ఓ కట్టుబడి ఉంది
- ఎమ్మెల్యే కూనంనేని ని కలిసి వినతి పత్రం అందజేసిన ఎస్.ఐ.ఓ విద్యార్థి సంఘం

భద్రాద్రి జిల్లా /కొత్తగూడెం/ ఫిబ్రవరి.16/ అక్షరం న్యూస్ : రాష్ట్ర ప్రభుత్వం బడ్జెట్ లో 20 శాతం నిధులు విద్యకు కేటాయించాలనీ ఎస్.ఐ.ఓ పట్టణ అధ్యక్షుడు మీర్జా వహీద్ అలీ బేగ్ ఆధ్వర్యంలో ప్రతినిధి బృందం కొత్తగూడెం ఎమ్మెల్యే కూనంనేనీ సాంభశివరావు ను కలిసి వినతి పత్రం అందజేశారు. ఈసందర్భంగా ఎస్.ఐ.ఓ ప్రతినిధి బృందం మాట్లాడుతూ రాబోయే 2025-26 తెలంగాణ బడ్జెట్ సెషన్ లో విద్యా బడ్జెట్‌ను పెంచడానికి కీలక సిఫార్సు చేయాలని , రాష్ట్ర బడ్జెట్‌లో 20శాతం విద్యకు కేటాయించేలా ప్రభుత్వం పై ఒత్తిడి తేవాలని, స్కాలర్ షిప్ లను వెంటనే విడుదల చేయాలని, ప్రభుత్వ ఉపాధ్యాయులకు ప్రాథమిక సౌకర్యాలు కల్పించాలని, సాంకేతిక విద్య అందించి ,యువత నైపుణ్యాభివృద్ధికి కృషి చేయాలని, పెండింగ్‌లో ఉన్న విద్యాసంస్థలు మరియు ప్రభుత్వ విద్యాసంస్థల్లో ఉన్న 72, 220 పోస్టుల భర్తీ చేయాలని, తెలంగాణ వ్యాప్తంగా విద్యార్థుల సాధికారత కోసం మెగా డీఎస్సీ ద్వారా ఉపాధ్యాయ నియామకం చేపట్టాలని , ప్రభుత్వ పాఠశలల్లో, కళాశాలల్లో మౌలిక సదుపాయాలు కల్పనలు కృషి చేయాలని, సాంకేతిక విద్యా విస్తరణ, జిల్లా స్థాయి క్రీడలు మరియు నైపుణ్యాభివృద్ధి కేంద్రాల ఏర్పాటు చేసి తక్షణ అవసరాలను తీర్చిదిద్దేందుకు కృషిచేయాలనీ ప్రతినిధి బృందం కోరడం జరిగింది. సానుకూలంగా స్పందించిన ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు ఎస్.ఐ.ఓ చేపట్టిన ఆందోళనలను అభినందిస్తూ రానున్న బడ్జెట్ సెషన్‌లో బడ్జెట్ విధాన నిర్ణేతల దృష్టికి తీసుకెళ్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మహమ్మద్ షరీఫ్ వైస్ ప్రెసిడెంట్ జె.ఐ.హెచ్ మరియు మొహమ్మద్ సమీర్ యూనిట్ సెక్రటరీ, నదీమ్ తదితరులు పాల్గొన్నారు.

నూతన వధూవరులను ఆశీర్వదించిన ఎమ్మెల్యే



ఓదెల/పెద్దపల్లి ఫిబ్రవరి 16(అక్షరం న్యూస్)

పిట్టల ఎల్లయ్యపల్లె సర్పంచ్ పిట్టల రవికుమార్ సోదరుడు పిట్టల పద్మ సాగర్ ముది రాజ్ ల పుత్రిక చిరంజీవి రమ్యశ్రీ సాయిరాం వివాహానికి హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించిన ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావు ఈ సందర్భంగా నూతన వధూవరులకు అక్షంతలు వేసి ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలియజేశారు ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు మూల ప్రేమ్ సాగర్ రెడ్డి సింగిల్ విండో చైర్మన్ ఆళ్ల సుమన్ రెడ్డి మునిపాల ప్రకాష్ రావు శ్రీరాంపూర్ మాజీ జెడ్పిటిసి గోపగోని సారయ్య గౌడ్ ఆకుల మహేందర్ నాయకులు గుండేటి ఐలయ్య యాదవ్ కందుల సదాశివ్ బైరి రవి గౌడ్ తోపాటు కాంగ్రెస్ పార్టీ నాయకులు హాజరైనర్

రాగం పేటలో పరిశ్రమలు, మిల్లులు వ్యాపార సంస్థలు స్థాపించండి

రాగంపేట తాజా మాజీ ఎంపీటీసీ సింగిరెడ్డి కృష్ణారెడ్డి పిలుపు

చొప్పదండి/ కరీంనగర్,ఫిబ్రవరి 16 (అక్షరం న్యూస్)

చొప్పదండి మండలం రాగంపేట గ్రామం పరిశ్రమలు, వ్యాపార సంస్థలు స్థాపించడానికి అత్యంత అనువైన ప్రదేశం అని వ్యాపారవేత్తలు తమ సంస్థలు రాగంపేట గ్రామంలో స్థాపించినట్లయితే రాగంపేట గ్రామపంచాయతీ,గ్రామస్తులు అన్ని విధాలుగా సహకరించడానికి సిద్ధంగా ఉన్నారని చొప్పదండి మండల ఎంపీటీసీ పోరం మాజీ అధ్యక్షులు సింగిరెడ్డి కృష్ణారెడ్డి పిలుపునిచ్చారు.రాగంపేట గ్రామంలో భారత్ పెట్రోలియం పెట్రోల్ పంపు ప్రారంభ కార్యక్రమంలో పాల్గొని పంపు యజమాని భాగవతుల నరేష్ కుమార్ ను శాలువాతో సత్కరించి అభినందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర రహదారి ఆర్నకొండ నుంచి రాగంపేట మీదుగా మల్యాల వరకు నరేంద్ర మోడీ ప్రభుత్వం నిధులతో కరీంనగర్ పార్లమెంట్ సభ్యులు కేంద్రమంత్రి బండి సంజయ్ కుమార్ చొరవతో త్వరలో డబుల్ రోడ్డు నిర్మాణం కానున్నదని, విద్యుత్తు, పరిశ్రమలకు కావాల్సిన నీరుతో పాటు రాగంపేట గ్రామంలో వివిధ రంగాల్లో నైపుణ్యం ఉన్న కార్మికులు పుష్కలంగా ఉన్నారని ఆయన పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో ముదిరాజ్ సంఘం అధ్యక్షులు బొమ్మరవేని భూమయ్య యామ మునిందర్, దీటి వెంకటేష్, అడిగొప్పుల సాయి కుమార్, గుండె వెంకటేష్, తీగల రమేష్ తదితరులు పాల్గొన్నారు.

రాజేష్‌కు ప్రతిభా పురస్కారం..

సేవాఘడ్, సేవాలాల్ మహారాజ్ జయంతోత్సవాలు.

భద్రాద్రి కొత్తగూడెం / కొత్తగూడెం / ఫిబ్రవరి 17/ అక్షరం న్యూస్ –

కొత్తగూడెం పట్టణానికి చెందిన కవి, చిత్రకారుడు భూక్యా రాజేష్ ను అనంతపురం సేవా ఘడ్, సేవా లాల్ మహారాజ్ జయంతోత్సవాలలో "ప్రతిభా పురస్కారం"తో సన్మానించారు.ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర అరోగ్యం, కుటుంబ సంక్షేమం, విద్య వైద్య శాఖ మంత్రి శ్రీ సత్యకుమార్ యాదవ్అనంతపురం ఎమ్మెల్యే శ్రీ గుమ్మనూరు జయరాం, మాస్ట్రో డా గజల్ శ్రీనివాస్ సేవాలాల్ ఆశ్రమ ట్రస్ట్ అధ్యక్షులు శ్రీ కె. జగన్నాథరావు ఐపీఎస్, పద్మశ్రీ అవార్డు గ్రహీత శ్రీ కేతావత్ సోమ్లాల్ చేతుల మీదుగా రాజేష్ కు ఈ పురస్కారాన్ని అందజేశారు.గేయ రచన, గజల్ రచన, చిత్రలేఖనం, భాష, సంస్కృతి సాహిత్య రంగాలలో రాజేష్ చేస్తున్న కృషికి గాను ఈ పురస్కారం అందజేశారు.

రాజేష్ ను భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కవులు, కళాకారులు, పురః ప్రముఖులు అభినందించారు.

కాంగ్రెస్ ఎమ్మెల్సీ అభ్యర్థి నరేందర్ రెడ్డికి మద్దతుగా ప్రచారం

- కాంగ్రెస్ మండల అధ్యక్షులు ఇప్ప శ్రీనివాస్ ఆధ్వర్యంలో
- ప్రచారం చేసిన కాంగ్రెస్ శ్రేణులు

చొప్పదండి/ కరీంనగర్, ఫిబ్రవరి 16(అక్షరం న్యూస్

కరీంనగర్, ఆదిలాబాద్, నిజామాబాద్, మెదక్ పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థిగా కాంగ్రెస్ పార్టీ బలపరచిన ఆల్ఫోర్స్ నరేందర్ రెడ్డి కి మద్దతుగా చొప్పదండి పట్టణ కేంద్రంలో మండల కాంగ్రెస్ అధ్యక్షులు ఇప్ప శ్రీనివాస్ రెడ్డి ఆధ్వర్యంలో ఇంటింటి ప్రచారం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో మార్కెట్ ఛైర్మన్ కొత్తూరు మహేష్, పట్టణ అధ్యక్షుడు నిజానపురం చందు, కాంగ్రెస్ పార్టీ నాయకులు పెరుమాండ్ల గంగయ్య గౌడ్, గుర్రం రమేష్ గౌడ్, కడారి శంకర్, మావురపు రాములు, దూస కైలాసపతి, గుంటి స్వరూప, యామ తిరుపతి, పాలూరు ప్రసాద్, ఎండీ రజాక్, మహ్మద్ చాంద్ పాషా, చీకట్ల గంగరాజు, కళ్యాణపు శ్రీనివాస్, గుండేటి విజయ్, రాజేందర్, తదితరులు పాల్గొన్నారు.

పులబాల సైదేశ్వర్ రావు ను ఆశీర్వదించిన మండల కాంగ్రెస్ నాయకులు

ఖమ్మం/స్టాఫ్ రిపోర్టర్ ఫిబ్రవరి/ తల్లాడ 16 (అక్షరంన్యూస్)

తల్లాడ మండలం జగన్నాధపురం గ్రామానికి చెందిన పులబాల వెంకటేశ్వరరావు కృష్ణకుమారి దంపుతుల కుమారుడు పులబాల సైదేశ్వర్ రావు మంగళ స్థానాల వేడుక కార్యక్రమంలో పాల్గొని కాబోయే నూతన వరుడుని అక్షింతలు వేసితల్లాడ మండల కాంగ్రెస్ పార్టీ నాయకులుఆశీర్వదించారు.ఈ కార్యక్రమంలో తల్లాడ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కాపా సుధాకర్ బిల్లిపాడు గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకులు జక్కంపూడి కిషోర్ , సామినేని రామప్పారావు, రమేష్, నాగుల్ షేక్, వడ్డే రామారావు, యూత్ కాంగ్రెస్ ఉపాధ్యక్షులు వారాల అజయ్, షేక్ జమాల్ . బుజ్జి బాబు , తదితరులు పాల్గొన్నారు.

దేశం దాటినా అభిమానం జర్మనీలో కె.సి.ఆర్ జన్మదిన వేడుకలు

రాజన్న సిరిసిల్ల /ముస్తాబాద్ /ఫిబ్రవరి -16 (అక్షరం న్యూస్)

:తెలంగాణ రాష్ట్ర అభివృద్ధి శిల్పి, బీఆర్ఎస్ అధినేత, మాజీ ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు (కె.సి.ఆర్) జన్మదినాన్ని పురస్కరించుకుని

బీఆర్ఎస్ యువ నేత, కేటీఆర్ సేన వరంగల్ జిల్లా అధ్యక్షుడు మైనాల నరేష్, కేటీఆర్ సేన జర్మనీ అధ్యక్షుడు హరికృష్ణ సమక్షంలో ఘనంగా జన్మదిన వేడుకలను నిర్వహించారు. ప్రత్యేక కేక్ కట్ చేసి, కె.సి.ఆర్ కు శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ సందర్భంగా మైనాల నరేష్ మాట్లాడుతూ, తెలంగాణ ప్రజల భవిష్యత్తు కోసం కె.సి.ఆర్ నాయకత్వం మళ్లీ అవసరం అని అభిప్రాయపడ్డారు. కేటీఆర్ సేన రాష్ట్ర అధ్యక్షుడు మనోహర్ ఆదేశాల మేరకు జర్మనీలో ఉన్న కేటీఆర్ సేన సభ్యులు కూడా కె.సి.ఆర్ మళ్లీ సీఎం కావాలని అందుకు అనుకూలంగా పని చేస్తామని తెలియజేసారు.

ఉత్తునూర్ లో వైభవంగా ఖండేరాయ మహాదేవుని ఉత్సవాలు

కామారెడ్డి జిల్లా, సదాశివనగర్,ఫిబ్రవరి 16 ((అక్షరం న్యూస్)

సదాశివనగర్ మండలంలోని ఉత్తునూర్ గ్రామంలో శ్రీ ఖండేరాయ మహాదేవుని 22 వ వార్షికోత్సవ ఉత్సవాలు అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయాన్ని రంగురంగుల పూలతో అందంగా అలంకరించారు. పురోహితులు వేద మంత్రలతో మండల పూజ, ముఖ్యదేవతా పూజ, హవహనము పూజా కార్యక్రమాలు నిర్వహించారు. భక్తులు భక్తిశ్రద్ధలతో స్వామివారికి పూజలు నిర్వహించి తీర్థప్రసాదాలు స్వీకరించారు. మూల విరాట్ కు సహస్ర ఘాటాభిషేకం నిర్వహించారు. గ్రామంలోని ప్రధాన వీదుల గు%శీ%డా కలశాలు ఊరేగింపుగా తీసుకు వచ్చి స్వామివారికి జలాభిషేకం చేశారు. అనంతరం బోనాల తీశారు. రాత్రి ఒగ్గు కథ కార్యక్రమానికి వివిధ గ్రామాల నుండి ప్రజలు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.

సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను లబ్ధిదారులకు పంపిణీ..

మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు..

ఖమ్మం/ స్టాఫ్ రిపోర్టర్ ఫిబ్రవరి 16 (అక్షరంన్యూస్)

తల్లాడ మండలంలో ఆదివారం ప్రతి గ్రామంలో సత్తుపల్లి నియోజకవర్గ శాసనసభ్యులు శ్రీమతి డాక్టర్ మట్టా రాగమయి దయానంద్ విజయ్ కుమార్ ఆదేశాల మేరకు ప్రతి గ్రామంలో తల్లాడ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కాపా సుధాకర్ అధ్యక్షతన ప్రతి లబ్ధిదారునికి ఇంటింటికి తిరిగి సీఎంఆర్ఎఫ్ చెక్కులను పంపిణీ చేశారు..ఈ కార్యక్రమంలో మండల యూత్ కాంగ్రెస్ నాయకులు మరియు ప్రతి గ్రామం లో కాంగ్రెస్ పార్టీ నాయకులు మరియు లబ్ధిదారులు పాల్గొన్నారు.

దామాషా ప్రకారం మా వాటా తేల్చాలి..

- **మున్నూరుకాపు కులగణన రీ సర్వే చేయాలి..**
- **లేకపోతే దశలవారీ ఉద్యమాలు తప్పవు...**

ఖమ్మం/ స్టాఫ్ రిపోర్టర్ ఫిబ్రవరి 16 (అక్షరంన్యూస్)

ప్రభుత్వం దామాషా ప్రకారం మా వాటాను తేల్చాలని మున్నూరుకాపు సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు ఆకుల గాంధీ డిమాండ్ చేశారు.ఆదివారం ఖమ్మం నగరంలోని జమ్మిబండ సెంటర్ వద్ద ఉన్న అసంఘం హాస్టల్ ప్రాంగణం లో రాష్ట్ర పిలుపు మేరకు జిల్లా అధ్యక్షులు పార నాగేశ్వరరావు అధ్యక్షతన ప్రభుత్వం కులగణన సర్వేలో మున్నూరుకాపు జనాభాను తక్కువగా చేసి చూపించడంపై రచ్చబండ కార్యక్రమం ను నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఆకుల గాంధీ,రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పసుపులేటి దేవేందర్,ట్రస్ట్ బోర్డ్ అధ్యక్ష,కార్యదర్శులు మేకల బిక్షయ్య,కనిశెట్టి నర్సయ్య,గౌరవ సలహాదారులుమెంతుల శ్రీశైలం,టౌన్ అధ్యక్ష,కార్యదర్శులు మడూరి పూర్ణచందర్ రావు,ముత్యం ఉప్పల్ రావు,మాజీ కార్పొరేటర్ శీలంశెట్టి వీరభద్రం, పాలేరు నియోజకవర్గ ఇంచార్జ్ మారీశెట్టి వెంకటేశ్వరరావు వచ్చారు.ఈ సందర్భంగా గాంధీ మాట్లాడుతూ ఇటీవల ప్రభుత్వం జరిపిన కులగణన సర్వేలో తమ కుల జనాభాను తక్కువగా చూపించారని,సర్వే ను రీ సర్వే చేయాలని ఆయన ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు.జనాభా ను తక్కువ చేసి చూపించడం వల్ల రాజ్యాంగ బద్ధంగా మాకు అందాల్సిన సంక్షేమ ఫలాలు మాకు దూరమవుతాయని అన్నారు.తక్షణమే తప్పుడు లెక్కను సరిచేసి మున్నూరుకాపు జనాభా లెక్కను పారదర్శకంగా చూపించాలని ప్రభుత్వాన్ని ఆయన డిమాండ్ చేశారు.రేపు (సోమవారం) కలెక్టరేట్ లో జరిగే ప్రజావాణి కార్యక్రమంలో కలెక్టర్ కు వినతిపత్రం అందజేసేందుకు మున్నూరుకాపు కుల జనాభా పెద్ద సంఖ్యలో తరలిరావాలని పిలుపునిచ్చారు.

ఈ రచ్చబండ కార్యక్రమంలో కార్పొరేటర్ లు తోట వీరభద్రం, మాటేటి నాగేశ్వరరావు,సీనియర్ నాయకులు గుండపునేని నరసింహారావు, సీనియర్ సిటిజన్ అసోసియేషన్ నాయకులు కేదాసు నర్సయ్య, మాజీ జడ్పిటిసి పసుపులేటి వెంకటి,మేకల నాగేందర్,పులిరాజు వెంకటేశ్వర్లు, శెట్టి భాస్కర్ ,పగడాల కిషోర్,గొట్టం శ్రీనివాసరావు, సముద్రాల శ్రీనివాసరావు, మాటేటి రామారావు, మాటేటి కిరణ్,మాటేటి రాకేష్,ఆకుల రాంబాబు, ఆకుల సురేష్,రాపర్తి రాజా తదితరులు పాల్గొన్నారు..

పల్లెల్లో మొదలైన స్థానిక ఎన్నికల సందడి!

ఓదెల/ పెద్దపల్లి ఫిబ్రవరి 16(అక్షరం న్యూస్)

తెలంగాణ పల్లెల్లో స్థానిక సంస్థల ఎన్నికల సందడి నెలకొంది. స్థానిక ఎన్నికల కోసం నోటిఫికేషన్ విడుదల కాకపోయినా ఎన్నికల నిర్వహణకు అవసరమైన ముందస్తు ఏర్పాట్లన్నీ రాష్ట్ర ప్రభుత్వం చకచకా చేస్తోంది. మరో పక్క రాజకీయ పార్టీలు కూడా ఎన్నికల్లో సత్తా వాటేందుకు సమాయత్తం అవుతున్నాయి. అధికారంలో ఉన్న కాంగ్రెస్ పార్టీ ఇప్పటికే బిఆర్ఎస్, నే తాలను స్థానిక ఎన్నికల్లో క్లీన్ స్వీప్ చేసి సత్తా చాటాలని చూస్తోంది. టీపీసీసీ చీఫ్ తన పార్టీ నాయకులు, కార్యకర్తలకు ఈ మేరకు దిశానిర్దేశం కూడా చేశారు. పీసీసీ చీఫ్ భాధ్యతల అనంతరం మొదటిసారి ఎన్నికలు కావడంతో స్థానిక ఎన్ని కలను ఆయనతోపాటు సిఎం రేవంత్, తదితర మంత్రులు, ఆయా నియోజకవర్గాల్లోని ఎమ్మెల్యేలు సవాళ్లు స్వీకరి స్తున్న తరుణంలో ప్రతివక్షాలు సైతం స్థానికపోరులో ఎలా గైన అధికార పార్టీని చిత్తుచేస్తూ, గ్రామాల్లో ఆయా పార్టీల జెండాలను ఎగిరేసేందుకు తగ్గట్టుగానే పన్నాగాలు పన్ను తూ.గ్రామీణ ప్రాంతాల్లోని నాయకత్వంపై దృష్టి సారిం చారు గ్రామ స్థాయిలో ఆర్థికంగా, సామాజికంగా బలమైన నాయకుడు ఎవరనే విషయంలో సర్వే కూడా చేయిస్తున్నా రు. బలమైన నాయకుడు, ప్రజాదరణతోపాటు ఆర్థికంగా బలమైన నేత ఏపార్టీలో ఉన్నా పర్వాలేదనే ఉద్దేశంతో

ముందుకెళ్తున్నారు. గెలుపు గుర్రమని భావిస్తే చాలు వారిన తమవైపు రాక్కోవాలనే ఆలోచనతో పావులు కదుపుతున్నా రు. ఈ విషయంలో బీఆర్ఎస్ పరిస్థితి కొంత దయనీ యంగా ఉన్న తమపార్టీ నుంచి ఇప్పటికే కాంగ్రెస్ పార్టీలోకి చేరుతున్న వారిని అడ్డుకున్నే ప్రయత్నంలో నిమగ్నమయ్యారు ప్రస్తుతం పార్టీ మారకుండా అడ్డుకునే స్థోమత లేక చేతులెత్తేస్తోంది. అధికారంలో లేనిపార్టీలో ఉంటే ఐదేళ్లపాటు ఏం చేయలే మని, పదేళ్లు వెనకబడిపోతామనే భావనతో సాధారణ కార్యకర్త కూడా ఆలోచిస్తున్నాడు. ఇది బీఆర్ ఎస్ ను దెబ్బతీస్తోంది. రాష్ట్రంలో అధికారంలో లేని పార్టీతో ఇంకా కొనసాగితే స్థానిక ఎన్నికల అవకాశాన్ని చేజార్చుకు న్నట్లే అవుతుందనే భావనతో ఆశమవులు ఇంకా బీఆర్ ఎస్ లోనే కొనసాగితే గ్రామస్థాయిలో అధికారం దక్క కుండా పోతుందనే భావనతో పార్టీలు మారేందుకు జంప్ జిలానీలు ఆలోచిస్తున్నారు. కాంగ్రెస్ పార్టీలో చేరితే గెలవచ్చనే భావనతో అదృష్టం బాగుంటేఎన్నికల్లో గెలవొచ్చనే తరహా ఆలోచనలు చేస్తున్నారు. ఒకవేళ పోటీ చేసే అవకాశం రాకపోయినా, పోటీ చేసి గెలవక పోయినా పార్టీలో అభివృద్ధి పనుల కాంట్రాక్టులు, అధికార పార్టీని అడ్డం పెట్టుకుని దందాలు, పైరవీలు, సెటిల్మెంట్లు ఒకటేమి అన్ని చేసుకోవచ్చాలే భావనతో మెలుగుతున్నారు ఇక

వచ్చేవారిని కాంగ్రెస్ పార్టీ ముందు అచితూచి చేర్చుకోవాలని నాయకత్వం ఆలోచిస్తుంది అప్పటికీ పార్టీలో ఉన్న పాత అందడంతో నష్టమే ఎక్కువగా ఉంటుందన్న అభిప్రా యాన్ని జిల్లా నాయకత్వం ఆరిష్టానానికి నివేదిస్తుం సమస్యలన్నీ అధిగమించి ముందుకెళ్లాలనే ఆలోచనతో. కాంగ్రెస్ పార్టీ దూకుడుగా ముందుకెళ్తాంది. స్థానిర ఎన్నికల్లో గతంలో పోటీ ద్విముఖంగా ఉండేది. ఇప్పుడు పరిస్థితుల్లో మూడు పార్టీలు బలంగానే ఉన్నాయి. దీంతో పోల్ అన్ని చోట్లా త్రిముఖంగా జరిగే అవకాశాలే ఉన్నాయ ని రాజకీయానుభవం ఉన్న సీనియన్లు చెబుతున్నారు.' కాంగ్రెస్ పార్టీ మద్దతుతో స్థానికంలో పోటీ చేస్తే ప్రభుత్వ వ్యవస్థలన్నీ సహకరిస్తాయనే నమ్మకం కూడా ఉంది. ఎందుకంటే బీఆర్ఎస్ అధికారంలో ఉన్న పదేళ్లపాటు ఆశావహులు ప్రతి ఎన్నికల్లో ప్రత్యక్షంలో పాల్గొన్న సందర్భాలున్నాయి. అనుభవాన్ని బట్టి వ్యవస్థ మార్కుందని స్థానిక సంస్థల వెళ్లే ఎక్కువ పార్టీలు ఫోకస్ పెట్టి ఇప్పటినుండే పల్లెల్లో జోరుగా సిట్టింగ్లు పార్టీలు మొదలుపెట్టిన నాయకులు చివరికి ఎవరికి పట్టం కడతారో వేసి చూడాల్సి ఉంది.

బంజారా జాతి మహనీయులు సంత్ సేవాలాల్ : ఎమ్మెల్యే తలసాని

సికింద్రాబాద్, ఫిబ్రవరి 15(అక్షరం న్యూస్)

బంజారా జాతి ఔన్నత్యాన్ని ప్రపంచానికి చాటి చెప్పిన మహనీయులు సంత్ సేవాలాల్ అని మాజీమంత్రి, సనత్ నగర్ ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్ యాదవ్ అన్నారు. శనివారం అమీర్ పేట డివిజన్ లోని బాపూనగర్ లో నిర్వహించిన సేవాలాల్ 286 వ జయంతి కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా సేవాలాల్ చిత్ర పటం వద్ద నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్ యాదవ్ మాట్లాడుతూ గిరిజనులకు దశ దిశ ను బోధిస్తూ సన్మార్గంలో నడిపించేందుకు కృషి చేశారని పేర్కొన్నారు. జంతుబలిని తీవ్రంగా వ్యతిరేకించారని చెప్పారు. ధర్మ ప్రచారం, ఆర్థిక సంస్కరణలు, మత మార్పిడులను అరికట్టారని అన్నారు. అటువంటి గొప్ప వ్యక్తి జన్మదిన వేడుకలను పండుగ మాదిరిగా జరుపుకోవడం సంతోషంగా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ అమీర్ పేట డివిజన్ ప్రధాన కార్యదర్శి నామన సంతోష్ మణి కుమార్, నాయకులు అశోక్ యాదవ్, కూతురు నర్సింహ, శేఖర్, ప్రకాష్ గౌడ్, బలరాం, నిర్వహకులు హరిసింగ్, గోపిలాల్ చౌహాన్ తదితరులు పాల్గొన్నారు.

రెండు వరుసల రహదారి కొరకు చెవిలో పువ్వు పెట్టుకుని వినూత్న నిరసన

రాజన్న సిరిసిల్ల /ముస్తాబాద్ /ఫిబ్రవరి –16(అక్షరం న్యూస్)

ముస్తాబాద్ మండల కేంద్రం లో ముస్తాబాద్ నుండి మోహినికుంట వరకు దుబ్బాక వెళ్లే రహదారి నిర్మాణం చేపట్టాలని కేటీఆర్ సేన ఆధ్వర్యంలో చెవిలో పువ్వు పెట్టుకొని వినూత్న నిరసన తెలిపారు ఈ సందర్భంగా మాట్లాడుతూ

గతంలో ఈ రహదారి కొరకు కేటీఆర్ గతంలో రు.14 కోట్లు మంజూరు చేయించారాని . ఆ పనుల కొరకు టెండర్లు పిలిచి అగ్రిమెంట్ అయిన రహదారులను కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన తర్వాత జిఓ ద్వారా రహదారి రద్దు చేసి, ఆ రోడ్డును రోడ్డు భవనాల శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి తన నల్గొండ జిల్లాకు తరలించ్చుకపోయాడని ఏద్దేవా చేసారు. రాజన్న సిరిసిల్ల జిల్లా కాంగ్రెస్ నాయకత్వం నియో జకవర్గానికి నిధులు తెచ్చింది లేదు కానీ వచ్చిన రోడ్లు కూడా కాపాడుకోలేక పోయారని అన్నారు . ప్రభుత్వం 13 నెలల సమయం లో రహదారి నిర్మాణం పై పట్టించుకోలేదని అన్నారు ఎమ్మెల్సీ ఎన్నికల కోడ్ అనంతరం ముస్తాబాద్, మద్దికుంట మోహినికుంట గ్రామాల ప్రజలందరిని కలుపుకొని రహదారి నిర్మాణం కొరకు ఉద్యమించి కాంగ్రెస్ ప్రభుత్వం నుండి రహదారి నిర్మాణం మంజూరు సాధించుకుంటామని అన్నారు ఈ కార్యక్రమంలో కేటీఆర్ సేన రాష్ట్ర అధ్యక్షులు మెంగని మనోహర్, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శీలం స్వామి, మండల అధ్యక్షుడు వంగూరి దిలీప్, ఎండి.జహంగీర్, కరెడ్ల మల్లారెడ్డి, నరేంద్ర చారి, పోతారం సతీష్, మనీష్, వసంత్, శ్రావణ్ కుమార్, శ్రీకాంత్, మహేష్, వెంకటేష్, అశోక్, దేవేందర్, రాజు, శ్రీనివాస్, ఆనంద్, వంశీ, లక్ష్మణ్, స్వామి, రంజిత్ రాజు టిల్లు తదితరులు పాల్గొన్నారు

మత్తడి దగ్గర కేసీఆర్ చిత్ర పటానికి పాలాభిషేకం...

రాజన్న సిరిసిల్ల /ముస్తాబాద్ /ఫిబ్రవరి –16(అక్షరం న్యూస్)

ముస్తాబాద్ మండలంలోని మద్దికుంట గ్రామంలో మత్తడి దుంకుతున్న చెరువు దగ్గర కేటీఆర్ సేన ఆధ్వర్యంలో బీఆర్ఎస్ పార్టీ నాయకులు అపర భగీరథుడు తన ముందుచూపుతో తెలంగాణను సస్యశ్యామలం చేసిన తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ చిత్రపటానికి పాలాభిషేకం చేసారు . ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ కెసిఆర్ తెలంగాణ రైతాంగం కొరకు కాలేశ్వరం ప్రాజెక్టు కట్టించి ఎత్తిపోతల ద్వారా ఆ ప్రాజెక్టులను నింపి ఆ ప్రాజెక్టుల పరిసర ప్రాంతంలో ఉన్నటువంటి చెరువులు కుంటలను నింపడానికి కాలువలను తవ్వించి తెలంగాణ రైతాంగానికి నీటికష్టం లేకుండా చేసినటువంటి దర్శనికుడు రైతు ప్రదాత కేసీఆర్ గారని అన్నారు. ఈ కార్యక్రమంలో కేటీఆర్ సేన రాష్ట్ర అధ్యక్షులు మెంగని మనోహర్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శీలం స్వామి కేటీఆర్ సేన మండల అధ్యక్షులు వంగూరి దిలీప్, మద్దికుంట బీఆర్ఎస్ పార్టీ గ్రామ అధ్యక్షుడు కదిరె భూమయ్య, కదిరె తిరుపతి, కదిరె స్వామి గౌడ్, సూత్రం వేణు, దోనుకుల కరుణాకర్, సంఘం సునీల్, మండల దేవయ్య, గోక దేవరాజు, శాగల రాకేష్, కొర్రె సునీల్ కొల్లమద్ది నితిన్,ఎండి.జహంగీర్, కరెడ్ల మల్లారెడ్డి, కోడె శ్రీనివాస్, ఆంజనేయులు, నరేంద్ర చారి, పోతారం సతీష్, సంజీవ్, మనీష్, వసంత్, శ్రావణ్ కుమార్, శ్రీకాంత్, మహేష్, వెంకటేష్, అశోక్, దేవేందర్, రాజు, శ్రీనివాస్, ఆనంద్, వంశీ, లక్ష్మణ్, స్వామి, రంజిత్ రాజు టిల్లు తదితరులు పాల్గొన్నారు

ఘనంగా కేసీఆర్ ముందస్తు జన్మదిన వేడుకలు

రాజన్న సిరిసిల్ల /ముస్తాబాద్ /ఫిబ్రవరి –16(అక్షరం న్యూస్)

బీఆర్ఎస్ అధినేత కల్వకుంట్ల చంద్ర శేఖర్ రావు జన్మదినాన్ని (ఫిబ్రవరి 17) పురస్కరించుకొని ఆదివారం ముందస్తుగా కేటీఆర్ సేన ఆధ్వర్యంలో కేసీఆర్ జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు.కేక్ కట్ చేసి సీఎంకు శుభా కాంక్షలు తెలిపారు ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ.. అరవై ఏళ్ల స్వరాష్ట్ర కలను సాకారం చేసి, తొమ్మిదిన్నర యేండ్ల పాలనలో తెలంగాణను దేశానికే ఆదర్శంగా నిలిపి, అభివృద్ధి, సంక్షేమాలకు చిరునామాగా నిలిపిన కేసీఆర్ ధీర్ఘాయుష్యుతో, ఆయురారోగ్యాలతో వర్ధిల్లాలని, మళ్లీ తెలంగాణా ముఖ్యమంత్రి కావాలని కోరుకున్నారు ఈ కార్యక్రమం లో కేటీఆర్ సేన రాష్ట్ర అధ్యక్షులు మెంగని మనోహర్ కేటీఆర్ రాష్ట్ర సేన ప్రధాన కార్యదర్శి శీలం స్వామి. కేటీఆర్ సేన ముస్తాబాద్ మండల అధ్యక్షులు వంగూరి దిలీప్ ఎండి.జహంగీర్, కరెడ్ల మల్లారెడ్డి,కోడె శ్రీనివాస్ నరేంద్ర చారి, పోతారం సతీష్, మనీష్, వసంత్, శ్రావణ్ కుమార్, శ్రీకాంత్, మహేష్, వెంకటేష్, అశోక్, దేవేందర్, రాజు, శ్రీనివాస్, ఆనంద్, వంశీ, లక్ష్మణ్, స్వామి, రంజిత్ రాజు టిల్లు తదితరులు పాల్గొన్నారు.

క్రీడోదయం

పవన్ కళ్యాణ్ ను కలిసిన రాజేంద్ర ప్రసాద్

ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ను ప్రముఖ నటుడు రాజేంద్ర ప్రసాద్ ఆదివారం మధ్యాహ్నం మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా వారు పలు విషయాలు చర్చించుకొన్నారు. పాత జ్ఞాపకాలను నెమరువేసుకున్నారు. అనంతరం పవన్‌కల్యాణ్‌ను ఆయన సన్మానించారు. రాజేంద్ర ప్రసాద్‌ను పవన్ ఆత్మీయ ఆలింగనం చేసుకున్నారు. ఈ ఫొటోలు ప్రస్తుతం నెట్టింట వైరల్ అయ్యాయి. మంగళగిరిలోని క్యాంపు కార్యాలయంలో ఈ భేటీ జరిగింది. ఇటీవల పవన్ కళ్యాణ్ దక్షిణాది రాష్ట్రాల్లో ప్రముఖ దేవాలయాలను అయన సందర్శించారు. ప్రస్తుతం పవన్ కళ్యాణ్ హరిహర వీరమల్లు(, ఉస్తాద్ భగత్ సింగ్, ఓజి చిత్రాల్లో నటిస్తున్నారు.

ఎన్టీఆర్ కు కృష్ణవేణి ఇచ్చిన రెమ్యూనరేషన్ ఎంతో తెలుసా

అప్పుడే యన్టీఆర్ లో ఓ గొప్ప నటుడున్నాడని ప్రసాద్ గ్రహించారు. అందువల్ల ప్రోత్సహించారు. చిత్రసీమకు రమ్మని ఆహ్వానించారు. కానీ, రామారావు చదువు కాగానే కొంతకాలం ప్రభుత్వ ఉద్యోగం చేయడం, ఆ తరువాత అక్కడి వాతావరణం నచ్చక రాజీనామా చేయడం జరిగాయి. అప్పుడు మద్రాసు వెళ్ళాలని నిర్ణయించారు.

నటరత్న తొలి చిత్రంగా నిలచిన 'మనదేశం' నిర్మించిన నటి కృష్ణవేణి (%ఖతీఅంష్టఖుజవఅఅ%) ఫిబ్రవరి 16 తెల్లవారుఝామున కన్నుమూశారు. 'మన దేశం'లో (%మీఖుఽవఖుఎ%) యన్టీఆర్ కు (%చీ=%)అవకాశం లభించడం.. ఆయన అభినయానికి అందుకున్న పారితోషికం... విడుదలయ్యాక సినిమా సాగిన వైనం అన్నీ ఆసక్తి కలిగిస్తాయి.'మనదేశం' చిత్రాన్ని తెరకెక్కించక మునుపే దర్శకుడు యల్వీ ప్రసాద్ తగిన నటీనటుల అన్వేషణ కోసం నాటకాలు చూస్తూ సాగారు. ఆ సమయంలోనే విజయవాడలో యన్టీఆర్ వేసిన నాటకం చూశారు. అప్పుడే యన్టీఆర్ లో ఓ గొప్ప నటుడున్నాడని ప్రసాద్ గ్రహించారు. అందువల్ల ప్రోత్సహించారు. చిత్రసీమకు రమ్మని ఆహ్వానించారు. కానీ, రామారావు చదువు కాగానే కొంతకాలం ప్రభుత్వ ఉద్యోగం చేయడం, ఆ తరువాత అక్కడి వాతావరణం నచ్చక రాజీనామా చేయడం జరిగాయి. అప్పుడు మద్రాసు వెళ్ళాలని నిర్ణయించారు. అప్పటికే 'మనదేశం' షూటింగ్ మొదలయింది. ఈ చిత్రాన్ని మీర్జాపురం రాజా వారి సతీమణి నటి కృష్ణవేణి నిర్మించి, నాయికగా నటించారు.

'మనదేశం' లో యన్టీఆర్ నెగెటివ్ షేడ్స్ ఉన్న పోలీస్ అధికారి పాత్రలో నటించి మెప్పించారు. అందుకు గానూ ఆయనకు రెండు వందల యాభై రూపాయలు పారితోషికం అందించారు కృష్ణవేణి. ఏ ముహూర్తాన కృష్ణవేణి రామారావుకు ఆ మొత్తం అందించారో కానీ తరువాతి రోజుల్లో సూపర్ స్టార్ గా సౌత్ లోనే అత్యధిక పారితోషికం (%చీ= ఖీఅతీర్ =వఎబఅవతీఖ్అశీఅ%) పుచ్చుకొనే స్థాయికి చేరారు ఎన్టీఆర్! అందుకే కృష్ణవేణిది లక్కీ హ్యాండ్ అని అప్పటి సినీ జనం అంటూ ఉండేవారు. చిత్తూరు నాగయ్య, సి.హెచ్.నారాయణరావు అప్పటికే పేరున్న నటులు.. వారితో కలసి రామారావు వంటి కొత్త నటుడు ఎలా నటిస్తారో అనుకున్నారు... కానీ, అదరక బెదరక తన పాత్రను తాను ప్రతిభావంతంగా పోషించారు రామారావు... ఆయన ప్రతిభతోనే అగ్ర పథానికి చేరుకున్నారని కృష్ణవేణి చెబుతుండేవారు.

'మనదేశం' చిత్రానికి ఘంటసాల సంగీతం సమకూర్చారు. రేలంగి ఇందులో పోలీస్ వెంకటస్వామి పాత్రలో కనిపించారు. ఇందులోని పాటలు అప్పట్లో జనం నోళ్ళలో విశేషంగా చిందులు వేశాయి. తరువాతి రోజుల్లో దర్శకుడిగా మంచి పేరు సంపాదించిన తాతినేని ప్రకాశరావు ఈ సినిమాలో బిట్ రోల్ లో కనిపించారు. ఇలా పలు విశేషాలతో రూపొందిన 'మనదేశం' చిత్రం 1949 నవంబర్ 24న విడుదలయింది. ఈ చిత్రానికి ప్రముఖ బెంగాలీ రచయిత శరత్ చంద్ర ఛటోపాధ్యాయ్ రాసిన 'విప్రదాస్' ఆధారం. ఆ కథకు ఎల్వీ ప్రసాద్ స్క్రీన్ ప్లే రాయగా, సముద్రాల సీనియర్ మాటలు, పాటలు పలికించి ఆకట్టుకున్నారు. నటుడిగా, రాజకీయ నేతగా ఎన్టీ ఆర్ అందుకోని ఎత్తులు లేవు. అంత గొప్ప వ్యక్తిని తెలుగు తెరకు పరిచయం చేసిన నిర్మాతగా కృష్ణవేణి పేరు తెలుగు సినిమా రంగంలో చిరస్థాయిగా నిలిచిపోతుంది.

జోరుగా భారత్ ప్రాక్టీస్

చాంపియన్స్ ట్రోఫీ కోసం భారత జట్టు శనివారమే దుబాయ్‌లో అడుగుపెట్టింది. ఈనెల 20న బంగ్లాదేశ్‌తో తొలి మ్యాచ్ ఆడనుండగా, దీనికి ముందు జట్టుకు ఎలాంటి వామప్ మ్యాచ్ లేవు. అందుకే విశ్రాంతి తీసుకోకుండా...

చాంపియన్స్ ట్రోఫీ కోసం భారత జట్టు శనివారమే దుబాయ్‌లో అడుగుపెట్టింది. ఈనెల 20న బంగ్లాదేశ్‌తో తొలి మ్యాచ్ ఆడనుండగా, దీనికి ముందు జట్టుకు ఎలాంటి వామప్ మ్యాచ్ లేవు. అందుకే విశ్రాంతి తీసుకోకుండా ఆదివారం మధ్యాహ్నం నుంచే స్థానిక ఐసీసీ ఎకాడమీలో ప్రాక్టీస్ ఆరంభించింది. బోర్డు కొత్త నిబంధనల ప్రకారం జట్టులో ఎవరికీ ఆప్షనల్ ప్రాక్టీస్ అంటూ లేకపోవడంతో కెప్టెన్ స్థాయి నుంచి జూనియర్ ప్లేయర్ వరకు అంతా విధిగా నెట్స్‌లో పాల్గొన్నారు. ఇటీవలే పునరాగమనం చేసిన వెటరన్ పేసర్ షమి.. కెప్టెన్ రోహిత్, విరాట్, గిల్‌లకు బౌలింగ్ చేశాడు. అంతకుముందు తను బౌలింగ్ కోచ్ మోర్కెల్‌తో సంభాషించాడు. ఈనేపథ్యంలో తన లెంగ్త్‌ను సరిచూసుకోవడం కనిపించింది.

భారత్ మ్యాచ్‌లకు అదనపు టిక్కెట్లు

చాంపియన్స్ ట్రోఫీలో భారత్ ఆడే మ్యాచ్‌లకు ఫుల్ డిమాండ్ నెలకొంది. దీంతో ఐసీసీ అదనపు టిక్కెట్లను కేటాయించింది. ఇందులో పాకిస్థాన్‌తో జరిగే మ్యాచ్ టిక్కెట్లయితే బుధవారం గంటన్నరలోనే అమ్ముడవడం విశేషం. కివీసతో పాటు తొలి సెమీస్ మ్యాచ్‌ల టిక్కెట్ల అమ్మకాలు మాత్రం నెమ్మదిగా సాగుతున్నాయి.

నేటినుంచే రంజీ సెమీస్

ముంబై కెప్టెన్ రహానె

విదర్భ సారథి అక్షయ్

నాగ్‌పూర్:డిఫెండింగ్ చాంపియన్ ముంబై.. విదర్భ జట్ల మధ్య రంజీట్రోఫీ సెమీఫైనల్ సోమవారం ఇక్కడ ప్రారంభం కానుంది. యశస్వీ జైస్వాల్ గాయంతో మ్యాచ్ నుంచి వైదొలగినా ముంబై పటిష్టంగానే కనిపిస్తోంది. కెప్టెన్ రహానె, శివమ్ దూబే, శార్దూల్ ఠాకూర్ వంటి స్టార్లతో ఆ జట్టు కళకళలాడుతోంది. అయితే ఈ సీజన్‌లో ముంబై టాపార్డర్ కాకుండా లోయరార్డర్ బ్యాటర్లు భారీ స్కోర్లతో జట్టును ఆదుకుంటున్నారు. ఇక సెమీసలో టాపార్డర్ కూడా రాణిస్తే ముంబైకి తిరుగుండదు. మరోవైపు కరుణ్ నాయర్, కెప్టెన్ అక్షయ్‌తో కూడిన విదర్భ ఫ్రంట్‌లైన్ బ్యాటింగ్ విభాగం ఈ సీజన్‌లో పరుగుల వరద పారిస్తోంది. ఈనేపథ్యంలో సెమీస్ పోరు రసవత్తరంగా సాగడం ఖాయంగా కనిపిస్తోంది. అహ్మదాబాద్‌లో జరిగే మరో సెమీఫైనల్లో గుజరాత్..కేరళతో తలపడనుంది.

ఉప్పల్‌లో 9, వైజాగ్‌లో 2..12 డబుల్ హెడర్‌లు

మార్చి 22న ప్రారంభం

మే 25న ఈడెన్‌లో ఫైనల్

ఐపీఎల్ పూర్తి షెడ్యూల్ విడుదల

న్యూఢిల్లీ: మండు వేసవిలో క్రికెట్ ప్రేమికులను ఉర్రూతలూగించే ఇండియన్ ప్రీమియర్ లీగ్ (ఐపీఎల్) పూర్తి షెడ్యూల్‌ను బీసీసీఐ వెల్లడించింది. ఈ లీగ్ 18వ సీజన్ మార్చి 22 నుంచి ఆరంభమై మే 25న జరిగే ఫైనల్‌తో ముగుస్తుంది. ఇందులో భాగంగా 65 రోజుల పాటు దేశంలోని 13 నగరాల్లో మొత్తంగా 74 మ్యాచ్‌లు జరుగనున్నాయి. తొలి మ్యాచ్‌లో డిఫెండింగ్ చాంపియన్ కోల్‌కతా నైట్‌రైడర్స్– రాయల్ చాలెంజర్స్ బెంగళూరు తలపడనున్నాయి. ఆరంభ, ఫైనల్ మ్యాచ్‌లకు కూడా ఈడెన్ గార్డెన్స్ వేదిక కానుంది. ఇక షెడ్యూల్‌లో 12 డబుల్ హెడర్ (ఒకే రోజు రెండు) మ్యాచ్‌లున్నాయి. ఎప్పటిలాగే వైజాగ్‌ను ఢిల్లీ క్యాపిటల్స్, ధర్మశాలను పంజాబ్ కింగ్స్, గువాహటిని రాజస్థాన్ రాయల్స్ ఫ్రాంచైజీలు తమ రెండో హోమ్ గ్రౌండ్‌గా ఎంచుకున్నాయి. దీంతో ఆయా వేదికల్లో రెండేసి మ్యాచ్‌లు జరుగనుండగా, ధర్మశాల మాత్రం మూడు మ్యాచ్‌లకు ఆతిథ్యం ఇవ్వనుంది. వైజాగ్‌లో మార్చి 24న లఖ్‌నవూ సూపర్ జెయింట్స్, 30న సన్‌రైజర్స్ హైదరాబాద్‌తో ఢిల్లీ జట్టు తలపడుతుంది.

ప్లేఆఫ్స్‌కు హైదరాబాద్ ఆతిథ్యం

గతేడాది ఉప్పల్ మైదానం ఏడు లీగ్ మ్యాచ్‌లకు ఆతిథ్యమివ్వగా.. ఈసారి ఆ సంఖ్య పెరిగింది. ఎందుకంటే ప్లేఆఫ్సలో భాగంగా క్వాలిఫయర్ 1, ఎలిమినేటర్ మ్యాచ్‌లు ఇక్కడ జరగనుండడమే. దీంతో హైదరాబాద్‌లో జరిగే మొత్తం మ్యాచ్‌ల సంఖ్య తొమ్మిదికి పెరిగింది. ఇక మార్చి 23న ఉప్పల్ స్టేడియంలో సన్‌రైజర్స్ జట్టు రాజస్థాన్ రాయల్స్‌తో తమ ఆరంభ మ్యాచ్‌ను ఆడనుంది. అలాగే క్వాలిఫయర్ 2, ఫైనల్ మ్యాచ్‌లకు కోల్‌కతాలోని ఈడెన్ గార్డెన్స్ వేదిక కానుంది.

సన్‌రైజర్స్ హైదరాబాద్ షెడ్యూల్

తేదీ	ప్రత్యర్థి	వేదిక	సమయం
మార్చి 23	రాజస్థాన్	హైదరాబాద్	మ.3.30
మార్చి 27	లఖ్‌నవూ	హైదరాబాద్	రా.7.30
మార్చి 30	ఢిల్లీ	విశాఖపట్నం	మ.3.30
ఏప్రిల్ 03	కోల్‌కతా	కోల్‌కతా	రా.7.30
ఏప్రిల్ 06	గుజరాత్	హైదరాబాద్	రా.7.30
ఏప్రిల్ 12	పంజాబ్	హైదరాబాద్	రా.7.30
ఏప్రిల్ 17	ముంబై	ముంబై	రా.7.30
ఏప్రిల్ 23	ముంబై	హైదరాబాద్	రా.7.30
ఏప్రిల్ 25	చెన్నై	చెన్నై	రా.7.30
మే 02	గుజరాత్	అహ్మదాబాద్	రా.7.30
మే 05	ఢిల్లీ	హైదరాబాద్	రా.7.30
మే 10	కోల్‌కతా	హైదరాబాద్	రా.7.30
మే 13	బెంగళూరు	బెంగళూరు	రా.7.30
మే 18	లఖ్‌నవూ	లఖ్‌నవూ	రా.7.30.

మహిళ సాధికారత, స్త్రీ శక్తిని చాటే 'నారి'

ఆమని కీలక పాత్ర పోషిస్తున్న చిత్రం 'నారి' (వికాస్ వశిష్ఠ, మౌనిక రెడ్డి, కార్తికేయ దేవ్, ప్రగతి, సునయన, ప్రమోదిని, నిత్య శ్రీ, కేదార్ శంకర్, రాజమండ్రి శ్రీదేవీ ఇరత పాత్రధారులు. షి ఫిల్మ్స్, హైదరాబాద్ స్టూడియోస్ బ్యానర్లపై శశి వంటిపల్లి నిర్మాతగా సూర్య వంటిపల్లి తెరకెక్కిస్తున్నారు. ఓ విద్యార్థిని ఈ సమాజంలో ఎదుర్కొనే కష్టాలు, సమస్యల నేపథ్యంలో తెరకెక్కుతున్న సినిమా ఇది. ఈ సినిమా టీజర్ ను స్త్రీ, శిశు సంక్షేమ శాఖా మంత్రి సీతక్క విడుదల చేసి చిత్ర బృందానికి శుభాకాంక్షలు తెలిపారు. హైకోర్టు జస్టిస్ శ్రీమతి రాధారాణి గారు, ఐఏఎస్ పూనం మాలకొండయ్య, ఐపీఎస్ జయచంద్ర గార్ల చేతుల మీదుగా ర్యాప్ సింగర్ సీషోర్ పాడిన 'ఈడు మగాడేంట్రా బుజ్జి' పాట 8 మిలియన్ల వ్యూస్‌తో సోషల్ మీడియాలో దూసుకుపోతోంది.

మహిళా దినోత్సవం సందర్భంగా ఈ చిత్రాన్ని మార్చి 7న రిలీజ్ చేయబోతోన్నట్టుగా మేకర్స్ ప్రకటించారు. తాజాగా ఈ సినిమా నుంచి ఓ పాటను రిలీజ్ చేశారు. ఈ పాటను చిన్మయి శ్రీపాద ఆలపించారు. వినోద్ కుమార్ విన్నుబాణీ అందరినీ ఆకట్టుకునేలా ఉంది. మహిళా సాధికారత, స్త్రీ శక్తిని చాటేలా ఈ పాటను ప్రసాద్ సానా రచించారు. దర్శకుడు సూర్య వంటిపల్లి మాట్లాడుతూ.. 'ఎప్పుడూ ఫీమేల్ ఓరియెంటెడ్ చిత్రాలు, మహిళల సమస్యల మీద తీస్తున్న చిత్రాలను ఆడియెన్స్ ఆదరిస్తుంటారు. ఈ చిత్రంలో ఆమని గారి నట విశ్వరూపం చూస్తారు. క్లైమాక్స్ కంటతడి పెట్టించేలా ఉంటుంది. అందరినీ ఆలోచింపజేసేలా ఈ సినిమా ఉంటుంద'ని అన్నారు. మహా శివరాత్రి సందర్భంగా ఈ మూవీ ట్రైలర్‌ను ప్రముఖ నిర్మాత చేతుల మీదుగా రిలీజ్ చేయబోతోన్నట్టుగా మేకర్స్ ప్రకటించారు.

అరైవల్ హొటల్స్ ను ప్రారంభించిన రానా దగ్గుబాటి

మాదాపూర్, దుర్గం చెరువు సమీపంలో వర్మ స్టీల్ వారి అరైవల్ హొటల్స్ రానా దగ్గుబాటి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో దర్శకుడు కొరటాల శివ, సినీ నిర్మాత సునీల్ నారంగ్, సినీ ఆర్టిస్టులు శ్రీనివాస్ రెడ్డి, శివాజీ, కృష్ణుడు, రజిత, భావన తదితరులు హాజరయ్యారు. ఈతరం హంగులతో అన్ని వసతులతో లగ్జరీ హాస్పిటాలిటీతో కూడిన ఈ హొటల్స్ ప్రారంభించడం ఆనందంగా ఉందని రానా అన్నారు. ఇది కేవలం ఒక హొటల్ కాదు గొప్ప అనుభవం. ఆతిథ్యం లో ఇంత ముందుచూపు తో కూడిన విధానాన్ని చూడటం ఆశ్చర్యంగా ఉంది. ఈ లాంచ్ లో భాగమైనందుకు నేను గౌరవంగా భావిస్తున్నాను. ఇది హాస్పిటాలిటీ రంగానికి గేమ్–ఛేంజర్" అని రానా అన్నారు. "అడ్వాన్స్డ్ స్మార్ట్ టెక్నాలజీ తో అత్యాధునిక గదులు %డ% సూట్ రూమ్స్ మా ప్రత్యేకత అని, ప్రపంచ స్థాయి చెఫ్ లను కలిగి ఉన్న ఫైన్ డైనింగ్ రెస్టారెంట్ సౌకర్యం ప్రత్యేక ఆతిథ్యం అని చైర్మన్ ఎ. వి. పి. వర్మ తెలిపారు.

చిత్రోదయం

'డాకు మహారాజ్' ఓటీటీ స్ట్రీమింగ్ ఎప్పుడంటే..

నందమూరి బాలకృష్ణ హీరోగా బాబీ కొల్లి () దర్శకత్వం వహించిన చిత్రం 'డాకు మహారాజ్' ప్రజ్ఞా జైస్వాల్, శ్రద్ధా శ్రీనాథ్, ఊర్వశీ రౌతేలా, బాబీ దేవోల్ (కీలక పాత్రలు పోషించారు. సంక్రాంతి కానుకగా జనవరి 12న విడుదలైన ఈ చిత్రం విజయాన్ని అందుకుంది. ఇప్పుడు ఓటిటీ లో స్ట్రీమింగ్ కు రెడీ అయింది. 'నెట్‌ఫ్లిక్స్' తాజాగా 'డాకు మహారాజ్' స్ట్రీమింగ్ డేట్‌ను ప్రకటించింది. ఫిబ్రవరి 21 నుంచి తమ ప్లాట్‌ఫామ్‌లో స్ట్రీమ్ కానుందని నెట్ ఫ్లిక్ తెలిపింది.

కథ:

చిత్తూరు జిల్లా మదనపల్లిలో ఈ కథ మొదలవుతుంది. అక్కడ కాఫీ ఎస్టేట్‌కి అధిపతి అయిన కృష్ణమూర్తి (సచిన్ ఖేడ్కర్) విద్యాసంస్థల్ని నడుపుతుంటాడు. తన మనవరాలు వైష్ణవి అంటే ప్రాణం. చిన్నప్పుడే తల్లి చనిపోవడంతో ఆ పాపని కుటుంబమంతా అల్లారు ముద్దుగా పెంచుతుంటుంది. అలాంటి వైష్ణవి ప్రాణాలకి లోకల్ ఎమ్మెల్యే త్రిమూర్తులు (రవికిషన్) నుంచి ముప్పు ఏర్పడుతుంది. దాంతో ఆ ఇంట్లోనే పనిచేస్తున్న తన సైన్యం నుంచి భోపాల్‌లో ఉన్న మహారాజ్ (బాలకృష్ణ)కి వర్తమానం అందుతుంది. వైష్ణవిని కంటికి రెప్పలా కాపాడతానని మాట ఇచ్చిన మహారాజ్ తన పేరుని నానాజీగా మార్చుకుని రంగంలోకి దిగుతాడు. ఇంతకీ ఈ మహారాజ్ ఎవరు?భోపాల్‌లో ఎందుకు ఉండాల్సి వచ్చింది?(%ఋఎబ మీఘ్లుతీఘుయ%) వైష్ణవికీ, ఆయనకీ సంబంధం ఏమిటి?ఈ కథతో బల్వంత్ ఠాకూర్ (బాబీ దేవోల్), నందిని (శ్రద్ధా శ్రీనాథ్), కావేరి (ప్రజ్ఞా జైస్వాల్)లకు సంబంధం ఏమిటనే విషయాలు తెలియాలంటే సినిమా చూడాల్సిందే!

తండ్రీ, కొడుకు కలిసి నటించిన 'బ్రహ్మ ఆనందం' మెప్పించిందా..

నటీనటులు: బ్రహ్మానందం, రాజా గౌతమ్, ప్రియా వడ్లమాని, తాళ్లూరి రామేశ్వరి, మిర్చి సంపత్, రాజీవ్ కనకాల, ప్రభాకర్, దివిజ, ఐశ్వర్యా హొలక్కల్ తదితరులు.

సాంకేతిక నిపుణులు

సినిమాటోగ్రఫీ: మితేష్ పర్వతనేని సంగీతం: శాండిల్యా పీసపాటి నిర్మాత: రాహుల్ యాదవ్ నక్కా దర్శకత్వం: ఆర్.వి.ఎస్.నిఖిల్

టాలీవుడ్‌కి కామెడీ కింగ్ బ్రహ్మానందం దాదాపు నాలుగు దశాబ్దాలుగా వెండితెరపై తనదైన శైలి నటనతో ఆకట్టుకున్న ఆయన ఈమధ్యన సినిమాలు చేయడం తగ్గించారు. చాలా సెలెక్టివ్‌గా, నటనకు ఆస్కారం ఉన్న పాత్రలు మాత్రమే చేస్తున్నారు. అలా చేసిన చిత్రమ్నే 'బ్రహ్మ ఆనందం'. బ్రహ్మానందం, ఆయన తనయుడు రాజా గౌతమ్ (%=ఘయి స్ర్రశీబ్ఘుఎ%) కలిసి నటించడం, ట్రైలర్లు, టీజర్లు ఆకట్టుకోవడంతో సినిమాకు మంచి బజ్ ఏర్పడింది. ప్రీ రిలీజ్ ఈవెంట్‌కు చిరంజీవి అతిథిగా వచ్చి సినిమా గురించి మాట్లాడటంతో మరింత హైప్ పెరిగింది. ఈ శుక్రవారం ప్రేక్షకుల ముందుకొచ్చిన ఈ చిత్రం ఏ మేరకు మెప్పించింది? రాజా గౌతమ్‌కు హీరోగా కమ్‌బ్యాక్ ఇచ్చిందా? అన్నది చూద్దాం.

కథ:

బ్రహ్మానందం(రాజా గౌతమ్) ఓ థియేటర్ ఆర్టిస్ట్. చిన్నప్పుడే తల్లిదండ్రులను కోల్పోతాడు. తాత మూర్తి (బ్రహ్మానందం), కుటుంబ సభ్యులు, స్నేహితులు కూడా దగ్గర లేకపోవడంతో నాకు నేనే అన్నట్లు స్వార్థంగా బతుకుతుంటాడు. ఎప్పటికైనా పెద్ద నటుడు కావాలన్నది తన కోరిక. దాని కోసం థియేటర్ ఆర్టిస్ట్‌గా ప్రయత్నాల్లో ఉండగా తన గురువు తనికెళ్ల భరణి సాయంతో ఢిల్లీలో జరుగుతున్న కళారంగ్ మహోత్సవంలో నాటకం వ్టేస అవకాశాన్ని అందిపుచ్చుకుంటాడు. అయితే ఇందులో పాల్గొనాలంటే స్పాన్సర్‌షిప్‌గా రూ.6 లక్షలు ఇవ్వాలని ఈవెంట్ ఆర్గనైజర్ డిమాండ్ చేస్తారు. స్నేహితుడు గిరి (వెన్నెల కిశోర్)పై ఆధారపడి బతికే అతనికి ఆరు లక్షలు పుట్టడం కష్టం అవుతుంది. సరిగ్గా అప్పుడే వృద్ధాశ్రమంలో ఉండే తన తాత మూర్తి అలియాస్ ఆనంద రామ్మూర్తి (బ్రహ్మానందం) తన పేరు మీద ఊర్లో కొంత భూమి ఉందని, తాను చెప్పినట్లు చేస్తే అది తనకు ఇస్తానని ఊరికి తీసుకెళ్తాడు. అక్కడికి వెళ్లాక ఏం జరిగింది? తాను చెప్పినట్లుగా బ్రహ్మకు మూర్తి పొలం రాసిచ్చాడా? దాని కోసం అతను ఎలాంటి కండీషన్ పెట్టాడు. మూర్తి వృద్ధాశ్రమంలో ఉండిపోవడానికి కారణం ఏంటి? జ్యోతి (తాళ్లూరి రామేశ్వరి)కి మూర్తికి మధ్య ఉన్న సంబంధం ఏంటి? బ్రహ్మను ఎంతో ఇష్టంగా ప్రేమించిన తార (ప్రియా వడ్లమాని) తనని ఎందుకు వదిలి వెళ్ళిపోయింది? నటుడు అవ్వాలనే బ్రహ్మ కోరిక నెరవేరిందా? లేదా అన్నది కథ.

వాలంటైన్స్ డే సందర్భంగా 'బ్రహ్మాఆనందం' సినిమా అంటే.. ఇది బ్రహ్మానందం కొడుకు ప్రేమ కథ అయ్యి ఉంటుందిలే అని అంతా అనుకున్నారు. కానీ 'బ్రహ్మాఆనందం'లో కొడుకు ప్రేమ కథ కాదు.. తన వృద్ధ ప్రేమకథని చూపించి షాక్ ఇచ్చారు బ్రహ్మీ.

తొలి జీతం రూ. 1500..

మురిసిపోయిన క్షణాలు ఇప్పటికీ గుర్తే

'తౌబా తౌబా' అంటూ తన స్టెప్పులతో సోషల్ మీడియాను షేక్ చేసిన విక్కీ కౌశల్... ఈసారి 'ఛావా'(సినిమా కోసం ఛత్రపతి శివాజీ మహారాజ్ తనయుడు శంభాజీ మహారాజ్‌గా మెప్పించేందుకు యుద్ధభూమిలోకి దిగాడు. ఈ సందర్భంగా ఆయన చెబుతున్న కొన్ని ఆసక్తికర ముచ్చట్లివి...

ప్రొడక్షన్ బాయ్‌గా మొదలై...

మా నాన్న వాళ్లది పంజాబ్‌లోని ఓ పల్లెటూరు. ఉద్యోగాల కోసం నాన్న ఎన్నో ప్రయత్నాలు చేశారు. కానీ ఎక్కడా దొరకలేదు. విసిగిపోయి ఆత్మహత్య చేసుకోవాలనుకున్నారు. విషయం తెలుసుకున్న తాతయ్య మందలించి నాన్నను ముంబయికి పంపించారు. బతకడానికి నాన్న స్వీపర్‌గా పనిచేశారు. క్రమక్రమంగా బాలీవుడ్‌లో స్టంట్ కో-ఆర్డినేటర్ అయ్యారు. నాన్న వల్ల నాకు సినిమాలపై ఇష్టం ఏర్పడింది. మొదట్లో ప్రొడక్షన్ బాయ్‌గా పనిచేశా. నా తొలి జీతం రూ. 1500. ఆరోజు రాత్రి బాంద్రా స్టేషన్‌లో కూర్చుని, నా పేరు మీద రాసున్న చెక్‌ను చూస్తూ మురిసిపోయిన క్షణాలు ఇప్పటికీ గుర్తే.

నేనే 'సారీ' చెప్తా...

కత్రినా నాకు భార్యగా లభించడం నిజంగా నా అదృష్టం. తను నా జీవితంలోకి వచ్చాక అంతా మారిపోయింది. ఆమె నుంచి ఎన్నో విషయాలు నేర్చుకున్నా. నేను ఎంత కూల్‌గా ఉంటానో, తను అంత టెన్షన్ పార్టీ. అనవసరంగా చిన్న చిన్న విషయాలకు కంగారుపడిపోతుంది. అందుకే తనని 'పానిక్ బటన్' అని ముద్దుగా పిలుస్తుంటా. మా మధ్య చిన్న చిన్న గొడవలైతే నేనే మొదట 'సారీ' చెప్తాను. నా ఫోన్ వాల్‌పేపర్‌గా తన చిన్నప్పటి ఫొటోనే ఉంటుంది.

అడిగి మరీ ఆ పాత్ర చేశా...

'డంకీ'లో చిన్న రోల్ చేయడం వెనుక ఓ కారణం ఉంది. మా నాన్న ఆ సినిమాకు యాక్షన్ డైరెక్టర్ కావడంతో ఆయన ఒక రోజు సెట్‌లో సుఖీ (డంకీలో నా పాత్ర పేరు) పాత్రను ఎవరు పోషిస్తున్నారని దర్శకుడు రాజ్‌కుమార్ హిరాణీని అడిగారట. 'అది సినిమాలో చాలా ముఖ్యమైన పాత్ర. విక్కీ లాంటి వ్యక్తి అయితే బాగుంటుంది. కానీ చిన్న పాత్ర కావడం వల్ల తనని అడగలేక పోతున్నా' అన్నారట. ఇంటికి రాగానే నాన్న ఆ విషయం నాతో చెప్పారు. వెంటనే నేను రాజ్ సార్‌కు ఫోన్ చేసి, ఆ పాత్ర నేనే చేస్తానని చెప్పాను. కథ కూడా వినకుండా అలా ఆ సినిమాలో భాగమయ్యా. 'సంజు' తర్వాత ఆయన తో నేను చేసిన రెండో సినిమా అది.

ఆ సంఘటన తలుచుకుంటే...

బాలీవుడ్ దర్శకుడు అనురాగ్ కశ్యప్ తెరకెక్కించిన 'గ్యాంగ్స్ ఆఫ్ వాసేపూర్'కు అసిస్టెంట్ డైరెక్టర్‌గా పనిచేశా. ఆ సినిమాలో ఇసుక అక్రమ తవ్వకాలను షూట్ చేయడం కోసం ఓ ప్రాంతానికి వెళ్లినప్పుడు అక్కడి పరిస్థితులు చూసి ఆశ్చర్యపోయా. ఇసుక స్మగ్లర్లు ఎంతోమంది ఉన్నారు. వారి అక్రమ ఇసుక రవాణాను రహస్యంగా షూట్ చేస్తుంటే తెలిసిపోయి, 500 మందిదాకా మమ్మల్ని చుట్టుముట్టారు. ముఠాకు చెందిన ఒక వ్యక్తి మా కెమెరామెన్‌ను కొట్టి, కెమెరా లాక్కున్నాడు. మాపై దాడి చేయబోతుంటే అక్కడ నుంచి పారిపోయాం. ఆ సంఘటన తలుచుకుంటే ఇప్పటికీ ఒళ్లు గగుర్పొడుస్తుంది.

హృతిక్‌కు వీరాభిమానిని

%నేను హృతిక్ రోషన్‌కు వీరాభిమానిని. చిన్నప్పుడు టీవీలో ఆయన డ్యాన్స్‌లు చూస్తూ అచ్చంగా అలాగే హుక్ స్టెప్స్ వేస్తుండేవాడిని. అప్పటికీ, ఇప్పటికీ ఆయన గ్రేస్ ఏమాత్రం తగ్గలేదు. అబుదాబిలో జరిగిన ఒక కార్యక్రమంలో ఆయనతో కలసి స్టేజ్ షేర్ చేసుకోవడం, 'ఏక్ పల్ కా జీనా' పాటకు డ్యాన్స్ చేయడం నాకు ఫ్యాన్ మూమెంట్ అనే చెప్పాలి. నా 'తౌబా తౌబా' పాట విడుదలయ్యాక 'నీ డ్యాన్స్ స్టైల్ మామూలుగా లేదుగా' అంటూ హృతిక్ నన్ను పొగడ్తలతో ముంచెత్తాడు. ఆయన నుంచి నేను ఎంతో స్ఫూర్తి పొందాను.

అరుదైన అవకాశం

శంభాజీ మహారాజ్ (%లాంటి పాత్ర దొరకడం నా అదృష్టం. జీవితంలో ఒక్కసారే ఇలాంటి అవకాశం వరిస్తుంది. 'ఛావా')సినిమా కోసం శారీరకంగా, మానసికంగా ఎంతో కష్టపడ్డాను. కత్తి యుద్ధాలు, గుర్రపు స్వారీల్లో శిక్షణ తీసుకున్నా. వీటన్నింటి కన్నా ముఖ్యంగా శంభాజీ మహారాజ్ పాత్రలోకి పరకాయ ప్రవేశం చేయడం, ఆ పాత్రకు తగ్గట్టుగా మానసికంగా సన్నద్ధం కావడం సవాలుగా అనిపించింది. ఇలాంటి యో?ధుడి కథను ప్రేక్షకుల ముందుకు తీసుకొచ్చినందుకు గర్వంగా ఉంది.

పండుగ పాట కావాలి కానీ, పార్టీ పాట కాదు..

ఇటీవల ఆమె కేంద్ర మంత్రి రామ్మోహన్‌నాయుడితో కలిసి అరసవల్లి సూర్యనారాయణుడి దేవాలయానికి వెళ్లారు. దీనిపై తెదేపా క్యాడర్‌తోపాటు. సామాజిక మాధ్యమాల్లో అసంతృప్తి వ్యక్తమైంది. దీంతో మంగ్లీ బహిరంగ లేఖ రాశారు.

"ఒక గిరిజన కుటుంబం నుంచి వచ్చిన నాలాంటి బలహీనురాలిపై ఇలాంటి వ్యతిరేక ప్రచారం చేయటం చాలా బాధాకరం. నా పాటకు రాజకీయ రంగు పులమొద్దు. ఏ రాజకీయ పార్టీలతో నాకు సంబంధం లేదు. నాకు ఎలాంటి రాజకీయ అభిమతాలు, పక్షపాతాలు లేవు. నేను ఏ పార్టీ ప్రచార కార్యకర్తను కాను. ఒక సింగర్‌గా అన్నింటికన్నా పాటే నాకు ముఖ్యం " అని మంగ్లీ (%ఖాఅఅస్త్రవతీ మీఘఅస్త్రశ్రీఅ%) పేర్కొన్నారు. ఇటీవల ఆమె కేంద్ర మంత్రి రామ్మోహన్‌నాయుడితో కలిసి అరసవల్లి సూర్యనారాయణుడి దేవాలయానికి వెళ్లారు. దీనిపై తెదేపా క్యాడర్‌తోపాటు. సామాజిక మాధ్యమాల్లో అసంతృప్తి వ్యక్తమైంది. దీంతో మంగ్లీ బహిరంగ లేఖ రాశారు. "దేవుడి కార్యక్రమానికి వెళ్తే నాపై రాజకీయ పార్టీ ముద్రవేసి ఆరోపణలు చేయడం సరికాదు. నాపై జరుగుతున్న విష ప్రచారాన్ని చెప్పుకునేందుకు ఈ బహిరంగ లేఖ ద్వారా మీ ముందుకు వచ్చా. అరసవల్లిలో జరిగే రథసప్తమి వేడుకలకు నన్ను ఆహ్వానించినందుకు అదృష్టంగా భావిస్తున్నా. కార్యక్రమం అనంతరం సూర్య భగవానుని ఆలయాన్ని

దర్శించాలనుకున్న సందర్భంలో కేంద్రమంత్రి రామ్మోహన్‌నాయుడుగారి కుటుంబం ఒక కళాకారిణిగా, ఒక ఆడబిడ్డగా నన్ను వాళ్ళతో పాటు ఆహ్వానించారు. దేవుని కార్యక్రమానికి ఒక రాజకీయ పార్టీ ముద్రవేసి ఆరోపణలు చేయటం అన్యాయం కాదా.

2019 ఎన్నికలకు ముందు వైఎస్సార్‌సీపీకి చెందిన కొందరు నాయకులు నన్ను సంప్రదిస్తే పాట పాడాను. నేను ఇతర పార్టీలకు సంబంధించిన ఎవరినీ ఒక్క మాట అనలేదు. వైకాపా ఒక్కటే కాదు, అన్ని పార్టీల లీడర్‌లకు నేను పాటలు పాడాను కూడా. ఆ పార్టీకి పాట పాడటం వల్ల చాలా అవకాశాలు కోల్పోయా. వైకాపాకు పాడినందుకు ఎన్నో అవమానాలు ఎదుర్కొన్నా. నా పాట ప్రతి ఇంట్లో పండుగ పాట కావాలి కానీ, పార్టీ పాట కాకూడదన్నది నా అభిప్రాయం. 2024లో ఎన్నికల్లో ఏ పార్టీకీ నేను పాటలు పాడలేదు. ఒక కళాకారిణిగా గుర్తించి ఎస్వీబీసీ ఛానల్ సలహాదారుగా నియమిస్తున్నట్లు ఆ ఛానల్ అధికారులు నన్ను సంప్రదించారు. మా ఇంటి ఇలవేల్పు శ్రీ వేంకటేశ్వర స్వామి సన్నిధిలో ఎలాంటి అవకాశం వచ్చినా తిరస్కరించకూడదనే ఆ పదవిని కొనసాగించానే తప్ప ఎక్కడా బహిరంగంగా ప్రకటించుకోలేదు.

నేను పాటను నమ్ముకునే వచ్చాను కాని పార్టీలు, పదవులను నమ్ముకొని రాలేదని వేడుకుంటున్నాను. తెలుగుదేశం పార్టీ అధినేత చంద్రబాబునాయుడుకి నేను పాట పాడను అన్నది అవాస్తవం. రాజకీయ లబ్ధి కోసం నాపై తప్పుడు ప్రచారం చేస్తున్నారు. దేశ రాజకీయ చరిత్రలో ప్రత్యేక స్థానం ఉన్న లీడర్ ఆయన. 2019 ఎన్నికల్లో వీడియో క్లిప్పులతో నాపై విషప్రచారం చేస్తున్నారు" అని మంగ్లీ పేర్కొన్నారు

Printed, Published and Owned by Shaik Yacoob Pasha, at Sri Venkateshwara Printers. Published at 7-4-29, Medarabasti Kothagudem, Bhadradri Kothagudem Districrt-507 101, Districrt : Khammam Editor: Shaik Yacoob Pasha, RNI NO. TELTEL/2018/75419, e-mail: aksharamtsnews@gmail.com. Mobile : 9391690609